RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




హైదరాబాద్ 30 నవంబర్ 2025 ఆదివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:152

# ప్రపంచంలో అత్యంత అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే స్థాయిలో తెలంగాణ

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు విద్యుత్ రంగంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన సందర్భంగా మాట్లాడిన స్పీచ్

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** భవిష్యత్తులో రాష్ట్ర జిడిపి పెరగడానికి కావలసిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం యావత్తు క్యాబినెట్ సహచరులం అంతా కలిసి తెలంగాణ ప్రజల విద్యుత్ అవసరాలు తీర్చడానికి పెద్ద ఎత్తున ప్రణాళికలు సిద్ధం చేశాము.

ప్రపంచంలో అత్యంత అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే స్థాయిలో తెలంగాణకు బలమైన పునాదులు వేస్తూ 2047 నాటికీ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్న ఈ సమయంలోనే అందుకు అనుగుణంగా విద్యుత్తు ప్రణాళికలను తయారు చేశాము

ఉత్పత్తి రంగాలు పెద్ద ఎత్తున అభివృద్ధి చెందితేనే వాటి ద్వారా ఉత్పత్తి భారీ స్థాయిలో పెరిగి రాష్ట్ర జిఎస్ డిపి కి ఉపయోగపడతాయి. తద్వారా మన ఎకానమీ ఆశించిన స్థాయిలో పెరుగుతుంది.

ఉత్పత్తి రంగాలైన మ్యాన్ ఫ్యాక్చరింగ్, సర్వీస్ సెంటర్, అగ్రికల్చర్ సెక్టార్ లలో ఉత్పత్తికి కావలసిన విద్యుత్ ను అందించడమే ప్రధానమైన అంశం. విద్యుత్తును సరఫరా చేస్తే తప్ప ఈ రంగాల్లో ఉత్పత్తి జరగదు. అందుకు అనుగుణంగా విద్యుత్తును అందించడానికి మా ప్రభుత్వం ఆలోచన చేస్తున్నది


ప్రపంచ స్థాయి నగరాలతో పోటీపడే విధంగా తెలంగాణ అభివృద్ధి చెందాలని ఆశిస్తున్నాం కాబట్టి ప్రపంచంలోని వివిధ దేశాలలో తలసరి విద్యుత్ వినియోగానికి అనుగుణంగా తెలంగాణలో కూడా తలసరి విద్యుత్ వినియోగం పెంచడానికి ఆలోచన చేస్తూ ముందుకు వెళుతున్నాం

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక గతంలో కంటే ఒకేసారి 10 శాతం విద్యుత్ డిమాండ్ పెరిగింది

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం దృష్టి సారించిన మూసి పునర్జీవం, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, సీఎం రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబులు దావోస్ వెళ్లి తెలంగాణలో పరిశ్రమలు నెలకొల్పడానికి వివిధ సంస్థలతో ఎంవోలు చేసుకోవడం, రానున్న డేటా సెంటర్లు, ఏర్పాటు కానున్న గ్లోబల్ సెంటర్స్ తో హైదరాబాద్ గ్లోబల్ హబుఏర్పాటు కానున్న గ్లోబల్ సెంటర్స్ తో హైదరాబాద్ గ్లోబల్ హబ్ గా మారుతున్ దృష్ట్యా విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాం.

రాష్ట్ర ప్రభుత్వం టార్గెట్ పెట్టుకున్న ప్రకారంగా 2047 నాటికీ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఈ రాష్ట్రాన్ని మార్చడానికి కావలసిన ప్రణాళికను తయారు చేసుకుని ముందుకు పోతున్నది.

3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఏటా %+ూణ్యా% 30 శాతం పెరగాలి. %+ూణ్యా% పెరగాలంటే అదే స్థాయిలో విద్యుత్తు వినియోగం పెరుగుదల



ప్రతి సంవత్సరం 10 శాతం ఉంటుందని లెక్కలు వేసుకొని 2047 వరకు 1,39,310 మెగావాట్లకు పైగా విద్యుత్ అవసరం అవుతుంది. ఈ స్థాయిలో విద్యుత్ పెరుగుదల అవసరం ఉండగా ప్రస్తుతం మన రాష్ట్రంలో మన రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 27,769 మెగావాట్లుగా ఉంది.

## డిసెంబర్ లో గ్లోబల్ సమ్మిట్ లో భాగంగా తెలంగాణ విజన్




వార్త 2 లో

## ఓట్ చోరీకి వ్యతిరేకంగా సేకరించిన సంతకాల సేకరణ పత్రాలు గాంధీ భవన్ లో మహేష్ కుమార్ గౌడ్ కి అందజేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్



**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:**దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ బి జే పి పార్టీ ఎలక్షన్ కమిషన్ తో కుమ్మక్కై ఓట్ చోరీకి పాల్పడడాన్ని వ్యతిరేకిస్తూ ఏఐసిసి,టిపిసిసి ఇచ్చిన ఆదేశాల మేరకు కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆధ్వర్యంలో గడప గడపకు తిరిగి 30 వేల పైచిలుకు సంతకాలను సేకరించడం జరిగింది.

సేకరించిన సంతకాల సేకరణ పత్రాలను ఈరోజు గాంధీ భవన్ లో టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి ఎమ్మెల్యే శ్రీగణేష్ గారు అందజేయడంతో ఇంత భారీ స్థాయిలో సంతకాల సేకరణ చేసినందుకు ఎమ్మెల్యే శ్రీగణేష్ ని,నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులను టిపిసిసి అధ్యక్షుల వారు ప్రత్యేకంగా అభినందించారు.సంతకాల సేకరణ పత్రాలను అధ్యక్షుల వారికి అందించిన సమయంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు కూడా పాల్గొన్నారు.

## 10 గ్యాంగులకు చెందిన 86 మంది బైండోవర్

### అదనపు మేజిస్ట్రేట్ హోదాలో కేసులను విచారించిన హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్

### శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక




**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ లో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా, ముఠా తగాదాలతో అశాంతి రేపుతున్న అసాంఘిక శక్తులపై నగర పోలీసు కమిషనర్ వీసీ సజ్జనర్, ఐపీఎస్ కఠిన చర్యలు తీసుకున్నారు. పది ప్రధాన ముఠాలకు చెందిన సభ్యులను ఆయన టీజీఐసీసీసీకి పిలిపించి.. అదనపు జిల్లా మెజిస్ట్రేట్ (ఎగ్జిక్యూటివ్) హోదాలో ప్రత్యేక కోర్టు నిర్వహించారు.

నగరంలోని సౌత్, సౌత్ ఈస్ట్, సౌత్ వెస్ట్ పరిధిల్లో ఆధిపత్య పోరు కోసం ఘర్షణ పడుతున్న వారిపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో హత్యలు, హత్యాయత్నాలకు పాల్పడుతూ, ప్రత్యర్థి ముఠాలపై దాడులకు తెగబడుతున్న వారిని పోలీస్ కమిషనర్ విచారించారు.

భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (బీఎన్ఎస్ఎస్) సెక్షన్ 126 కింద 86 మందిని కమిషనర్ బైండోవర్ చేశారు. రాబోయే ఏడాది కాలం పాటు ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడబోమని, సత్ప్రవర్తనతో ఉంటామని వారి చేత సెక్యూరిటీ బాండ్లు రాయించుకున్నారు.

బాండ్ రాసిచ్చిన కాలపరిమితిలోపు ఎవరైనా తిరిగి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని సీపీ సజ్జనర్ హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే బాండ్‌ను రద్దు చేయడంతో పాటు, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నగరంలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ విచారణలో స్పెషల్ బ్రాంచ్ డీసీపీ కె.అపూర్వారావు, సంబంధిత ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి మంత్రి పొంగులేటికి ఫెడరేషన్ వినతి

### త్వరలో సంఘాల భేటి

### సమస్యలన్నీ పరిష్కరిస్తాం: మంత్రి హామీ



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూకే.ఎఫ్) రాష్ట్ర కమిటీ రాష్ట్ర సమాచార, పౌరసంబంధాలు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసింది. శనివారం హైదరాబాద్ లోని సచివాలయంలోని తన చాంబర్లో టీడబ్ల్యూజేఎఫ్ ఆర్గ్నైజ్ కమిటీ కన్వీనర్ పి రాంచందర్, ప్రధాన కార్యదర్శి బి. బసవపున్నయ్య ఉపాధ్యక్షులు పి రాధిక, గుడిక రఘు, బి.రాజశేఖర్, కార్యదర్శి ఈ చంద్రశేఖర్, హెచ్ఎయూజే అధ్యక్షులు బి అరుణ్కుమార్, నాయకులు అచ్చిన ప్రశాంత్ తదితరులు మంత్రిని కలిశారు. దాదాపు గంటపాటు జర్నలిస్టుల సమస్యంపై చర్చించారు. వెంటనే అక్రిడిటేషన్లు ఇవ్వాలనీ, ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో కొత్త ఆరోగ్య కార్డులు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఇండ్లస్థలాల విషయంలో కొత్త విధానం తీసుకురావాలని మంత్రిని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఇండ్లస్థలాల సమస్యలతో జర్నలిస్టు సంఘాలు, సీనియర్ జర్నలిస్టుతో సమావేశం నిర్వహించి పరిష్కరించాలని అన్నారు. చనిపోయిన జర్నలిస్టులకు రూ. 20 లక్షల ఎక్స్రేషియా చెల్లించాలని సూచించారు. మహిళా జర్నలిస్టులకు రాత్రి పూట పనిచేసే చోట నుంచి ఇంటివరకు రవాణా సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. దేశంలోని ఇతర రాష్ట్రాల మాదిరిగా రిటైరైన జర్నలిస్టులకు పెన్షన్ వసతిని ప్రవేశపెట్టాలని కోరారు. రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కమటీలు ఏర్పాటు చేయాలనీ, జర్నలిస్టులపై దాడులకు సంబంధించి అటాక్స్ కమిటీని నియమించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు స్పందించిన మంత్రి త్వరలో జర్నలిస్టుల సంఘాలతో సమావేశం నిర్వహించి సమస్యలను పరిష్కరిస్తామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. అంతకుముందు సమాచార శాఖ డైరెక్టర్ కిషోర్బాబు, అదనపు డైరెక్టర్ డిఎస్ జగన్ కు సైతం వినతిపత్రాలు అందజేశారు.

ప్రజాబలం

30 నవంబర్ 2025 ఆదివారం

# కన్నడలో కుర్చీలాట..

కర్ణాటక రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. మొన్నటిదా కా అధిష్ఠానం మాటకు కట్టుబడి ఉన్నామని అటు సీఎం సిద్ధరామయ్య.. ఇటు డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ గంభీరంగా పేర్కొన్నప్పటికీ లోలోపల మాత్రం ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా వ్యవహరిస్తున్నారు. హైకమాండ్ మాటకు కట్టుబడి ఉన్నానని పేర్కొన్న డీకే శివ కుమార్ తాజాగా తన 'ఎక్స్' ఖాతాలో 'ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడ మే ప్రపంచంలో పెద్ద శక్తి' అని ట్వీట్ చేశారు. దీనికి కౌంటర్‌గా సిద్ధరామయ్య.. 'మేము కర్ణాటకకు ఇచ్చిన మాట కేవలం నినాదం కాదు.. అదే మాకు సర్వస్వం' అని ట్వీట్ చేశారుఈ పరిణామాల నేపథ్యంలోనే కన్నడ రాజకీయం ఢిల్లీకి మారింది. 2023లో కర్ణాటకకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మెజార్టీకి మించి 23 సీట్లు అధికంగా సాధించి కాంగ్రెస్ అధికా రంలోకి వచ్చింది. కర్ణాటకలో కాంగ్రెస్ విజయానికి సిద్ధరామయ్యతో పాటు రాష్ట్ర పార్టీ అధ్యక్షుడైన డీకే శివకుమార్ శక్తికి మించి పనిచేశారు. దీంతో ఐదేళ్ల పాలనలో రెండున్నరేళ్లు పూర్తి కాగానే అధికార మార్పిడి జరగాలని ఒప్పందం కుదిరింది. ఒప్పందం మేరకు సిద్ధరామయ్య ఈ ఏడాది నవంబర్ వరకు ముఖ్యమంత్రిగా కొనసాగి ఆ తర్వాత సీఎం పగ్గాలను డీకేకు అప్పగించాలికానీ సిద్ధరామయ్య పార్టీ కేంద్ర నాయకత్వంతో భేటీ అయ్యి ఐదేళ్లు తానే సీఎంగా ఉండేలా అనుమతులు తెచ్చుకోవడంలో తన వంతు ప్రయత్నాలు కొనసాగిస్తూ వచ్చారు. ఇదే సమయంలో డిప్యూ టీ సీఎంగా ఉన్న డీకే శివకుమార్ కూడా సీఎం కుర్చీని వదులుకునేందుకు సిద్ధంగా లేరనిపించింది. నిజానికి కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంలో డీకే పాత్ర మరువలేనిది. రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడిగా అన్ని వర్గాలను కలుపుకుని పోయి సమన్వయంతో వ్యవహరించి పార్టీని విజయపథంలో నడిపించారు. అయితే అపార పరిపాలన అనుభవం కలిగిన సిద్ధరామయ్యకే సీఎం పదవి ఇచ్చేందుకు అధిష్ఠానం మొగ్గుచూపింది. హైకమాండ్ ఆదేశాలను తాను శిరసావహిస్తానని డీకే చెప్పడంతో సమస్య చల్లబడినట్లుగా అనిపించింది. ఈ నవంబర్ 20తో కర్ణాటకలో కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి రెండున్నరేళ్లు పూర్తి కావడంతో అధికార మార్పిడి అంశం మరోసారి తెరమీదకు వచ్చింది. శివకుమార్‌ను పొలిటికల్ మాస్టర్ మైండ్‌గా అభివర్ణించినప్పటికీ.. పాలన విషయంలో సిద్ధరామయ్య ఒక మెట్టు ముందు ఉంటారు. జనతాదళ్ నుంచి బహిష్కరణకు గురై 2006లో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న సిద్ధరామయ్య పార్టీలో అగ్రస్థానానికి చేరుకున్నారు. ముఖ్యమంత్రి పీఠం కోసం సిద్ధరామయ్య , డీకే శివకుమార్ మధ్య పోరు కొనసాగుతుండగా ఉప ముఖ్యమంత్రికి పదోన్నతి కల్పించాలని కోరేందుకు ఆయన మద్దతుదారులు ఢిల్లీకి క్యూ కడుతున్నారు. కాగా పార్టీ అధిష్టానం నిర్ణయిస్తే ముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతానని సిద్ధరామయ్య సోమవారం వెల్లడించారు. ఇప్పటికే ఢిల్లీలో మకాం వేసిన కొందరు ఎమ్మెల్యేలకు అదనంగా డీకే శిబిరానికి చెందిన మరో ఆరుగురు ఎమ్మెల్యేలు సోమవారం ఢిల్లీ చేరుకోగా మరికొందరు కూడా హస్తిన బాట పట్టనున్నట్లు తెలుస్తోంది. కాగా నాయకత్వ మార్పుపై పార్టీ అధిష్ఠానం తుది నిర్ణయం తీసుకుంటుందని, దాన్ని తనతోపాటు డిప్యూటీ సీఎం కూడా అంగీకరించక తప్పదని సిద్ధరామయ్య విలేకరులకు చెప్పారు. పార్టీ అధిష్ఠానం నిర్ణయానికి మేము కట్టుబడి ఉంటాం. నవంబర్ 20వ తేదీతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్లు పూర్తి కావడంతో ముఖ్యమంత్రి మార్పు జరగవచ్చని జోరుగా ఊహాగానాలు సాగుతున్నాయి. మరోవైపు తాను కూడా ముఖ్యమంత్రి రేసులో ఉన్నానంటూ మాజీ కేపీసీసీ అధ్యక్షుడు, రాష్ట్ర హోం మంత్రి జీ పరమేశ్వర ప్రకటించడం కలకలం రేపుతోంది. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మాటలు తనకు వేద వాక్యం లాంటివని శివకుమార్ సోమవారం వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి మార్పు గురించి జోరుగా ఊహాగానాలు సాగుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయిస్తే తాను ముఖ్యమంత్రి పదవిలో కొనసాగుతానని, అధిష్టానం తీసుకునే ఏ నిర్ణయానికైనా తాను, డీకే శివకుమార్ కట్టుబడి ఉండాల్సి ఉంటుందని సిద్ధరామయ్య చేసిన వ్యాఖ్యలపై సోమవారం విలేకరులు ప్రశ్నించినపుడు తాను కూడా ముఖ్యమంత్రి ప్రకటనతో ఏకీభవిస్తున్నానని డీకే చెప్పారు. 2013లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడంతో పాటు సీఎంగా ఐదేళ్ల పాటు ప్రభుత్వాన్ని సమర్థంగా నడిపించారు. ఇటు సిద్ధూ.. అటు డీకేల్లో ఉన్న ప్రత్యేక లక్షణాలే ఇవాళ హైకమాండ్‌కు సీఎం మార్పు తలనొప్పిగా మారిపోయింది. 2006లో బీజేపీ సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. పాలనా ఒప్పందంలో భాగంగా రెండున్నరేళ్లు పూర్తయిన తర్వాత జేడీఎస్ అధినేత కుమారస్వామి అయిష్టంగానే సీఎం పదవి నుంచి తప్పుకొని ఆ బాధ్యతలు బీఎస్ యడ్యూరప్పకు అప్పగించారు. ప్రస్తుతానికి సీఎం సిద్ధరామయ్య పదవికి ఎలాంటి ముప్పు లేదని తెలుస్తోంది. కర్ణాటక రాష్టంలో ఓబీసీలదే రాజ్యమని కాంగ్రెస్ అధిష్ఠానానికి తెలుసని నివేదికలు చెబుతున్నాయి ఆయనకు అహింద వర్గంతో పాటు పార్టీలోని 100 మందికి పైగా ఎమ్మెల్యేల మద్దతు ఉంది. కాంగ్రెస్ పార్టీకి సభలో మొత్తం 137 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఈ క్రమంలో సిద్ధరామయ్య అంగీకారం లేకుండా ముఖ్యమంత్రిని మార్చడం అనేది చాలా కష్టం. కర్ణాటక రాష్ట్ర వెనుకబడిన తరగతుల సమాఖ్య కాంగ్రెస్‌ను హెచ్చరించింది. రాష్ట్ర యూనిట్‌లో అంతర్గత కలహాల నేపథ్యంలో సిద్ధరామయ్యను సీఎం పదవి నుంచి తొలగించడానికి ఏ ప్రయత్నం చేసినా అది పార్టీపై ప్రభావం చూపుతుందని హెచ్చరించింది. మరోవైపు కర్ణాటక రాష్ట్ర వొక్కలిగ సంఘం కూడా ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్న ఉపముఖ్యమంత్రి డి.కె. శివకుమార్‌కు అన్యాయం జరిగితే.. వారు దానిని తీవ్రంగా వ్యతిరేకిస్తారని హెచ్చరించింది. ముఖ్యమంత్రిని మార్చాలని సిద్ధరామయ్య వర్గంపై ఒత్తిడి తెస్తే వారు అధిష్ఠానానికి పేర్ల జాబితాను సమర్పిస్తారని గత కొద్ది రోజులుగా మీడియా నివేదికలలో వెల్లడైంది. ఇందులో ఓ ప్రత్యామ్నాయంగా హోంమంత్రి జి.పరమేశ్వర్ పేరు ఉండవచ్చు. రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం.. సిద్ధరామయ్య వర్గం ఏ పరిస్థితులలోనూ డీకే శివకుమార్‌ను తమ బాస్‌గా అంగీకరించడానికి సిద్ధంగా లేదు. అయితే కొన్ని రోజులకే జేడీఎస్ పార్టీ సంకీర్ణ ప్రభుత్వం నుంచి బయటకు రావడంతో ప్రభుత్వం కుప్పకూలింది. తాజా పరిస్థితుల్లో కాం గ్రెస్‌లో అలాంటి అవకాశం లేనప్పటికీ హైకమాండ్ సీఎం మార్పుపై ఆచితూచి అడుగులు వేయాల్సిన అవసరముంది.

# జర్నలిస్టుల హక్కుల కోసం పోరుబాట
## డిసెంబర్ 3న జర్నలిస్టుల మహాధర్నా



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్, నవంబర్ 29: తెలంగాణలో జర్నలిస్టుల సంక్షేమం తీవ్రంగా దెబ్బతిన్న నేపథ్యంలో, తమ హక్కుల సాధన కోసం పోరుబాటే ఏకైక మార్గమైపోయిందని టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేష్, చిన్న పత్రికల సంఘం రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్ బాబు, ప్రధాన కార్యదర్శి అశోక్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

సమాచార శాఖ కార్యాలయం వద్ద జరగనున్న మహాధర్నాకు సంబంధించిన కరపత్రాన్ని వారు ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూఉమ్మడి రాష్ట్రంలో అమలైన జర్నలిస్టుల సంక్షేమ పథకాలు తెలంగాణలో పూర్తిగా గల్లంతయ్యాయని, ప్రభుత్వాల నిర్లక్ష్యం మరింత పెరిగిందని మండిపడ్డారు.



జర్నలిస్టుల కోసం అత్యవసరమైన ఆరోగ్య భద్రత, అక్రిడిటేషన్, సంక్షేమ నిధి, రక్షణ కమిటీలు నిలిచిపోయి సంవత్సరాలు గడిచినా, ప్రభుత్వం ఏ చర్యలు తీసుకోలేదని వారు విమర్శించారు. ముఖ్యంగా చిన్న పత్రికలు ఎదుర్కొంటున్న అప్గ్రేడేషన్ సమస్యలు, 16 నెలలుగా ప్రకటన బిల్లుల విడుదలలో జాప్యం పై ఎన్నిసార్లు వినతిపత్రాలు ఇచ్చినా స్పందన లేకపోవడం బాధాకరమన్నారు.

జర్నలిస్టులకు ఇంటి స్థలాల కేటాయింపు కూడా ఇంతవరకు అమలుకాలేదని, దీనివల్ల వేలాది మంది జర్నలిస్టులు నిరాశలో ఉన్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో డిసెంబర్ 3న మాసాబ్‌ట్యాంక్‌లోని సమాచార శాఖ కార్యాలయం వద్ద మహాధర్నా నిర్వహించనున్నట్లు ప్రకటించారు.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చిన్న పత్రికల సంపాదకులు, జర్నలిస్టులు భారీ ఎత్తున ధర్నాలో పాల్గొని తమ న్యాయమైన డిమాండ్లను వినిపించాలని పిలుపునిచ్చారు. సమస్యలు పరిష్కరించకపోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హితవు పలికారు. టీయూడబ్ల్యూజే అధ్యక్షులు విరహత్ అలీ పిలుపు మేరకు, అనుబంధ సంఘమైన చిన్న మధ్యతరగతి పత్రికల సంఘం కూడా ఈ మహాధర్నాకు సంపూర్ణ మద్దతు ప్రకటించింది. చిన్న పత్రికల సమస్యల పరిష్కారానికి ఈ మహాధర్నానే పెద్ద వేదిక కానుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐజెయూ సభ్యులు మాతంగి దాస్, చిన్న పత్రికల సంఘం రాష్ట్ర కోశాధికారి అజాం ఖాన్, రాష్ట్ర నాయకులు ఇక్బాల్, ఉస్మాన్ రషీద్, బాలకృష్ణ, అహ్మద్ అలీ, మురళి, వెంకటయ్య, అఫ్రోజ్, అమాన్, మోసిన్ అలీ, గౌస్, రియాసత్, ఇలియాజ్, అంజాద్, అన్వార్, శ్రీనివాస్, జాన్ షహీద్, ఖాసీం, ప్రకాష్, అసద్‌తో పాటు ఉర్దూ, ఇంగ్లీష్, తెలుగు పత్రికల సంపాదకులు పాల్గొన్నారు.

# డిసెంబర్ లో గ్లోబల్ సమ్మిట్ లో భాగంగా
## తెలంగాణ విజన్ డాక్యుమెంట్ 2047

**తెలంగాణ వ్యవసాయ రంగాన్ని ప్రపంచస్థాయికి తీసుకెళ్లేలా తెలంగాణ వ్యవసాయ 2047 అగ్రిచాప్టర్ నివేదిక ఉండాలి.**

**అధికారులకు కీలక సూచనలు చేసిన మంత్రి తుమ్మల**



గత రెండు సంవత్సరాలలో తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయరంగానికి ఇచ్చిన ప్రాధాన్యత దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలిచింది. రైతుల సంక్షేమాన్ని అత్యున్నత లక్ష్యంగా పెట్టుకున్న ప్రజా ప్రభుత్వం, బడ్జెట్‌లో సింహభాగాన్ని వ్యవసాయ రంగానికి కేటాయించి, రైతుల ఆర్థిక భద్రత కోసం దేశంలో ఎక్కడా లేని విధంగా రుణమాఫీని అమలు చేసింది. రైతుభరోసా పథకం ద్వారా ఎకరానికి 12,000 రూపాయల పెట్టుబడి సహాయం అందించడం ద్వారా రైతు కుటుంబాలకు ధైర్యం, స్థిరత్వం, పెట్టుబడి సామర్థ్యం అందించింది. కేంద్ర ప్రభుత్వంనుంచి పరిమిత మద్దతు మాత్రమే లభించినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం అన్ని పంటలను మద్దతు ధరకు కొనుగోలు చేసి, రైతు పక్షపాత ప్రభుత్వమనే నమ్మకాన్ని మరింత బలపరిచింది.

ఈ నేపథ్యంలో, డిసెంబర్ నెలలో నిర్వహించనున్న గ్లోబల్ సమ్మిట్‌లో భాగంగా తెలంగాణ ప్రభుత్వం "విజన్ డాక్యుమెంట్ 2047"ను ఆవిష్కరించడానికి సిద్ధమవుతోంది. ఈ విజన్ డాక్యుమెంట్‌లో కీలక భాగంగా రూపొందుతున్న "తెలంగాణ వ్యవసాయ 2047 అగ్రిచాప్టర్" భవిష్యత్తు వ్యవసాయ అభివృద్ధికి పునాది వేయనుంది. 2047 నాటికి తెలంగాణ వ్యవసాయం ఎలా ఉండాలి, దానికోసం ఏ విధమైన వ్యూహాలు, విధానాలు, మౌలిక సదుపాయాలు అవసరం, ఏ రంగాలు అత్యంత కీలకం అవుతాయి వంటి అంశాలన్నీ శాస్త్రీయంగా పరిశీలించి ఈ నివేదిక రూపొందించబడుతోంది. ఈ నివేదిక తయారీలో రాష్ట్రానికి చెందిన వ్యవసాయ, హార్టికల్చర్, రీసెర్చ్, మార్కెటింగ్ సంస్థల ఉన్నతాధికారులు, నిపుణులు సక్రియంగా పాల్గొంటున్నారు.

తుది నివేదికపై చర్చించడానికి నేడు ఉన్నతాధికారులు వ్యవసాయ, మార్కెటింగ్, హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని మరోసారి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నివేదికపై పలు కీలక సూచనలు చేస్తూ, 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దే ప్రభుత్వ లక్ష్యంతో వ్యవసాయరంగం సరిసమానంగా అభివృద్ధి చెందాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు. రైతు కేంద్రీకృత ప్రణాళికలు, రైతు ఆదాయం పెంపు, ఉత్పాదకతలో నాణ్యతా ప్రాముఖ్యత, వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞాన వినియోగం వంటి అంశాలను ప్రధానంగా చేర్చాలని ఆయన అధికారులను ఆదేశించారు.

తెలంగాణలో వ్యవసాయ పరిశోధన మరియు విస్తరణ కార్యకలాపాలకు అపార అవకాశాలున్నాయని, వాటిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లే దిశగా ప్రణాళికలు రూపొందించాలని పేర్కొన్నారు. పంటల ఉత్పాదకత పెంపు, పంటల వైవిధ్యకరణ, వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల ప్రణాళిక (climate smart agriculture), నీటి వినియోగ సామర్థ్య పెంపు, precision farming వంటి ఆధునిక పద్ధతులను విస్తృతంగా ప్రోత్సహించాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయ రంగంలో చోటుచేసుకుంటున్న కొత్త సాంకేతికతలను త్వరగా అన్వయించగలిగితే తెలంగాణ వ్యవసాయ రంగం మరింత శక్తివంతం అవుతుందని అన్నారు.

అలాగే, రైతులు పండించే ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు కల్పించడం, విలువ జోడించే అగ్రి ప్రాసెసింగ్ వ్యవస్థలను విస్తృతంగా అభివృద్ధి చేయడం అత్యంత కీలకమని మంత్రిగారు పేర్కొన్నారు. తెలంగాణను ప్రపంచస్థాయి విత్తనోత్పత్తి కేంద్రంగా అభివృద్ధి చేయడానికి గ్లోబల్ సీడ్ హబ్‌గా తీర్చిదిద్దాలని, నాణ్యమైన విత్తన ఉత్పత్తులు, సర్టిఫికేషన్ వ్యవస్థలు, ఎగుమతి ప్రమాణాలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. అలాగే హార్టికల్చర్ మెగా క్లస్టర్ల ఏర్పాటు, వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులను పెంచేందుకు ప్రత్యేక ట్రేడింగ్ వింగ్‌ల ఏర్పాటు, డిజిటల్ వాటర్ ఇంటెలిజెన్స్ డేటాబేస్‌లు, బయో ఇన్ఫర్మేటిక్స్ సెంటర్లు వంటి ఆధునిక మౌలిక సదుపాయాల అభివృద్ధిని వేగవంతం చేయాలని ఆయన వివరించారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ సెక్రటరీ సురేంద్రమోహన్, వ్యవసాయ డైరెక్టర్ గోపి, హార్టికల్చర్ డైరెక్టర్ యాస్మిన్ బాషా, వ్యవసాయ వర్సిటీ వైస్ ఛాన్సలర్ జానయ్య మరియు ఉద్యానవర్సిటీ వైస్ ఛాన్సలర్ రాజిరెడ్డి పాల్గొన్నారు.

# భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ ను కలిసి అభినందనలు తెలిపిన తెలంగాణ బార్ కౌన్సిల్




న్యూ డిల్లీ నవంబర్ 29 న్యూఢిల్లీలోని సుప్రీం కోర్ట్ బార్ అసోసియేషన్ వద్ద తెలంగాణ బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ కె.సునీల్ గౌడ్ అభినందనలు తెలిపారు.

ఈ కార్యక్రమానికి అధ్యక్షుడు జగన్, వైస్ ప్రెసిడెంట్, రాజేశ్వర్ రెడ్డి, కార్యదర్శులు విజరత్ , ఇంద్రసేన రెడ్డి, మాజీ కార్యదర్శిలు జనార్ధన్ గౌడ్, శాంతి భూషణ్ మాజీ , జాయింట్ సెక్రటరీ ఎన్.అనిరుధ్, కోశాధికారి పాపయ్య , క్రీడా %d% సాంస్కృతిక విభాగం రాము, నరేష్, ప్రకాష్ మరియు శిరీష హాజరయ్యారు.

# అందోలు మగ్ధూం మోహియుద్దీన్ ప్రెస్ అసోసియేషన్ ఏర్పాటు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 29 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** ఆందోల్ నియోజకవర్గంలో మగ్ధూం మోహియుద్దీన్ ప్రెస్ అసోసియేషన్ ను విలేకరులు ఏర్పాటు చేసుకున్నారు. ఇందుకు సంబంధించి అసోసియేషన్ కమిటీని కూడా ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం ప్రసిద్ధిగాంచిన వన దుర్గామాత ఆలయంలో రిజిస్ట్రేషన్ కు సంబంధించిన పత్రాలతో ఆ యూనియన్ విలేకరులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నూతన కార్యవర్గ రమణ స్వీకారంతోపాటు నూతనంగా ఎన్నికైన కమిటీ ప్రమాణస్వీకారం ఉత్సవం అలాగే సన్మాన కార్యక్రమాలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు చాపల సత్యం, నూతన అధ్యక్షులు మెట్టు రమేష్ మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని అలాగే విలేకరుల సమస్యల పరిష్కారం కోసం ఎంతటి ఉద్యమానైనా చేపడతామని వారు అన్నారు. ప్రభుత్వపరంగా అందే జర్నలిస్టుల సంక్షేమ ఫలాలను యూనియన్ సభ్యులందరికి అందే విధంగా తమ వంతు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ప్రస్తుతం జర్నలిస్టులపై, గ్రామీణ ప్రాంత విలేకరులపై సమాజంలో జరుగుతున్న దాడులు గాని అక్రమ కేసులను కానీ సహించేది లేదని పేర్కొన్నారు. తమ యూనియన్ పోరాటం చేస్తుందన్నారు. విలేకరులు ఒకవైపు ప్రజా సమస్యలను మరోవైపు ప్రభుత్వ వైఫల్యాలను అందరికీ తెలిసే విధంగా వార్తలను ప్రచురించాలని సూచించారు. ప్రజలకు ఉపయోగపడని పడే విధంగా వార్తలు రాస్తూ గ్రామాల్లో ఉన్న సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసే విధంగా వార్తలు ఇవ్వాలని వారు సూచించారు. త్వరలోనే జోగిపేట పట్టణంలో యూనియన్ కార్యాలయాన్ని ప్రారంభించబోతున్నామని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన కమిటీ గౌరవాధ్యక్షులు చాపల సత్యం ముదిరాజ్, తో పాటు నూతన కమిటీ నూతన కమిటీ అధ్యక్షులు మెట్టు రమేష్, ఉపాధ్యక్షులు జెల్ల భాగయ్య, ప్రధాన కార్యదర్శి బేగారి దాసయ్య, సంయుక్త కార్యదర్శి మేకటి ప్రేమ్ కుమార్, కార్యదర్శి ప్రసాద్ గౌడ్, సహాయ కార్యదర్శి సుకుమార్, ప్రచార కార్యదర్శి మన్నే పోచయ్య, కోశాధికారి తమ్మలి సంగమేశ్వర్, మైనార్టీ సెల్ కార్యదర్శి షాహేద్ పాష, సలహాదారులు కూసంగి మహేష్, బుచ్చయ్య, కార్యవర్గ సభ్యులుగా మక్షుద్, ఖలీల్, నాగరాజు, దానంపల్లి సత్యం, ప్రభాకర్, మల్లేశం గౌడ్, రాజు, యాదగిరి, ప్రవీణ్ కుమార్, జయసింహా, సత్య కృష్ణ, తదితర పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.





# వేములవాడ పట్టణం అగ్రహారంలో జరిగిన హత్య కేసులో ప్రధాన నిందితుడు అరెస్ట్, రిమాండ్.





**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మాజీ పీపుల్స్ వారు గ్రూప్ దళ కమాండర్ బల్లెపు నరసయ్య ఏసిద్దయ్యఏబాపిరెడ్డి అనే వ్యక్తి గతంలో పీపుల్స్ వార్ గ్రూపులో దళ కమాండర్ గా పనిచేసేవాడు. 1999 సంవత్సరంలో వీర్నపల్లి బస్టాండ్ వద్ద నరసయ్య సహ దళ సభ్యులు వీర్నపల్లికి చెందిన అంజయ్యను పోలీస్ ఇన్ ఫార్మర్ గా భావించి కాల్చివేసిన ఘటనపై అప్పట్లో ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయింది. ఈ ఘటనపై అంజయ్య కుమారుడు జక్కుల సంతోష్ తన తండ్రిని చంపిన వ్యక్తిపై కక్ష పెంచుకున్నాడు. ఇటీవల కాలంలో బల్లెపు నరసయ్య ఒక యూట్యూబ్ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూ చూసిన సంతోష్ మరింత కక్ష పెంచుకొని బల్లెపు నరసయ్యతో ఒక రిపోర్టర్ గా పరిచయం పెంచుకొని గత మూడు నెలలుగా ఇంటర్వ్యూ చేస్తానని నమ్మించి ఇంటర్వ్యూ కోసం అగ్రహారం గ్రామానికి రావాలని చెప్పగా నరసయ్య నవంబర్ 27వ తేదీ రోజున మధ్యాహ్నానికి ఇద్దరు అగ్రహారం గ్రామానికి చేరుకోగా సంతోష్ ముందే సిద్ధం చేసుకున్న పథకం ప్రకారం, ఆ ప్రాంతంలో ఒంటరిగా ఉన్న సమయంలో రాళ్లతో దాడి చేసి మృతుడిని అక్కడికక్కడే హత్య చేశాడు.

ఈ ఘటనపై వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి ఆధునిక సాంకేతికతతో విచారణ చేపట్టి శనివారం రోజున నిందితుడు జక్కుల సంతోష్ ను అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించడం జరిగిందని ఇన్చార్జి డిఎస్పి నాగేంద్ర చారి తెలిపారు.

ఈ కేసును విజయవంతంగా చేదించిన సీఐ వీరప్రసాద్, ఎస్సై రామ్మోహన్, పోలీస్ సిబ్బందిని డిఎస్పి నాగేంద్ర చారి అభినందించారు.

# రైతులు బాగుంటేనే దేశం సుభిక్షంగా ఉంటుంది

## :-ఆత్మకూరు సింగిల్ విండో చైర్మన్-ఏ.షహబుద్దీన్

ఆత్మకూరు: - రైతులు బాగుంటే -దేశం సుభిక్షంగా ఉంటుందని ఆత్మకూరు సింగిల్ విండో చైర్మన్ ఏ.షహబుద్దీన్ అన్నారు.

శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి ఆదేశాల మేరకు రైతన్న - మీకోసం కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు మండలంలోని, నల్లకాలువ గ్రామంలో ఈ రోజు జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆత్మకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ వంగాల కృష్ణారెడ్డి, ఆత్మకూరు సింగిల్ విండో చైర్మన్- ఏ.షహబుద్దీన్, మండల వ్యవసాయ అధికారి కె.హేమలత తో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగాది ఆత్మకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్- ఏ.షహబుద్దీన్ రైతులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన పథకాల గురించి వివరిస్తూ, రైతులకు ప్రభుత్వ సబ్సిడీ పంట విత్తనాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రవీంద్ర బాబు, గ్రామ సర్పంచ్ పి.వెంకట రమణ, క్లస్టర్ ఇన్చార్జి దినకర్, పిఎసిఎస్ డైరెక్టర్ రమేశ్, గ్రామ టీడీపీ నేతలు వెంకటేశ్వర రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రహంతుల్లా, మండల పార్టీ ఉపాధ్యక్షులు ప్రసాద్ రావు, ద్రోణా రెడ్డి, సురేశ్ గౌడ్, ఎంపీఈవోలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ కళావతి బాయి పదవి విరమణ మహోత్సవం



**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 29 (ప్రజాబలం)** ఖమ్మం గవర్నమెంట్ హాస్పిటల్ ఆర్ ఎం ఓ డాక్టర్ కళావతి బాయి పదవి విరమణ కార్యక్రమం ఖమ్మం గవర్నమెంట్ హాస్పటల్ లో గల ఆడిటోరియంలో ఘనంగా జరిగింది ముందుగా కళావతి బాయి శంకర్ నాయక్ దంపతులకు ఘనంగా పూలదండలతో శాలువతో సత్కరించి మెమొంటోని బహుకరించారు ఈ సందర్భంగా డిఎంహెచ్వో మాట్లాడుతూ గతంలో కళావతి బాయి డిఎంహెచ్వో గా విధులు నిర్వహించి మంచి పేరు సంపాదించింది అన్నారు అలాగే ఆర్ఎంఓ గా పనిచేసి అనేక ప్రశంసలు పొందారున్నారు రిటైర్డ్ అయిన తర్వాత కూడా మంచి శేష జీవితాన్ని ప్రజల మధ్య గడపాలని కోరారు ఈ కార్యక్రమంలో చీఫ్ గెస్ట్ గా మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం నరేందర్ ఈ కార్యక్రమంలో డాక్టర్ కొండలరావు ఖమ్మం మాజీ మేయర్ డాక్టర్ పాపాలాల్ డాక్టర్ జయ కుమార్ డాక్టర్ భాస్కర్ నాయక్ డాక్టర్ ఎల్. కిరణ్ కుమార్ డాక్టర్ బి కిరణ్ కుమార్ డాక్టర్ నెహ్రూ డాక్టర్ మురళీధర్ డాక్టర్ బిందు శ్రీ డాక్టర్ రవితేజ డాక్టర్ లక్ష్మణరావు డాక్టర్ రమేష్ డాక్టర్ మోహన్ రావు నర్సింగ్ సూపరింటెండెంట్ శాంతకుమారి మరియు కళావతి బాయి బంధువులు మిత్రులు అభిమానులు నర్సులు వాడు బాయ్స్ ఆసుపత్రి స్టాఫ్స్ తదితరులు పాల్గొన్నారు





# ప్రజా సమస్యలు పరిష్కారం కోసం పల్లె పల్లెకు టీఎస్ లా న్యూస్

## న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్.



**(ప్రజాబలం ప్రతినిధి )** సంగారెడ్డి నవంబర్ 29 సంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ కార్యాలయంలో జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ విష్ణువర్ధన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మరియు మెదక్ జిల్లా టీఎస్ లా న్యూస్ జిల్లా సిబ్బంది కలిసారు. ఈ సందర్భంగా న్యాయవాది కోవూరి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ రిటైర్డ్ జడ్జెస్, సీనియర్ న్యాయవాదులు మరియు మేధావి వర్గాల ఆలోచన విధానంతో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు పల్లె పల్లె కు టీఎస్ లా న్యూస్ వస్తుందని కొనియాడారు ఇట్టి సేవలను ప్రజలు సంపూర్ణంగా సద్వినియోగం చేసుకొని సమస్యలు లేని ప్రాంతాలుగా, అభివృద్ధి చెందిన గ్రామాలుగా చరిత్రలో నిలిచే విధంగా ముందుకు సాగాలని తెలంగాణ ప్రజలకు పేరుపేరునా విజ్ఞప్తి చేస్తూ న్యాయ వ్యవస్థను సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాలని కొనియాడారు. అదేవిధంగా సంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసం టీఎస్ లా న్యూస్ సేవలను ప్రజలు సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాలని అందుకు గాను ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా న్యాయవ్యవస్థ ఎల్లప్పుడూ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ముందుంటుందని తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో మెదక్ జిల్లా టీఎస్ లా న్యూస్ చీఫ్ అడ్వైజర్ బీఎస్పీ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షుడు నగులూరి స్వామి దాస్ గారు, మెదక్ జిల్లా టీఎస్ లా న్యూస్ స్టాఫ్ రిపోర్టర్ కాంటెస్టెడ్ ఎంపీ జి సాయ గౌడ్, హవేలీ ఘన్పూర్ మండల్ రిపోర్టర్ సందీప్ గౌడ్, రిపోర్టర్ కృష్ణ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కవి సహజ దార్శనికుడు

## 'చెమక్కులు- తలకులు' పుస్తకావిష్కరణ సభ లో డాక్టర్ వై కృష్ణ రామకృష్ణారావు



**(ప్రజాబలం ప్రతినిధి )** హైదరాబాద్ నవంబర్ 29 ప్రపంచ సాహిత్యం పలుమార్పులతో భిన్న ప్రక్రియలతో అలరాడుతోందని అందులో తెలుగువారి పాత్ర విశిష్టమైనదని ప్రముఖ కవి వై రామకృష్ణ రావు అన్నారు. శ్రీ మానస ఆర్ట్ థియేటర్స్, త్యాగరాయగానసభ సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ రచయిత తిరుమల వెంకటస్వామి( టీవీ స్వామి) రచించిన చెమక్కులు తలకులు పుస్తకావిష్కరణ సభ త్యాగరాయ గాణసభ లోని హనుమంతరావు కళావేదికలో ఘనంగా జరిగింది. ఆకాశవాణి విశ్రాంత ఇప్పటి డైరెక్టర్ సి ఎస్ రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ప్రముఖ సాహితీవేత్త రామకృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరై 'చెమక్కులు- తలకులు' పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు తిరుమలా వెంకటస్వామి సమాజాన్ని ఆకలింపు చేసుకొని చమత్కారంగా రచనలు చేస్తున్నారని 'చెమక్కులు- తలకులు' లో చురుకులు కూడా ఉన్నాయని అన్నారు. గౌరవ అతిథి తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్టార్ ఆచార్య టి. గౌరీశంకర్ మాట్లాడుతూ ఒక కవి మరొక కవి మిత్రుడికి పుస్తకాన్ని అంకితం ఇవ్వడం ఉత్తమ సంస్కారమని అభినందనీయమని అన్నారు. మంచి పుస్తకాన్ని రచించిన టీవీ స్వామి అభినందనీయం అన్నారు కృతి అంకిత స్వీకర్త ప్రముఖ కవి ఉమ్మడి సింగు రాఘవరావు(రఘు శ్రీ మాట్లాడుతూ టీవీ స్వామి విశిష్ట వ్యక్తిత్వం కలిగిన సాహితి మృతి అని స్నేహభావంతో పుస్తకాన్ని అంకితమిచ్చి ప్రతిభను ప్రోత్సహిస్తున్నారని కృతజ్ఞతలు తెలిపారు. ఈ సభలో డాక్టర్ అక్కిరాజు సుందర రామకృష్ణ, డాక్టర్ లలిత వాణి, కడియాల ప్రభాకర్, జయసూర్య గ్రంథకర్త ప్రసంగించారు. ఈ సందర్భంగా రంగకర్త టీవీ స్వామి అతిథులను సాంప్రదాయ బద్ధంగా ఘనంగా సత్కరించారు కార్యక్రమానికి ముందు జరిగిన కవి సమ్మేళనంలో పలు వరకు కవులు స్వీయ కవిత గానం చేశారు. మానస థియేటర్ అధ్యక్షులు బండారుపల్లి రామచంద్రారావు కన్వీనర్ కోక భవాని సభా సామాన్యం సమన్వయం కావించారు

# కూటమి చేతికి మండలి

విజయవాడ, నవంబర్ 29, వైయస్సార్ కాంగ్రెస్ ఎమ్మెల్సీల రాజీనామా వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. వారి రాజీనామాలు విషయంలో కోర్టు నాలుగు వారాల పాటు గడువు విధించింది. జయ మంగళం వెంకట్రమణ కోర్టును ఆశ్రయించడంతో ఈ మేరకు తీర్పు వచ్చింది. దీంతో ఏదో ఒక నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం శాసనమండలి చైర్మన్ పై ఏర్పడింది. గత ఏడాది కాలంగా ఎమ్మెల్సీల రాజీనామా వ్యవహారం నలుగుతూనే ఉంది. వైసీపీ రాజకీయ అవసరాల కోసం శాసనమండలి అవసరం. చైర్మన్ మోసేన్ రాజు ఆ పార్టీకి చెందిన నేత కావడంతో హై కమాండ్ నుంచి ఇంతవరకు ఎమ్మెల్సీల రాజీనామా పై ఆదేశాలు రాలేదు. దీంతో చైర్మన్ సైతం ఆ రాజీనామాలను ఆమోదించలేదు. అయితే ఇదే శాసనమండలిని జగన్మోహన్ రెడ్డి వ్యతిరేకించారు. ఇప్పుడు అదే శాసనమండలి ఆయనకు అక్కరకు వస్తోంది.ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత చాలామంది వైయస్సార్ కాంగ్రెస్ ఎమ్మెల్సీలు పార్టీకి గుడ్ బై చెప్పారు. కర్రీ పద్మశ్రీ, పోతుల సునీత, బల్లి కళ్యాణ్ చక్రవర్తి, జయ మంగళ వెంకటరమణ, మర్రి రాజశేఖర్, జాకీయా ఖానం తదితర ఎమ్మెల్సీలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. తమ ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేశారు. అయితే రాజీనామా ఆమోదానికి నోచుకోకపోవడంతో వారు తమకు నచ్చిన కూటమి పార్టీల్లో చేరారు. అయితే ఇందులో జనసేనలో చేరిన జయ మంగళం వెంకటరమణ కోర్టును ఆశ్రయించారు. నాలుగు వారాల్లో ఒక నిర్ణయం తీసుకోవాలని కోర్టు ఆదేశించింది. అయితే రాజీనామాలను ఆమోదించిన మరుక్షణం మరికొంతమంది రాజీనామా చేసే అవకాశం ఉంది. అదే జరిగితే శాసనమండలిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలం తగ్గిపోయినట్టేఇదే శాసనమండలిని జగన్మోహన్ రెడ్డి వ్యతిరేకించారు. 2019లో వైయస్సార్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. 151 సీట్లతో ఘనవిజయం సాధించింది. అయితే అప్పటికే తెలుగుదేశం పార్టీకి శాసనమండలిలో బలం ఉంది. ఆ పార్టీ నేత మండలి చైర్మన్ గా ఉండేవారు. కీలక బిల్లులతో పాటు వైసీపీ ప్రభుత్వ నిర్ణయాలకు శాసనమండలిలో తెలుగుదేశం పార్టీ అభ్యంతరాలు చెప్పేది. బిల్లులను అడ్డగించేది. దీంతో జగన్మోహన్ రెడ్డి ఏకంగా శాసనమండలిని రద్దు చేయాలని కోరుతూ కేంద్రానికి నివేదిక ఇచ్చారు. అయితే అప్పట్లో కేంద్రం దీనికి సమతం తెలపలేదు. అప్పట్లో కేంద్రం అనుమతి ఇచ్చి ఉంటే ఇప్పటికే రద్దు జాబితాలో శాసనమండలి చేరిపోయేది.2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కూటమికి అనుకూలంగా పనిచేసారని రఘురాజు అనే వైసిపి ఎమ్మెల్సీ పై వేటు వేశారు చైర్మన్ మోసేన్ రాజు. విజయనగరం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ గా ఉన్న రఘురాజు పై వేటు పడడంతో ఎన్నికల సంఘం ఎమ్మెల్సీ ఎన్నికకు సిద్ధపడింది. కానీ కోర్టు స్టే విధించడంతో ఎన్నిక ప్రక్రియ నిలిచిపోయింది. అయితే స్వయంగా ఎమ్మెల్సీలు రాజీనామా చేస్తే మాత్రం చైర్మన్ ఆమోదం తెలపడం లేదు. అయితే ఇప్పుడు జయ మంగళం వెంకటరమణ కోర్టును ఆశ్రయించడంతో.. కోర్టు ఇచ్చే ఆదేశాలు కీలకంగా మారనున్నాయి. ఎమ్మెల్సీల రాజీనామా ఆమోదం తెలిపితే మాత్రం శాసనమండలిలో మిగతా ఎమ్మెల్సీలు సైతం రాజీనామా బాటకు అవకాశం ఉంది. అదే జరిగితే శాసనమండలి సైతం టిడిపి కూటమికి చిక్కినట్టే.

# తిరుమలలో ఏం జరుగుతోంది..

తిరుమల, నవంబర్29 ఆ రెండు కేసులు ఏపీ పాలిటిక్స్‌ను షేక్ చేస్తున్నాయ్. కోట్లాది మంది భక్తుల విశ్వాసం..భక్తుల కొంగుబంగారంగా ఉన్న తిరుమల శ్రీవారి..కొండ చుట్టూ తిరుగుతున్న ఆ రెండు ఇష్యూస్‌పై రచ్చ కంటిన్యూ అవుతోంది. పరకామణి చోరీ కేసు అయితే బిగ్ టర్న్ తీసుకుంది. పరకామణి చోరీ కేసులో నిందితులను ఎప్పుడో గుర్తించారు. అతడి ఆస్తులపై దర్యాప్తు నడుస్తోంది. కీలక సాక్షిగా ఉన్న సతీష్‌కుమార్ అనే అధికారి అనుమానాస్పద మృతి చెందడంతో పరకామని కేసు క్లైమాక్స్‌లో బిగ్ టర్న్ తీసుకున్నట్లు అయ్యింది.ఇక హుండీ చోరీ కేసులో టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకరెడ్డి, టీటీడీ మాజీ ఈవో ధర్మారెడ్డిని సీఐడీ విచారించింది. ప్రశ్నలు వేసి ఏం జరిగిందనే దానిపై ఆరా తీసింది. పరకామణి చోరీ చేసిన రవికుమార్ ఆస్తుల జప్తులో ఏం జరిగింది.? ఎంత చోరీ జరిగితే..ఎన్ని ఆస్తులు జప్తు చేశారు.? రాజీ కుదర్చిందెవరు.? ఎవరి ఒత్తిడి వల్ల ఇదంతా చేశారని.? ఆరా తీస్తుంది సీఐడీ. నిందితులతో భూమన, ధర్మారెడ్డి, వైవీసుబ్బారెడ్డికి ఉన్న లింకులపై కూపీ లాగుతోంది. ఈ క్రమంలోనే సంచలనం సృష్టించిన టీటీడీ పరకామణి కేసులో దర్యాప్తును స్పీడప్ చేశారు సీఐడీ అధికారులు. టీటీడీ మాజీ ఈవో ధర్మారెడ్డిని సీఐడీ మూడుసార్లు ప్రశ్నించిందిపరకామణిలో దొంగతనానికి పాల్పడ్డ వ్యక్తిని కాపాడేందుకు గత ప్రభుత్వంలో కీలకమైన వ్యక్తులే దగ్గరుండి వ్యవహారాన్ని నడిపించారని, చివరకు కేసు పెట్టినా కూడా లోక్ అదాలత్‌లో కొట్టేసేలా ఒత్తిడి తెచ్చారని ఆరోపణలున్నాయి. ఇదంతా జరగడానికి కోట్లు చేతులు మారాయనే అభియోగాలు లేకపోలేదు. ఈ క్రమంలో అన్ని కోణాల్లో దర్యాప్తు అధికారులు విచారిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ కేసు అతిపెద్ద చిక్కుముడిగా మారింది. కీలక సాక్షి లేటెస్ట్‌గా మృతి చెందడంతో కేసు మరింత జఠిలం అవుతోందన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయ్. పరకామణి కేసులో కూడా మరోసారి వైవీ సుబ్బారెడ్డికి సీఐడీ నుంచి పిలుపురావడం రకరకాల చర్చకు దారితీస్తోంది.ఇక తిరుమల కల్తీ నెయ్యి కేసు కూడా కొత్త టర్న్ తీసుకుంటోంది. సుప్రీం ఆదేశాలతో ఏర్పాటైన స్పెషల్ సిట్..ఇప్పటికే టీటీడీ మాజీ ఈవో ధర్మారెడ్డిని విచారించింది. టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పీఏ అప్పన్నను అరెస్ట్ చేసింది. లేటెస్ట్‌గా వైవీ సుబ్బారెడ్డిని కూడా హైదరాబాద్‌లోని ఆయన ఇంట్లో ప్రశ్నించింది స్పెషల్ సిట్ టీమ్. అయితే 2019 నుంచి 2014 వరకు జరిగిన నెయ్యి సరఫరాపై మాత్రమే ఎందుకు విచారణ చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు వైవీ సుబ్బారెడ్డిపదేళ్లలో నెయ్యి సప్లైపై విచారణ చేయించాలని డిమాండ్ చేస్తున్నారు. లడ్డూ ఆరోపణలపై పాలీ గ్రాఫ్ పరీక్షకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించిన సుబ్బారెడ్డి..రాజకీయాలకు ఆలయాలను వాడుకుంటున్నారని ఆరోపించారు. స్వామివారి లడ్డూ ప్రసాద విషయంలో తనపై విషప్రచారం చేస్తున్నారని..కల్తీ నెయ్యి వ్యవహారంలో లైడిటెక్టర్ టెస్టుకైనా సిద్ధమని అంటున్నారు వైవీ సుబ్బారెడ్డి. తనకు కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులు ఉండగా..నెయ్యిలో అవినీతి ఎందుకు చేస్తానని ప్రశ్నిస్తున్నారు. పరకామణి విషయంలో ఏం జరిగిందో తనకు తెలియదంటున్న వైవీ సుబ్బారెడ్డి..శ్రీవారి సేవలో నీతి నిజాయితీతో పనిచేశానని చెప్తున్నారు.అటు దర్యాప్తు సంస్థల విచారణ కొనసాగుతుండగానే..ఏపీ ప్రభుత్వం మాత్రం నిందితుల పట్ల కఠినంగా ఉంటామని తేల్చి చెబుతోంది. తప్పుచేసిన వారిని శ్రీవారు వదిలిపెట్టరని..శిక్ష అనుభవించాల్సిందేనని హెచ్చరిస్తోంది. అయితే కల్తీ నెయ్యి కేసులో సిట్..పరకామణి కేసులో సీఐడీ దర్యాప్తు స్పీడప్ అవడం ఉత్కంఠ రేపుతోంది. ఓవైపు విచారణ కొనసాగుతుండగానే..ఓవైపు కల్తీ నెయ్యి..ఇంకోవైపు పరకామణి వ్యవహారంపై.. కూటమి, వైసీపీ మధ్య మాటల యుద్ధం సాగుతోంది.సమయం, సందర్భం దొరికినప్పుడల్లా కూటమి లీడర్లు రియాక్ట్ అవడం..తామేం తప్పు చేయలేదని వైసీపీ లీడర్లు వివరణ ఇచ్చుకుంటుండం..హాట్ టాపిక్‌గా నడుస్తోంది. పరకామణి కేసుతో పాటుకల్తీ నెయ్యి ఇష్యూలో కూడా వైవీ సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి ఇద్దరు విచారణను ఫేస్ చేస్తుండటం వైసీపీకి హెడెక్‌గా మారింది. భూమన కరుణాకరెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, ధర్మారెడ్డి చుట్టూ ఈ రెండు కేసుల విచారణ కొనసాగుతుండటం బర్నింగ్ టాపిక్ అవుతోంది.అయితే ఈ ముగ్గురు వైసీపీ అధినేతకు జగన్‌కు సన్నిహితులు. వైవీ సుబ్బారెడ్డి అయితే జగన్‌కు బాబాయ్ అవుతారు. భూమన వైఎస్సార్ నుంచి జగన్ వరకు వాళ్ల ఫ్యామిలీ వెంట నడిచిన నేత. ఇక ధర్మారెడ్డి వైసీపీ హయాంలో టీటీడీలో అన్నీ తానై వ్యవహరించారు. ఈ ముగ్గురిని కార్నర్ చేసి..జగన్‌ను రాజకీయంగా వీక్ చేయాలని కూటమి కుట్ర చేస్తోందని ఆరోపిస్తోంది వైసీపీ. పరకామణి కేసు..కల్తీ నెయ్యి ఎపిసోడ్‌లో కన్‌క్లూజన్ ఎప్పుడో వేచి చూడాలి మరి

# మారనున్న సింహాచలం రూపురేఖలు

విశాఖపట్టణం, నవంబర్ 29,సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి పుణ్యక్షేత్రంలో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన జరిగింది. నాల్కో సంస్థ సీఎస్ఆర్ కింద్ ఇచ్చిన రూ. 1.58 కోట్ల నిధులతో చేపట్టిన షెడ్లకు శంఖుస్థాపన చేశారు. ఇక కోల్‌కతాకు చెందిన ఓ భక్తుడు ఇచ్చిన రూ. 45 లక్షల విరాళంతో తొలిపావంచా వద్ద నిర్మించనున్న షెడ్డుకు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శంఖుస్థాపన చేశారు. అంతేకాకుండా రూ. 3 కోట్లతో నిర్మించిన టీఎంఎస్ షెడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంపై విమర్శలు చేశారు. సింహాచల ఆలయ ప్రక్షాళన చేసి పూర్వవైభవం తీసుకువస్తామని చెప్పారు.రాష్ట్రంలో ప్రధాన దేవాలయాల్లో ఒకటిగా సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి పుణ్యక్షేత్రం వెలుగొందుతోంది. విశాఖపట్నం జిల్లాలో కొలువై ఉన్న సింహాచలం అప్పన్న స్వామిని దర్శించుకోవడానికి నిత్యం వేలాది మంది భక్తులు తరలివస్తుంటారు. ఆయితే ప్రస్తుతం ఈ ప్రసిద్ధ ఆలయం రూపురేఖలు మారుతున్నాయి. భక్తులు ఇచ్చిన విరాళాలలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుదుతున్నారు. ఇప్పటికే శ్రీచైతన్య విద్యా సంస్థల వ్యవస్థాపకులు డాక్టర్ బొప్పన ఝాన్సీ లక్ష్మీబాయి.. రూ.3 కోట్లు వెచ్చించి సింహగిరిపై టీఎంఎస్ (టెన్సిల్ మెంబ్రేన్ షెల్టర్) షెడ్డు నిర్మించారు.కాగా, ఈ టీఎంఎస్ షెడ్డు ప్రారంభోత్సవం సింహగిరిపై జరిగింది. ఝాన్సీ లక్ష్మీబాయి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో.. ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, పి గణబాబు పాల్గొన్నారు. టీఎంఎస్ షెడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మాట్లాడారు. కేవలం వంద రోజుల వ్యవధిలో.. నాణ్యతలో ఏమాత్రం రాజీ పడకుండా నిర్మాణాన్ని పూర్తి చేశారని చెప్పారు. దాతలకు, గుత్తేదారులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో శ్రీచైతన్య విద్యాసంస్థల ప్రతినిధులు, దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.ఈ షెడ్డు ప్రారంభంతో పాటు పలు అభివృద్ధి పనుల శంఖుస్థాపన కార్యక్రమాల్లో గంటా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గత ప్రభుత్వంపై విమర్శలు చేశారు. సింహాచలం దేవస్థానంలో వైసీపీ పాలనలోని అవశేషాలను తొలగిస్తామన్నారు. గత ప్రభుత్వంలోని కొందరు సింహాచల క్షేత్రాన్ని వివాదాలకు చిరునామాగా మార్చారని.. తాము ఈ దేవస్థానాన్ని పూర్తిగా ప్రక్షాళన చేసి పూర్వవైభవం తీసుకువస్తామని చెప్పారు. అంతేకాకుండా గత కొన్నాళ్లుగా స్వామివారి ఆభరణాల లెక్కల్లో తేడాలు వస్తున్నాయని సంచలన ఆరోపణలు చేశారు. ఉద్యోగుల వ్యవహారాలు, తదితర ఆరోపణలు ఆలయ ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నాయని అన్నారు. ప్రసాద్ పథకం పనులు త్వరలోనే తిరిగి ప్రారంభిస్తామని వెల్లడించారు.సింహాచల కొండపై విరాళాలతో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేశారు. అందులో లోవతోటలో రూ. 98 లక్షలతో, ఆలయ ప్రాకారం చుట్టూ రూ. 60 లక్షలతో.. నాల్కో సంస్థ కార్పొరెట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) నిధులతో చేపట్టిన షెడ్ల నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. దాంతో పాటు కోల్‌కతాకు చెందిన దాత ఇచ్చిన విరాళంతో కొండ దిగువన తొలిపావంచా దగ్గర రూ. 45 లక్షలతో నిర్మించనున్నారు

# 3 లక్షల కోట్లు దాటిన వైజాగ్ డేటా సెంటర్

విశాఖపట్టణం, నవంబర్ 29, ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం ఇప్పుడు దేశంలోనే అతిపెద్ద డేటా సెంటర్ల హబ్గా రూపుదిద్దుకుంటోంది. టెక్ దిగ్గజాలు, ప్రపంచ స్థాయి సంస్థలు ఇక్కడ డేటా సెంటర్ల ఏర్పాటుకు క్యూ కట్టడంతో, మొత్తం పెట్టుబడులు ఏకంగా రూ. 3 లక్షల కోట్లకు పైగా చేరినట్లు తెలుస్తోంది.

తాజాగా ఈ పెట్టుబడుల సునామీకి ఊతం ఇస్తూ రిలయన్స్ ఇండస్ట్రీస్ మరో భారీ అడుగు వేసింది. రిలయన్స్, బ్రూక్‌ఫీల్డ్ , డిజిటల్ రియాల్టీ వంటి సంస్థల సంయుక్త భాగస్వామ్యంతో ఏర్పాటైన 'డిజిటల్ కనెక్షన్' విశాఖలో ఒక గిగావాట్ సామర్థ్యం గల అత్యాధునిక ఏఐ డేటా సెంటర్‌ను నిర్మించనుంది.ఈ ప్రాజెక్టు కోసం రిలయన్స్ జాయింట్ వెంచర్ సుమారు రూ. 98,000 కోట్లకు పైగా పెట్టుబడి పెట్టనుంది. 1,000 మెగావాట్ల హైపర్‌స్కేల్ ఏఐ డేటా సెంటర్. సుమారు 400 ఎకరాల విస్తీర్ణంలో దీనిని ఏర్పాటు చేయనున్నారు. 2030 నాటికి ఇది అందుబాటులోకి వస్తుందని అంచనా. రిలయన్స్‌తో పాటు ఇప్పటికే ప్రపంచ దిగ్గజ సంస్థలు విశాఖలో భారీ పెట్టుబడులు ప్రకటించాయి. దాదాపు రూ. 1.35 లక్షల కోట్లకు పైగా పెట్టుబడితో 1 ఉచి సామర్థ్యం గల ఏఐ డేటా సెంటర్. రూ. 1.10 లక్షల కోట్లతో డేటా సెంటర్ల నిర్మాణం. రూ. 16,000 కోట్ల పెట్టుబడితో 550 మెగావాట్ల సామర్థ్యం గల డేటా సెంటర్ల కాంప్లెక్స్. సబ్‌సీ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్ల ఏర్పాటు, సిఫీతో కలిసి 500 మెగావాట్ల ఏఐ డేటా సెంటర్ (రూ. 15,266 కోట్లు)మొత్తంగా, రాష్ట్ర ప్రభుత్వం 2030 నాటికి 6,000 మెగావాట్ల డేటా సెంటర్‌ల సామర్థ్యాన్ని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటికే 3.65 గిగావాట్లకు పైగా ఒప్పందాలు కుదిరాయి. ఈ భారీ పెట్టుబడులతో విశాఖపట్నం రానున్న రోజుల్లో భారతదేశ 'డేటా రాజధాని'గా అవతరించడం ఖాయమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దీని ద్వారా వేల సంఖ్యలో కొత్త ఉద్యోగాలు, నూతన సాంకేతిక ఆవిష్కరణలకు కేంద్రంగా వైజాగ్ మారనుంది.

# అనుభవం కన్నా అడ్డంకులే ఆటంకాలు

విజయవాడ, నవంబర్ 29, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన అనుభవాన్ని ఉపయోగించి రాష్ట్రాన్ని గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. అందులో ఎలాంటి సందేహం లేదు. కానీ ఈసారి మాత్రం ఆయనకు అనుభవం కన్నా అడ్డంకులే ఆటంకాలుగా మారే అవకాశాలున్నాయి. నిధుల కొరతతో పాటు సంక్షేమాన్ని అమలు చేయడం కత్తిమీద సాముగా మారింది. ప్రతిపక్షం నుంచి వచ్చే విమర్శలను తిప్పికొట్టాలన్న ప్రయత్నంలో ఆయన ఇచ్చిన హామీలను అమలు చేశామని చెప్పేశారు. మహిళలకు నెలకు పదిహేను వందల రూపాయలు ఆడబిడ్డ పథకం కింద.. నిరుద్యోగులకు నెలకు మూడు వేల రూపాయలు ఇస్తామని ఎన్నికలకు ముందు చంద్రబాబు ఇచ్చిన హామీని ప్రతిపక్ష వైసీపీ పదే పదే గుర్తు చేస్తుంది.రెండు పథకాలు అమలు చేయాలంటే అంత సులువు కాదు. ఆడబిడ్డ పథకం అమలు చేయాలంటే ప్రభుత్వానికి చెందిన ఆస్తులు అమ్మాల్సిందేనని అచ్చెన్నాయుడు గతంలో చేసిన వ్యాఖ్యలు ఈ సందర్భంగా గుర్తుకు తెచ్చుకోవాలి. అర్హులు ఎందరు? ఎవరికి ఇస్తారన్న దానిపై పథకం క్లిక్ అయ్యేది ఆధారపడి ఉంటుంది. ఏదో కొందరికి ఇచ్చామని మమ అనిపించడానికి వీలులేదు. మహిళల్లో ఒకరికి వచ్చి పది మందికి పథకం రాకపోతే ఇరవై మంది వ్యతిరేకమవుతారు. నిరుద్యోగ భృతి కూడా అంతే. అది అమలుకు సాధ్యమయ్యే హామీ కాదు. నిరుద్యోగ యువతకు నెలకు మూడు వేల రూపాయలు ఇవ్వాలంటే ఖజానా సరిపోదు. అందుకే చంద్రబాబు ఆచితూచి వ్యవహరిస్తున్నారు.గతంలో సంక్షేమంపై చంద్రబాబు ఎన్నడూ ఇలా టెన్షన్ పడలేదు. ఆయన దృష్టంతా అభివృద్ధిపైనే ఉంది. గత ప్రభుత్వం అప్పులు చేసిందని, విధ్వంసం నుంచి బయటపడేస్తున్నామని చెప్పాలనుకున్నా కుదిరే పని కాదు. ఎందుకంటే ఇప్పటికే రెండేళ్ల సమయం పూర్తయింది. ప్రస్తుతం గ్రౌండ్ చేసిన హామీలను అమలు చేయడానికే అప్పులు చేయాల్సి వస్తుంది. ప్రతి నెల అప్పుల కోసం ఢిల్లీ వైపు చూడాల్సి వస్తుంది. మరొకవైపు రాజధాని నిర్మాణం, పోలవరం పూర్తి చేయడం వంటివి కూడా సవాలుగా మారుతున్న సమయంలో చంద్రబాబు నాయుడు ఈ రెండు పథకాలను అమలు చేయడానికి అవసరమైన నిధులను సమకూర్చుకోవడానికి తలకిందులు తపస్సు చేసినా సాధ్యం కాదన్నది ప్రతిపక్షం ఆలోచన. అందుకే ఆరెండింటిపైనే ఎక్కువగా విమర్శలు చేస్తున్నారు. మరి చంద్రబాబు ఈ రెండు పథకాల విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్నది చూడాలి

# మరో 20 వేల ఎకరాలకు భూ సేకరణ

విజయవాడ, నవంబర్ 29, అమరావతిని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దేందుకు రెండో దశ భూసేకరణ తప్పదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేసిన విషయం తెలిసిందే. పెట్టుబడులు, ఎయిర్‌పోర్టు, స్పోర్ట్స్‌సిటీ వంటి వాటికి భూములు అవసరమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం జరిగిన కేబినెట్ సమావేశంలో రెండో దశ భూసేకరణకు సంబంధించి చర్చించారు. 7 గ్రామాల పరిధిలో మరో 16,666 ఎకరాల భూసమీకరణకు సీఆర్డీఏకు అనుమతి ఇచ్చింది రాష్ట్ర మంత్రివర్గం. ప్రభుత్వ భూమితో కలిపి మొత్తంగా 20 వేల ఎకరాలు సేకరించాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు సమాచారం. ఈ మేరకు ల్యాండ్ పూలింగ్ చేపట్టే గ్రామాలను మంత్రివర్గం పరిశీలించినట్లు తెలుస్తోంది.ఆంధ్రప్రదేశ్ కలల రాజధాని అమరావతిని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దడానికి రెండోదశ భూసమీకరణ తప్పదని ముఖ్యమంత్రి చంద్రబాబు గురువారం (నవంబర్ 27) అన్నారు.

రాజధానిలో పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్న సంస్థలకు భూములు లేవని చెప్పారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఎయిర్‌పోర్టు, స్పోర్ట్స్‌సిటీ, రైల్వేస్టేషన్ నిర్మించేందుకు కూడా భూములు అవసరమని చెప్పారు. ఇవన్నీ వస్తేనే అమరావతి ప్రపంచస్థాయి నగరంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ నేపథ్యంలో రెండో దశ భూసేకరణ చేయడానికి రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయం తీసుకున్నట్లు తీసుకుంది. 7 గ్రామాల పరిధిలో మరో 16,666 ఎకరాల భూసమీకరణకు సీఆర్డీఏకు అనుమతి ఇచ్చే ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. ప్రభుత్వ భూమితో కలిపి రెండో దశలో 20 వేల ఎకరాల భూమిని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో భూసేకరణతో పాటు దాదాపు 25కుపైగా అజెండా అంశాలపై చర్చించారు.ఈ కేబినెట్ సమావేశంలో భూసేకరణ చేయబోయే ప్రాంతాలను పరిశీలించినట్లు సమాచారం. హరిశ్చంద్రపురం, వైకుంఠపురం, ఎండ్రాయి, కర్లపూడి, వడ్డమాను, పెదమద్దూరు, పెదపరిమి వంటి ప్రాంతాలను పరిశీలించినట్లు తెలుస్తోంది. ఆయా గ్రామాల్లో భూ లభ్యత, రికార్డులు, యాజమాన్యం, అభ్యంతరాలు వంటి అంశాలపై అధికారులు నివేదికలు సమర్పించినట్లు చెబుతున్నారు. వైకుంఠపురంలో 3,361 ఎకరాలు, పెదమద్దూరులో 1,145 ఎకరాలు, కర్లపూడిలో 2,944 ఎకరాలు, హరిశ్చంద్రపురంలో 2,418 ఎకరాలు , వడ్డమానులో 1,913 ఎకరాలు, పెదపరిమిలో 6,513 ఎకరాలు, ఎండ్రాయిలో 2,166 ఎకరాలు సేకరించాలనుకుంటున్నట్లు తెలుస్తోంది.రైతుల వద్ద నుంచి సేకరించిన భూమితో పాటు ప్రభుత్వ భూమి, అసైన్డ్ భూములతో కలిపి మొత్తం 20,494 ఎకరాలు సేకరించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని సమాచారం. త్వరలో రెండో విడత ల్యాండ్ పూలింగ్ నోటిఫికేషన్ విడుదల కానున్నట్లు తెలుస్తోంది. కాగా, ఇప్పటికే అమరావతి నిర్మాణానికి మొదటి విడతలో రైతుల నుంచి 34,000 ఎకరాలు సమీకరించారు. ఇప్పుడు రెండో విడతకు సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. వీటికి అదనంగా 16,000 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రభుత్వం సీఆర్డీఏకు అప్పగించనున్నట్లు తెలుస్తోంది. అంటే.. ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణానికి మొత్తం దాదాపు 70,0 00 ఎకరాల భూమి సిద్ధమవుతోందన్నమాట.కాగా, రాజధాని రైతులతో గురువారం సచివాలంలో సమావేశమయ్యారు ముఖ్యమంత్రి చంద్రబాబు. రెండున్నర గంటల పాటు సాగిన మీటింగ్‌లో రాజధాని అభివృద్ధికి రైతులు సహకరించాలని కోరారు. రైతులు సహకరించకపోతే.. అమరావతి ఒక మున్సిపాలిటీగా మిగిలిపోతుందని అన్నారు. ప్రతి చిన్న విషయానికి సోషల్ మీడియాకు ఎక్కి రచ్చ చేయొద్దని, అంతర్గత విభేదాలతో సమస్యను పెద్దది చేయొద్దని సున్నితంగా హెచ్చరించారు. అమరావతి రైతుల్లో జేఏసీలు ఎక్కువగా ఉన్నాయని.. అందులో ఐకమత్యం లేదన్నారు. అందరూ ఒకేతాటిపై నిలబడి అమరావతి అభివృద్ధి కమిటీగా ఏర్పడాలని చంద్రబాబు సూచించారు.

# ఆ మూడు ఆస్పత్రులకు మంచి రోజులు

గుంటూరు, నవంబర్ 29, ప్రజారోగ్యం, ఆసుపత్రుల అభివృద్ధిపై ఏపీ ప్రభుత్వం దృష్టి పెట్టింది. అందులో భాగంగా మూడు ఏరియా ఆస్పత్రుల అభివృద్ధికి నిధులు కేటాయించింది. పిఠాపురం, మంగళగిరి, చిలకలూరిపేట ఏరియా ఆస్పత్రుల అభివృద్ధికి నిధులు కేటాయిస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకోసం ఏపీ డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ విభాగానికి 22 కోట్ల 74 లక్షల రూపాయలు అదనపు నిధులు కేటాయించారు. ఆంధ్రప్రదేశ్ వైద్యారోగ్య శాఖ కార్యదర్శి నుంచి దీనికి సంబంధించిన ఉత్తర్వులు విడుదల అయ్యాయి.ప్రజారోగ్యంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రజల ఆరోగ్య సంరక్షణ కోసం కీలక చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా ప్రభుత్వ ఆస్పత్రులలో మౌలిక వసతుల కల్పన, అధునాతన వైద్య చికిత్సలు అందుబాటులోకి తెచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే మూడు నియోజకవర్గాలకు ఏపీ ప్రభుత్వం శుభవార్త వినిపించింది. రాష్ట్రంలోని మూడు ఏరియా ఆస్పత్రులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిధులు కేటాయించింది. డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ విభాగానికి ఏపీ ప్రభుత్వం ఈ మేరకు రూ.22.74 కోట్లు అదనపు నిధులు కేటాయించింది. మంగళగిరి. పిఠాపురం ఏరియా ఆస్పత్రి , చిలకలూరిపేట ఏరియా ఆస్పత్రుల అభివృద్ధి కోసం ఈ నిధులను ఖర్చు చేయనున్నారు. ఈ మేరకు ఏపీ వైద్యారోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ ఉత్తర్వులు జారీ చేశారు.మరోవైపు మంగళగరి ఏరియా ఆస్పత్రి సామర్థ్యం ప్రస్తుతం 30 పడకలు మాత్రమే. ప్రజా అవసరాల నేపథ్యంలో ఈ ఆస్పత్రిని అభివృద్ధి చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల నిర్ణయం తీసుకుంది. మంగళగిరి ఏరియా ఆస్పత్రిని100 పడకల ఆస్పత్రిగా అభివృద్ధి చేయాలని.. ఈ ఆస్పత్రికి అదనంగా 73 పోస్టులు కేటాయించాలని నిర్ణయించారు. ఆ నిర్ణయానికి అనుగుణంగా అదనపు పడకలు, అదనపు పోస్టుల కోసం రూ.52.20 కోట్లు కూడా కేటాయించారు. అలాగే మంగళగిరి ఏరియా ఆస్పత్రిని చినకాకాని వద్ద ఉన్న వైవీసీ క్యాన్సర్ ఆసుపత్రి స్థలంలో నిర్మించాలని నిర్ణయిస్తూ ఉత్తర్వులు కూడా జారీ చేశారు. ప్రస్తుతం ఉన్న ఆస్పత్రి భవనం పాడవటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.మరోవైపు మంత్రి నారా లోకేష్ మంగళగిరి ఏరియా ఆస్పత్రి నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఈ ఆస్పత్రిని కార్పొరేట్ వసతులతో నిర్మించాలని.. అత్యాధునిక వైద్య సౌకర్యాలు అందుబాటులోకి తేవాలని అధికారులకు ఇప్పటికే సూచనలు చేశారు. మంగళగిరి ఏరియా ఆస్పత్రిని గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్.. రెండు అంతస్తులో నిర్మిస్తున్నారు.రోగులకు ఉపయోగపడేలా ఆస్పత్రిలో లిఫ్ట్ ఏర్పాటు చేయనున్నారు. విశాలమైన పార్కింగ్ స్థలం కేటాయించనున్నారు. ఈ ఏరియా ఆస్పత్రికి మంగళగిరి నియోజకవర్గం నలుమూలల నుంచి చికిత్స కోసం ప్రజలు వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రోగులతో పాటుగా వారి బంధువుల కూడా అసౌకర్యం కలగకుండా వసతి ఏర్పాట్లు చేసేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. దీనితో పాటుగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం ఏరియా ఆస్పత్రికి కూడా ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది.

# అమరావతిలో కృష్ణమ్మకు నిత్య హారతి.

విజయవాడ, నవంబర్ 29,అమరావతిలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనుల మాస్టర్ ప్లాన్‌ను సీఎం చంద్రబాబు పరిశీలించారు. ఆలయం క్లీన్, గ్రీన్, హైజినిక్‌గా ఉండటంతో పాటు ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఉండాలని సూచించారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా అన్నప్రసాదం భవనాన్ని విస్తరించాలని చెప్పారు. ఇక కృష్ణమ్మకు నిత్యహారతి ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. కాగా, విస్తరణలో భాగంగా ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. 7 అంతస్తుల్లో మహా రాజగోపురంతో పాటు మూడు రాజగోపురాలు నిర్మించనున్నారు. భక్తులు, వీఐపీల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.దేవతల రాజధానిగా సీఎం చంద్రబాబు అభివర్ణించిన అమరావతిలో దేవదేవుడి ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబువుతోంది. అమరావతిలోని వెంకటపాలెం వద్ద తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) వేంకటేశ్వరస్వామి ఆలయ విస్తరణ పనుల మాస్టర్ ప్లాన్‌ను చంద్రబాబు పరిశీలించారు. ఈ మేరకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఆలయం క్లీన్, గ్రీన్, హైజినిక్ మోడల్ ఉండాలని చెప్పారు. ఆలయ నిర్మాణాల్లో ఆధ్యాత్మికత ఉట్టిపడాలని.. అమరావతికి వేంకటేశ్వర ఆలయం అదనపు ఆకర్షణ కావాలన్నారు. ప్రస్తుతం వెయ్యి మందికి సరిపోయేలా నిర్మిస్తున్న అన్నప్రసాదం అందించే భవనం.. భవిష్యత్తులో 20 వేల మందికి సరిపోయేలా విస్తరించేలా ప్లాన్ ఉండాలని తెలిపారు. అందుకు అనుగుణంగా పునాది పనులు చేపట్టాలని సూచించారు. ఆలయ చేపట్టిన అన్ని నిర్మాణాల్లోనూ ఇదే విధానంతో ముందుకు వెళ్లాలని తెలిపారు.ఆలయ నిర్మాణ పనులు రెండు దశల్లో చేపట్టే ప్రతిపాదనలు ఏం వద్దని.. ఒకే దశలో అన్ని చేపట్టాలని చంద్రబాబు సూచించారు. తిరుమల శ్రీవారి ఆలయ తరహాలోనే.. వాస్తు పరిమితికి లోబడి నిర్మాణాలు ఉండాలని చెప్పారు. కృష్ణా నదికి అభిముఖంగా రెండెకరాల్లో 50 కాటేజీలు నిర్మించాలని.. నిత్య పూజలు, భజనలు ఉండాలన్నారు. అంతేకాకుండా ఆలయం పక్కనున్న కృష్ణా నదిలో.. గంగా హారతి మాదిరిగా.. సాయంత్రం కృష్ణమ్మ నిత్యం హారతి ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం చంద్రబాబు చెప్పారు.ఆలయ ప్రాంగణంలో ధ్యాన మందిరాన్ని నిర్మిస్తారు. గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తుతో కలిపి దీన్ని నిర్మిస్తారు. ఇందులో ఎగ్జిబిషన్ హాళ్లు ఉండనున్నాయి. ఇక భవిష్యత్తులో మరింత విస్తరించేందుకు వీలుగా డైనింగ్ హాల్, కిచెన్ కాంప్లెక్స్ నిర్మాణం చేపడుతున్నారు. ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం.. హెల్ప్ డెస్క్‌లు, కల్యాణ కట్ట, డార్మెటరీలు, లాక్ రూమ్, 3 వెయిటింగ్ హాల్స్ నిర్మిస్తున్నారు. ఇక అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్‌లో వివిధ సేవలకు టికెట్లు అందించేందుకు రిజిస్ట్రేషన్ కౌంటర్లు, సిబ్బందికి గదులు, ప్రథమ చికిత్స గది ఏర్పాటు చేస్తారు. 12 మంది ప్రధాన అర్చకులకు, 12 మంది సిబ్బందికి క్వార్టర్లు నిర్మిస్తారు. అలాగే ఎవరైనా విశిష్ట అతిథులు వస్తే బస, విశ్రాంతి తీసుకోవడానికి వీలుగా.. ఓ విశ్రాంతి భవనాన్ని నిర్మించనున్నారు. అందులో రెండు వీవీఐపీల సూట్స్, 3 వీఐపీ సూట్స్, డైనింగ్ హాల్, సమావేశ గది, ఏసీ సదుపాయంతో 20 గదులు, వీఐపీ లాబీ, కిచెన్, ప్యాంట్రీ, రిసెప్షన్ వంటి అన్ని సౌకర్యాలు ఉండనున్నాయి.భక్తులకు ప్రసాదాలు అందించడానికి 8 ప్రసాదం కౌంటర్లు ఏర్పాటు చేయనున్నారు. అంతేకాకుండా 3 ఎకరాల్లో నిర్మిస్తున్న ప్రకాశ్ ఉద్యానంలో లేజర్ షో ఏర్పాటు చేయనున్నారు. ఆలయ గోడలు, అంతర్గత రహదారులు, ప్రధాన ముఖద్వారం నిర్మించేలా మాస్టర్ ప్లాన్ రూపొందించారు.ఆలయం తూర్పు వైపు 110 అడుగుల ఎత్తున, 7 అంతస్తుల్లో మహా రాజగోపురం నిర్మిస్తారు. మిగతా 3 వైపులా 60 అడుగుల ఎత్తుతో ఐదు అంతస్తుల్లో రాజగోపురాలు నిర్మించనున్నారు. కల్యాణ మండపం, అద్దాల మండపం, రథ, ఆర్జి, వాహన వంటి సేలవకు ప్రత్యేక మండపాలు, పుష్కరిణి కూడా నిర్మించడానికి మాస్టర్ ప్లాన్ రూపొందించారు.

అయితే ఈ పనులు ఇప్పటి టెండర్లు ఆహ్వానించి గుత్తేదార్లను ఎంపిచ చేశారు. త్వరలో పనులు ప్రారంభం కానున్నాయి.



## మజీద్ పూర్ బావర్చి రెస్టారెంట్లో యువకుడు అనుమానాస్పద మృతి

శామీర్ పేట బ్రతుకుదెరువు కోసం వచ్చి ఓ యువకుడు అనుమానస్పదంగా ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శుక్రవారం శామీర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది.పోలీసులు స్థానికుల కథనం ప్రకారం... వెస్ట్ బెంగాల్ రాష్ట్రానికి చెందిన షేక్ అంజూమ్ (23) బ్రతుకుదెరువు నిమిత్తం వలస వచ్చి మేడ్చల్ జిల్లా మజీద్ పూర్ పరిధిలోని డైమండ్ బావార్చి రెస్టారెంట్ లో గత నాలుగు నుంచి వెయిటర్ గా పని జీవిస్తున్నాడు. సాయంత్రం విధులు ముగించుకొని రెస్టారెంట్ రూమ్ లోకి వెళ్లి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. రాత్రి . విషయాన్ని గమనించిన మిగతా వెయిటర్స్ పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం అస్పత్రికి తరలించారు.యువకుని మృతికి గల కారణాలు తెలియరాలేదు. శామీర్ పేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పురుగుల మందులతో రైతులు ధర్నా అబ్బాయిగూడెం లో ఉద్రిక్తత

ములుగు జిల్లా వెంకటాపురం మండలం భద్రాచలం వెంకటాపురం ప్రధాన రహదారిపై అబ్బాయి గూడెం గ్రామస్తులు పురుగుమందు డబ్బాలతో ధర్నా చేపట్టారు. మిర్చి పంట పొలాల చుట్టూ ఉన్న ఫెన్సింగ్ పోళ్లను ఇసుక లారీలు తొక్కడంతో ఎందుకు ఇలా తొక్కించారని ప్రశ్నించడంతో మహిళతోపాటు మరికొంతపై సొసైటీ సభ్యులు దాడి చేశారు. అస్వస్థతకు గురైన మహిళను వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు .మహిళపై దాడిని నిరసిస్తూ అబ్బాయి గూడెం గ్రామానికి చెందిన రైతులు, గ్రామస్తులు నాలుగు గంటలుగా రహదారిపై బైఠాయించి ఆందోళన చేపట్టడంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది అక్కడ చేరుకున్న పోలీసులు సైతం సముదాయించలేకపోవడంతో సమంత పిఓ వచ్చేంతవరకు రోడ్డుపై బైఠాయించారు. పిఓ నామమాత్రంగా వచ్చి వెళ్లిపోవడంతో మరింత వివాదానికి దారి తీసింది

ఇసుక లారీల కారణంగాపంటలు పాడవుతున్నాయని, రోడ్లు ధ్వంసమవుతున్నా యంటూ మొర్ర వానిగూడెంలో రైతులు, గ్రామ స్థులు రోడ్డెక్కారు. తమ బతు కులపై మట్టి కొట్టొద్దంటూ గ్రామంలో రిలేదీక్ష చేపట్టి ఆందోళనకు దిగారు. మొర్రవానిగూడెం, ఆ పంచాయతీ పరిధి లోని అబ్బాయిగూడెం రైతులు పంట పొలాలకు వేసుకున్న రహదారిని ఇసుక రవాణాకు ఉపయోగి స్తుండటంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రూ.వేలు పెట్టుబడి పెట్టి సాగుచేసిన మిరప పంటలు లారీల రాకపోకలతో వచ్చే దుమ్ముతో పాడవుతున్నాయని, దిగుబడిపై ప్రభావం పడుతోందని ఆందో ళన వ్యక్తం చేశారు. పంట పొలాల దారి నుంచి కాకుండా మరో మార్గంలో లారీలు తిప్పాలన్నారు.

# సజ్జలకు రక్షణ కవచం



విజయవాడ, నవంబర్ 29, వైసీపీ అధినేత వైఎస్ జగన్ పక్కన సజ్జల రామకృష్ణారెడ్డి ఒక్కరే ఇప్పుడున్నారు. అధికారంలో ఉన్న సమయంలో ఆయన పక్కన ఉన్నవారంతా ఒక్కొక్కరూ విడిచిపెట్టి వెళ్లిపోయారు. గతంలో వైఎస్ జగన్ తో పాటు సజ్జల రామకృష్ణారెడ్డి, మరికొందరు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఆయన వెంట ఉండేవారు. అయితే అధికారులు అక్రమ మద్యం కేసులో అరెస్టయ్యారు. ఇప్పుడు సజ్జల రామకృష్ణారెడ్డి ఒక్కరే మిగిలారు. సజ్జల రామకృష్ణారెడ్డి కూడా కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కొంత మౌనంగానే ఉంటూ వస్తున్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అన్ని శాఖలపై పెత్తనం చేసినట్లు నాడు ప్రతిపక్ష టీడీపీ ఆరోపించింది. ఈ నేపథ్యంలో సజ్జలపై కేసులు నమోదవుతాయని భావించింది.అయితే కూటమి ప్రభుత్వం వచ్చి రెండేళ్లు గడుస్తున్నప్పటికీ సజ్జల రామకృష్ణారెడ్డిపై కేసులు నమోదు కాకపోవడంతో టీడీపీ సోషల్ మీడియాలో పార్టీ కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. కానీ సజ్జల పై నమోదు చేయడానికి సరైన ఆధారాలు దొరకడం లేదని, అందుకే కేసులు నమోదు కావడం లేదని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో మళ్లీ పార్టీలో కీలక నేత సజ్జల రామకృష్ణారెడ్డి యాక్టివ్ అయ్యారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే తిరిగి చంద్రబాబుపై కేసులు తిరగదోడతామని సజ్జల ప్రకటించడం చూస్తుంటే ఆయన కు ధైర్యం వచ్చినట్లే కనిపిస్తుంది. సజ్జల రామకృష్ణారెడ్డి జగన్ చెప్పే ఆదేశాలను అమలుపర్చి నాడు టీడీపీ, జనసేనలకు టార్గెట్ అయ్యారు. సజ్జల రామకృష్ణారెడ్డిపైన కూడా అనేక కేసులు నమోదయ్యాయి. అయితే వాటిలో ముందస్తుబెయిల్ తెచ్చుకున్న సజ్జల ప్రస్తుతం బిందాస్ గా ఉన్నారు.సజ్జల రామకృష్ణారెడ్డి విషయంలోనూ ఆయన అటవీ భూములను ఆక్రమించారన్న ఆరోపణలపై కేసు నమోదుతో పాటు భూమిని కూడా స్వాధీనం చేసుకుంది. అయినా సరే అందులోనూ ఆధారాలు లభించలేదు. పది నెలల నుంచి మౌనంగా ఉన్న సజ్జల రామకృష్ణారెడ్డి తాజాగా ఇప్పుడిప్పుడే బయటకు వస్తున్నారు. సజ్జల యాక్టివ్ అవ్వడంతో ఇక నేతలు కూడా రోడ్డు మీదకు వస్తారని చెబుతున్నారు. జగన్ కూడా బెంగళూరు నుంచి విజయవాడకు టూర్ వేస్తుండటంతో రాష్ట్రంలో పార్టీని సజ్జల రామకృష్ణారెడ్డి చూసుకునేందుకు ఉపయోగపడుతున్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి మరోసారి వైసీపీలో కీలకంగా మారుతున్నారు. జగన్ కూడా రాజీనామాలు చేసిన మాట విని ఆయనను పక్కన పెట్టే ప్రయత్నం చేయడం లేదు. రానున్న రోజుల్లో సజ్జల రామకృష్ణారెడ్డి మరింత కీలకంగా పార్టీలో మారనున్నారన్నది వాస్తవం.

## మహారాష్ట్ర పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టు అనంత్



భద్రాచలం మావోయిస్టు పార్టీ ఎంఎంసి స్పెషల్ జోనల్ కమిటీ అధికార ప్రతినిధి వికాస్ నాగపురే అలియాస్ అనంత్, మహారాష్ట్ర గొండియా పోలీసుల ఎదుట లొంగిపోయాడు. పదిహేను మంది సహచరులతో కలిసిఅయుధాలతో పోలీసుల ఎదుట లొంగిపోయాడు. జనవరి ఒకటవ తేదీ వరకు అందరం కలిసి లొంగిపోతామని ఈరోజు లేఖనుఅనంత్ విడుదల చేసాడు. లేఖ వదిలిన 24 గంటలలోపే పోలీసుల ఎదుట లొంపోయాడు. .

## విజయ్ గూటికి ఎఐడీంకే నేతలు..

చెన్నై, నవంబర్ 29 మిళనాడు రాజకీయాల్లో సంచలనం చోటుచేసుకుంది. ఏఐఏడీఎంకే సీనియర్ నేత, తొమ్మిది సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన కేఏ సెంగోట్టయ్యన్ గురువారం నాడు ప్రముఖ నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కజకం(టీవీకే) పార్టీలో చేరారు. 2026 అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది నెలల ముందు సీనియర్ లీడర్ పార్టీలో చేరడం టీవీకేకు పెద్ద బలంగా మారింది. రాజకీయ భీష్ముడికి విజయ్ స్వాగతం సెంగోట్టయ్యన్‌ను టీవీకే ప్రధాన కార్యాలయంలో పార్టీ కండువా కప్పి విజయ్ సాదరంగా ఆహ్వానించారు. 50 ఏళ్ల అనుభవం ఉన్న రాజకీయ దురందురుడు పార్టీలోకి వచ్చినందుకు విజయ్ హర్షం వ్యక్తం చేసారు. ఎంజీఆర్(ఎంజీ రామచంద్రన్)ను నమ్ముకుని 20 ఏళ్ల చిన్న వయస్సులోనే రాజకీయాల్లోకి వచ్చిన సెంగోట్టయ్యన్.. ఎంజీఆర్, జయలలిత వంటి ఇద్దరు గొప్ప నాయకులకు నమ్మకంగా పనిచేశారని విజయ్ కొనియాడారు. సెంగోట్టయ్యన్ రాజకీయ పరిపక్వత, క్షేత్రస్థాయి అనుభవం టీవీకేకు ఎంతగానో దోహదపడుతుందని విజయ్ విశ్వాసం వ్యక్తం చేశారు. మరిన్ని కనుగొనండి అంతర్జాతీయ వార్తల సేవలు వార్తా విశ్లేషణ సినిమా వార్తల సేవలు తెలుగు వార్తా సేవలు గిజ్‌బాట్ వార్తల సేవలు పశ్చిమ తమిళనాడులో పట్టు: సెంగోట్టయ్యన్ ఏఐఏడీఎంకే కంచుకోటగా ఉన్న పశ్చిమ తమిళనాడులోని గౌండర్ కమ్యూనిటీకి చెందిన ప్రభావవంతమైన నాయకుడు. ఆయన ఒక అద్భుతమైన ఎన్నికల వ్యూహకర్తగా పేరు పొందారు. పార్టీ వర్గాల సమాచారం ప్రకారం.. 2026 ఎన్నికలకు ముందు టీవీకే తమ క్షేత్రస్థాయి నిర్మాణాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నందున, సెంగోట్టయ్యన్‌కు కీలకమైన సంస్థాగత బాధ్యత అప్పగించే అవకాశం ఉంది. అంతేకాకుండా టీవీకే అధికారంలోకి వస్తే, పాలనలో కూడా ఆయనకు భాగస్వామ్యం లభిస్తుందని హామీ ఇవ్వబడింది. ఏఐఏడీఎంకే నుంచి బహిష్కరణకు కారణం జయలలిత మరణం తర్వాత వరుసగా మూడు ఎన్నికల ఓటముల నుంచి పార్టీ కోలుకోవాలంటే అన్ని వర్గాలను ఏకం చేయాలని సెంగోట్టయ్యన్ గట్టిగా వాదించారు. ఏఐఏడీఎంకే నుంచి బహిష్కరించబడిన నాయకులు శశికళ, ఓ.పన్నీర్‌సెల్వం (ఱాఖూ), టి.టి.వి. దినకరన్‌లను తిరిగి పార్టీలోకి తీసుకోవాలని ఆయన పదేపదే ఎడప్పాడి పళనిస్వామి (ఇఖూ)ని కోరారు. ఓ.పన్నీర్‌సెల్వం, శశికళలను కలిసిన తర్వాత పళనిస్వామి మొదట సెంగోట్టయ్యన్‌ను పార్టీ పదవుల నుంచి తొలగించి, ఆ తర్వాత బహిష్కరించారు.

తన బహిష్కరణను వ్యతిరేకిస్తూ ఈపీఎస్ పార్టీలో నిరంకుశత్వంగా వ్యవహరిస్తున్నారని సెంగోట్టయ్యన్ విమర్శించారు.

## పోలీసులపై కత్తితో దాడి పోలీసుల కాల్పులు ,ఇద్దరికి గాయాలు



నెల్లూరు జిల్లాలో నిందితులను అదుపులోకి తీసుకునే క్రమంలో ఉద్రిక్తత నెలకొంది. కోవూరు పట్టణంలోని షుగర్ ఫ్యాక్టరీ వద్ద పోలీసులు కాల్పులు జరిపిన ఘటన శనివారం తెల్లవారుజామున జరిగింది.

కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డులో పెంచలయ్య అనే వ్యక్తిని శుక్రవారం రాత్రి దుండగులు హత్య చేశారు. ఈ కేసులో పాల్గొన్న నిందితులు షుగర్ ఫ్యాక్టరీ పరిసరాల్లో దాక్కున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. నిందితులను పట్టుకునే ప్రయత్నంలో వారు కత్తులతో పోలీసులు మీద దాడి చేయడంతో, ఆత్మరక్షణ కోసం పోలీసులు కాల్పులు జరిపినట్లు అధికారులు తెలిపారు. ఈ కాల్పుల్లో జేమ్స్ అనే నిందితుడికి మోకాలికి గాయం కాగా, ఒక పోలీస్ కానిస్టేబుల్ స్వల్పంగా గాయపడ్డారు.ఇద్దరినీ నెల్లూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఘటనపై కేసు నమోదు చేసి, మిగిలిన నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## కీలక ఆపరేషనల్ సామర్థ్యాలు

న్యూఢిల్లీ, నవంబర్ 29 ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత సైనిక శక్తి ప్రపంచానికి తెలిసింది. మన బ్రహ్మోస్, రఫేల్ యుద్ధ విమానాల పనితీరు చూసి అంతా షాక్ అయ్యారు. ఇక మన సుదర్శన చక్రం ఎస్ 400 పనితీరు అయితే అద్భుతం. ప్రస్తుత భౌగోలిక, రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో భారత్ స్వదేశీ పరిజ్ఞానంతో ఆయుధాలు తయారు చేస్తోంది. ఈ క్రమంలో హైదరాబాద్‌కు చెందిన ఇంద్రజాల్ డ్రోన్ డిఫెన్స్ కంపెనీ, భారత సరిహద్దు భద్రతకు బలం చేకూర్చేందుకు ఇంద్రజాల్ రేంజర్ అనే పూర్తిగా కదిలే యాంటీ?డ్రోన్ ప్యాట్రోల్ వాహనాన్ని తయారు చేసింది. ఇది స్థిరంగా ఉన్నప్పుడు మాత్రమే పనిచేసే సంప్రదాయ వ్యవస్థలకు భిన్నంగా, కదలుతూ డ్రోన్‌లను గుర్తించి, ట్రాక్ చేసి, ధ్వంసం చేస్తుంది.అల్?టెరైన్ 4చీ4 టోయోటా హైలక్స్ ప్లాట్‌ఫాం మీద నిర్మించబడిన ఈ వాహనం, 10 కి.మీ. వరకు డ్రోన్‌లను గుర్తించగలదు. 2 కి.మీ. హార్డ్ కిల్ రేంజ్, 3 కి.మీ. సాఫ్ట్ కిల్ రేంజ్ కలిగి ఉంది. స్కైఓఎస్ ఏఐ కమాండ్ సెంటర్ ద్వారా జీఎన్‌ఎస్‌ఎస్ స్పూఫింగ్, ఆర్‌ఎఫ్ జామింగ్, సైబర్ టేకోవర్, స్ప్రింగ్?లోడెడ్ కిల్ స్విచ్‌లతో కూడా సమతుల్యం చేస్తుంది. దీని స్వయంచాలక అంచనా వ్యవస్థ బెడెన్ దాడులను కూడా సమర్థవంతంగా ఎదుర్కొంటుంది.ఇటీవల పాకిస్తాన్ నుంచి డ్రోన్‌ల ద్వారా ఆయుధాలు, మాదక ద్రవ్యాలు అంతర్గతంగా చేర్చిన సంఘటనలు ఈ వాహన అవసరాన్ని స్పష్టం చేశాయి. సంస్థ సీఈవో కిరణ్ రాజు ప్రకారం, ప్రతి డ్రోన్ ధ్వంసం దేశ రక్షణకు బలాన్ని పెంచుతుంది. ఇది ఆధారాలు, కాన్వాయ్‌లు, నగరాల్లో కూడా ప్రవేశపొంది జాతీయ భద్రతను మెరుగుపరుస్తుంది.మొత్తంగా మన సైనికుల అమ్ములపొదిలోకి మరో కొత్త ఆయుధం, రక్షణ వ్యవస్థ చేరబోతోంది. దీంతో సరిహద్దు దాటి వచ్చే డ్రోన్లు గాల్లోనే పేలిపోతాయని సంస్థ వెల్లడించింది.

## ఇనుపాముల గ్రామంలో చైన్ స్నాచింగ్

నల్లగొండ జిల్లా కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామ శివారులో శుక్రవారం రాత్రి సమయంలో ఎస్.ఎస్.రెడ్డి ఫంక్షన్ హాల్ వద్ద చైన్స్ స్నాచర్ హల్ చల్ చేశాడు. ఉప్పుల వెంకటరమణ అనే మహిళ ను అడ్డగించి, బెదిరించి, చెవి దిద్దులు, పుస్తెలతాడు సహా మూడు తులాల బంగారం ఎత్తుకెళ్లాడు. బాధిత మహిళ కేకలు వేయడంతో, స్థానికులు దొంగను పట్టుకోవడానికి ప్రయత్నించారు. చీకట్లోకి తప్పించుకొని పారిపోయిన దొంగ కోసం పోలీసులు గాలించారు.

# చివరి దశకు నక్సల్స్ ఉద్యమం

హైదరాబాద్, నవంబర్ 29 : అన్నలు.. అలియాస్.. నక్సలైట్లు.. అలియాస్ మావోయిస్టులు.. పేరు ఏదైనా.. పిలిచేది ఎలా అయినా.. వారి పంథా మాత్రం ఒక్కటే. పాలకుల వ్యతిరేక ఉద్యమం.. రాజ్యాంగ వ్యతిరేక ఉద్యమం. దళిత, బహుజన, పీడిత వర్గాల కోసమే పోరాడుతాన్నామంటున్న మావోయిస్టులు.. దళితుడు డాక్టర్ బీఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని వ్యతిరేకిస్తున్నారు. దాదాపు ఐదు దశాబ్దాలు దేశంలో అజ్ఞాతంలో ఉంటూ ప్రభుత్వాలకు సమాంతర పాలన సాగించే ప్రయత్నం చేశారు. అడ్డు చెప్పిన వారిని అంతం చేశారు. పేదల పక్షాన నిలిచినా.. ఇన్‌ఫార్మర్ల పేరుతో పేద గిరిజనులను చంపేశారు. పోలీసులను పొట్టన పెట్టుకున్నారు. మన శత్రు దేశాలతో చేతులు కలిపి ఆయుధాలు పొందుతున్నారు. అయితే ఇప్పుడు పెరిగిన సాంకేతికత మావోయిస్టుల మనుగడను ప్రశ్నార్థకం చేస్తోంది. రాజ్యాంగేతర శక్తుల ఏరివేతే లక్ష్యంగా కేంద్రం ఆపరేషన్ కగార్ చేపట్టింది. 2026 మార్చి నాటికి మావోయిస్టు రహిత దేశంగా ఈ ఆపరేషన్ కొనసాగిస్తోంది. ఈ ఆపరేషన్‌లో భాగంగా వందల మంది మావోయిస్టులు హతమయ్యారు. వందల మంది భయంతో లొంగుబాట పడుతున్నారు.ఇన్నాళ్లూ ఎర్రజెండాయే మా ఊపిరి అని ఉద్యమం సాగించిన మావోయిస్టులు ఆపరేషన్ కగార్ దెబ్బకు తెల్ల జెండా పట్టుకుని శాంతి మంత్రం జపిస్తున్నారు. తాజాగా మావోయిస్టు కీలక నేత అనంతర్ పేరుతో ఒక ప్రకటన వచ్చింది. 2026 జనవరి 1 నుంచి ఆయుధాలను వదిలించి సాయుధ పోరాటాన్ని పూర్తిగా నిలిపివేయనున్నట్లు వెల్లడించారు. ప్రతీ మావోయిస్టు ఒకేసారి లొంగిపోయే ఈ నిర్ణయం, గతంలో మల్లోజుల, ఆశన్న వంటి అగ్రనేతల లొంగుబాటు, హిడ్మా ఎన్‌కౌంటర్లతో పార్టీ బలహీనమయ్యింది అనే వాస్తవాలను ప్రతిబింబిస్తోంది.ఒకప్పుడు మావోయిస్టులకు ప్రజలు అండగా నిలిచేవారు. కానీ ఇప్పుడు మద్దతు దాదాపుగా లేదు. ఇక వరుస ఎన్‌కౌంటర్లతో పార్టీ బలహీనపడింది. సిద్ధాంతాలు కనుమరుగయ్యాయి. కేంద్రం కూడా లొంగిపోవాలని పదే పదే పిలుపునిస్తోంది. మావోయిస్టు ఉద్యమ నాయకుల అనుమతితో పునరావాసం, సమాజంలోతో కలసే దిశలోకి అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.ఈ నిర్ణయం భారతీయ దేశంలో దీర్ఘకాలంగా కొనసాగిన మావోయిస్టు యుద్ధానికి ఒక మలుపుగా భావించవచ్చు. ప్రాంతీయ రాజకీయాలు, సైనిక చర్యల మధ్య పాదదండనలు, ఆర్థిక, సామాజిక ఒత్తిళ్ల కారణంగా ఈ ఉద్యమం స్వచ్ఛందంగా తేలికపడి ఉండవచ్చు. జనజీవనంలో మిళితమవుతూ సామాజిక సహకారంతో మావోయిస్టుల అంతరిక్షంలో సమాధి వస్తుందని దీన్ని విశ్లేషకులు భావిస్తున్నారు.మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్ గఢ్ ప్రభుత్వం లొంగిపోయేవారి పునరాలోచనలు, పునరావాసంపై ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని మావోయిస్టులు సూచించారు. ఇది సుస్థిర శాంతి ఏర్పడటానికి ప్రాధాన్యత కలిగిన అంశం. మొత్తంగా చాలా ఆపరేషన్లు, అగ్రనేతుల వదిలిపోవడం మావోయిస్టు ఉద్యమ నిర్ధారణలో సమాధి మార్గం మొదలవుతున్నట్లు తెలుస్తోంది.

# ఎర్రమల లో ఛత్తీస్ ఘడ్ పోలీసుల గాలింపులు

నంద్యాల కొలిమిగుండ్ల (మం) ఎర్రమల కొండ ప్రాంతం లో మావోయిస్టులు సంచరిస్తూన్నరని వార్తలు కలకలం రేపాయి. నేల బిళనీ, ఓబులేసు కోన, ఎర్రకోన ప్రాంతాల్లో చత్తీస్ ఘడ్ ప్రత్యేక పోలీసు బృందాలు గాలింపులు చేపట్టాయి. ఇక్కడి పలు సిమెంట్ పరిశ్రమల్లో ఒరిస్సా ఛత్తీస్గడ్, జార్ఖండ్, బీహార్ కార్మికులు పని చేస్తున్నారు. కొలిమిగుండ్ల ప్రాంతాన్ని మావోయిస్టులు షెల్టర్ జోన్ గా భావించి ఉండ వచ్చుననే అనుమానం తో పోలీసులు గాలిస్తున్నారు. సుమారు 20 మందికి పైగా రెండు ప్రతేక వాహనాల్లో ఛత్తీస్గఢ్ పోలీసులు బృందాలు వచ్చాయి.
గతంలో బెలుం పరిసర ప్రాంతాల్లో జనశక్తి నక్సల్స్ , పోలీసుల మధ్య జరిగిన కాల్పులు సంచలం రేకెత్తించాయి. తాజాగా చత్తీస్ ఘడ్ పోలీసులు గాలింపులు స్థానికం గా చర్చనీయాంశం అయ్యాయి.

# గుండెపోటుతో బస్సు డ్రైవర్ మృతి



సంగారెడ్డి జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని అందూరు గ్రామంలో గుండెపోటుతో బస్సు డ్రైవర్ మృతి చెందాడు. సంగారెడ్డి పట్టణానికి చెందిన ఎస్వీ జూనియర్ కాలేజ్ బస్సు డ్రైవర్ కృష్ణ (58) బస్సు నడుపుతున్న సమయంలో గుండెపోటు రావడంతో బస్సును స్తంభానికి ఢీ కొట్టి, స్టీరింగ్ పైనే మృతి చెందాడు. అదృష్టవశాత్తూ బస్సులో ఉన్న ఎనిమిది మంది విద్యార్థులకు ప్రమాదం తప్పింది. జిన్నారం పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కరెంట్ కోతతో ప్రజల కష్టాలు

జగిత్యాల అర్బన్ తహసీల్దార్ కార్యాలయం విద్యుత్ అంతరాయంతో చీకట్లో మునిగిపోయింది. ఫోన్ టార్చిలైట్లతో సిబ్బంది ఫైళ్ల పరిశీలన చేస్తున్నారు. గంటకు పైగా కరెంట్ నిలిచిపోవడంతో సేవలు పూర్తిగా అస్తవ్యస్తంగా మారాయి. కంప్యూటర్లు ఆగిపోయాయి.
కౌంటర్లు చీకటిలో వుండిపోయాయి. సర్టిఫికెట్లు, రిజిస్ట్రేషన్ల కోసం వచ్చిన ప్రజలకు తీవ్ర ఇబ్బంది ఎదురయింది. పత్రాలు వెతుక్కోవడానికి ప్రజలు కూడా మొబైల్ టార్చిలైట్లే ఆధారమయ్యాయి. రోజూ వందలాది మంది వచ్చే కీలక శాఖలో పవర్ బ్యాకప్ లేకపోవడంపై ఆగ్రహం వెల్లువెత్తింది. స్థానికులు విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం కోరుతున్నారు.

## వంజంగి మేఘాల కొండకు పర్యాటకుల తాకిడి

విశాఖపట్నం అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు సమీపంలోని వంజంగి మేఘాల కొండకు పర్యాటకులు పోటెత్తారు. మంచు దుప్పటి కప్పిన ట్లుగా ఉన్న ఈ ప్రాంతంలో కొండ మధ్య నుంచి ఉదయించే సూర్యు డిని చూసేందుకు పర్యాటకులు భారీగా తరలివచ్చారు. తెల్లవారు జామున మూడు గంటల నుంచే అటవీ ప్రాంతంలో నడుచుకుంటూ పైకి వచ్చారు. అయితే మేఘాల కొండలపైన వాతావరణాన్ని ఆస్వా దించిన తర్వాత ఆ కష్టాన్ని మరచి పోయామని చెబుతున్నారు. పాడే రు సమీపంలోని వంజంగి మేఘాల కొండ గత నాలుగేళ్లుగా విశేష ఆద రణ పొందుతోంది.

## వెయ్యి స్థంభాల ఆలయంలో కిషన్ రెడ్డి పూజలు

హనుమకొండ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెయ్యి స్థంబాల ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయానికి వచ్చిన కిషన్ రెడ్డికి ఆలయ అర్చకులు పూర్ణ కుంభం తో స్వాగతం పలికారు. కిషన్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రం ఆలయాలను అభివృద్ధి చేస్తోంది. జోగులాంబ, భద్రాచలం, ప్రసాద్ స్కీమ్ కింద అభివృద్ధి చేస్తోంది. కేంద్రం నూరు శాతం నిధులు మంజూరు చేయనుంది. రామప్ప కు యూనిస్కో గుర్తింపు... ప్రసాద్ స్కీమ్ కింద 70 కోట్లు ఇచ్చాం. వరంగల్ పోర్ట్, చార్మినార్, అభివృద్ధి చేస్తామని అన్నారు.

# భవానీ దీక్ష విరమణ

## ఈవో వి.కె. శీనా నాయక్ సమీక్ష



విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఆధ్వర్యంలో డిసెంబర్ 11 నుంచి 15వ తేదీ వరకు జరగనున్న భవానీ దీక్ష విరమణ మహోత్సవానికి పకడ్బందీ ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ ఏర్పాట్లపై ఆలయ కార్యనిర్వహణాధికారి (ఇ.ా) శ్రీ వి.కె. శీనా నాయక్ గారు ఆలయ ఉద్యోగులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి కార్యనిర్వాహక ఇంజనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ కమిషనర్-1, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు, సూపరింటెండెంట్లు, గుమస్తాలు మరియు ఇతర ఇంజనీరింగ్ సిబ్బంది హాజరయ్యారు.
భవానీ దీక్ష విరమణ కార్యక్రమాలు డిసెంబర్ 11, 2025 న ఉదయం 8 గంగలకు ప్రారంభమై, డిసెంబర్ 15, 2025 న ఉదయం 10-30 గంటలకు మహా పూర్ణాహుతితో ముగుస్తాయి. ఈ ఐదు రోజుల వ్యవధిలో దాదాపు 7 లక్షల మందికి పైగా భవానీ భక్తులు దీక్ష విరమణకు ఇంద్రకీలాద్రికి తరలివస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ సందర్భంగా అగ్నిప్రతిష్టాపన, శత చండీయాగం, గిరి ప్రదక్షిణలు వంటి ప్రధాన క్రతువులు జరుగుతాయి. భక్తులకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక క్యూ లైన్లు, వేచి ఉండే హాళ్లు, పార్కింగ్ స్థలాలు, ప్రసాదం, అన్నదానం పంపిణీ కౌంటర్లు ఏర్పాటు చేయాలని అయన ఆదేశించారు.: భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు మరియు బందోబస్తు ప్రణాళికలు రూపొందించాలి. భవానీ దీక్షల విరమణ కారణంగా డిసెంబర్ 11 నుండి 16 వరకు అన్ని ఆర్జిత సేవలను తాత్కాలికంగా రద్దు చేసి, ఏకాంతంగా నిర్వహిస్తారు.
భవానీ మండల దీక్షలు నవంబర్ 1 నుండి 5 వరకు, అర్ధ మండల దీక్షలు నవంబర్ 21 నుండి 25 వరకు జరిగాయి. డిసెంబర్ 4వ తేదీన కలశజ్యోతి మహోత్సవం నిర్వహించబడుతుంది. భవానీ దీక్ష విరమణలో భాగంగా మూడు హోమగుండాలు ఏర్పాటు చేస్తారని అయన వెల్లడించారు.

# సంపదను ఇతరులకు పంచినప్పుడే ఆనందం

## మాజీ ఉపరాష్ట్రపతి వెంక య్యనాయుడు...



హైదరాబాద్: సంపదను పెంచుకొని ఇతరులకు పంచినప్పుడే ఆనందం దక్కుతుం దని మాజీ ఉపరాష్ట్రపతి వెంక య్యనాయుడు అన్నారు. శిల్పారామంలో సుచిరిం డియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంకల్పివన్ కార్యక్రమాన్ని జాదవ్క పురస్కారం అందజేస్తున్న ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన వెంకయ్యనాయుడు మాట్లాడుతూ... ప్రకృతిలోని చెట్లు, నదులు, మూగజీవాలు మనకు ఎన్నో ఇస్తున్నాయి. ఇదే తరహాలో మానవశరీరం కూడా ఇతరులకు ఉప యోగపడాలన్నారు. అడవుల సంరక్షణకు పాటు పడుతూ 'ఫారెస్ట్ మ్యాన్ ఆఫ్ ఇండియా'గా పేరొందిన జాదవ్ పాయెంగ్ జీవితం స్ఫూర్తిదాకమన్నారు. జాదవ్ పాయెంగ్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణలో ప్రతిఒక్కరూ భాగ స్వాములు కావాలన్నారు. అనంతరం ఆయనకు వెంకయ్య నాయుడు చేతులమీదుగా 'సంకల్ప్ కిరణ్' పురస్కారాన్ని అందించి సత్కరించారు. తెలం గాణ వెదర్ మ్యాన్గా పేరొందిన బాలాజీ తరిణి, సామాజిక కార్యకర్త ఖ్వాజా మొయినుద్దీన్, విఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సి. ప్రవీణ్ కుమార్ యాదవ్, కంటెంట్ క్రియేటర్, వీడియో ఎడిటర్ పి.చంద్రశే ఖర్లకు సంకల్పసంజీవని పురస్కారాలను అంద జేసి సన్మానించారు. సుచిరిండియా ఫౌండేషన్ అధినేత లయన్ డా. వై. కిరణ్ పాల్గొన్నారు.

# జీహెచ్ఎంసి పురోగతిలో మీ సేవలు మరువలేనివి

## : అదనపు కమిషనర్ కే వేణుగోపాల్










**ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్, నవంబర్ 29, 2025: జీహెచ్ఎంసి పురోగతిలో పదవీ విరమణ పొందిన ఉద్యోగుల సేవలు మరువలేనివనీ అదనపు కమిషనర్ కే వేణుగోపాల్ అన్నారు.
శనివారం సాయంత్రం GHMC హెడ్ ఆఫీస్ లో పదవీ విరమణ పొందిన వివిధ స్థాయిలోని 11 మంది అధికారులు, ఉద్యోగులను అదనపు కమిషనర్ కే వేణుగోపాల్‌శాలువా , పూల దండలతో సత్కరించారు. గిఫ్ట్ లను బహుకరించారు. ఉద్యోగులకు విరమణ ఆర్థిక ప్రయోజనాల ప్రొసీడింగ్ కాపీలు అందజేసి అభినందనలు తెలియజేశారు.

# డిసెంబర్ 1 నుంచి సీఎం జిల్లాల పర్యటన



హైదరాబాద్ సీఎం రేవంత్ రెడ్డి డిసెంబర్ 1 నుంచి 9 వరకు జిల్లాల్లో పర్యటించనున్నారు. అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సీఎం ఈ పర్యటనలు చేయనున్నారు. పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ విడుదలవడంతో సీఎం పర్యటన పట్టణ ప్రాంతాలకే పరిమితం అవుతుందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. డిసెంబర్ 1 నుంచి మహబూబ్ నగర్ జిల్లా మక్తల్, 2న ఖమ్మం జిల్లా కొత్తగూడెంలో సీఎం పర్య టించనున్నారు.

# కారు ఢీకొని మునిసిపల్ కార్మికుడు మృతి

కూకట్ పల్లి కూకట్పల్లిలో రోడ్డు ప్రమాదం లో చెట్లకు నీళ్ళు పోస్తున్న మున్సిపల్ కార్మికుడు మృతి చెందాడు. కూకట్పల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో ఉదయం చెట్లకు నీళ్లు పోస్తున్న మున్సిపల్ కార్మికుడిని కారు అతి వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కార్మికుడు అక్కడికక్కడే మృతి చెందాడు. కారు డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్లు స్థానికులు తెలిపారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## ఆదిభిక్షువు వాడినేదికోరేదీ..

## బూడిదిచ్చే వాడినేది అడిగేదీ

## -నేడు సినిగేయ రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి వర్ధంతి



సిరివెన్నెల సినిమాలోని ఆదిభిక్షువు వాడినేదికోరేదీ..బూడిదిచ్చే వాడినేది అడిగేదీ,విధాత తలపున ప్రభవించినది, చందమామ రావే, ఈ గాలీ ఈ నేలా ఇలా ప్రతిపాట అద్భుత సాహితీ గుబాళింపులతో సాహితీ ప్రియుల మనసు దోచుకున్నాడు సీతారామశాస్త్రి. ప్రఖ్యాత దర్శకుడు విశ్వనాథ్ అవకాశం కల్పించడంతో సిరివెన్నెల సినిమాలో పాటలన్నీ రాశారు. సిరివెన్నెల చిత్రం సూపర్ హిట్ కావడంతో సిరివెన్నెల సీతారామశాస్త్రిగా ప్రసిద్ధి గాంచారు.

సిరివెన్నెల పూర్తి పేరు చేంబోలు సీతారామశాస్త్రి. విశాఖ జిల్లా అనకాపల్లిలో1955 మే 20న జన్మించారు . ఆయన తల్లిదండ్రులు డాక్టర్ సి.వి.యోగి, తల్లి సుబ్బలక్ష్మి. కాకినాడలో ఇంటర్మీడియెట్ వరకూ చదువుకున్నా ఆయన , ఆంధ్ర విశ్వ కళాపరిషత్తులో బిఏ పూర్తి చేశారు. ఆయన కొంతకాలంపాటు టెలిఫోన్స్ శాఖలో పని చేశారు. సిరివెన్నెల సినిమాలోని అన్ని పాటలను ఆయనే రాశారు. ప్రతి పాట సూపర్ హిట్టయింది. స్వయంకృషి, రుద్రవీణ, స్వర్ణకమలం, శృతిలయలు, శివ, క్షణక్షణం, గాయం , గులాబీ, మనీ, శుభలగ్నం, నిన్నే పెళ్లాడతా, సింధూరం, దేవీపుత్రుడు, చంద్రలేఖ, నువ్వే కావాలి, నువ్వు నాకు నచ్చావు, శుభసంకల్పం, పట్టుదల..ఇలా అనేక సినిమాల్లో ఆయన రాసిన ప్రతిపాటా ఆణిముత్యమే. పండితులను పామరులను ఆకట్టుకున్న అద్భుత కవితామృత గుళికలే. కె. విశ్వనాథ్, వంశీ, క్రాంతికుమార్, బాలచందర్, జంధ్యాల, రాఘవేంద్రరావు, రామ్ గోపాల్‌వర్మ, సింగీతం శ్రీనివాసరావు, శివనాగేశ్వరరావు, కోదండరామిరెడ్డి, కృష్ణారెడ్డి, కృష్ణవంశీ, మణిరత్నం, వి.ఎన్ . ఆదిత్య, రాజమౌళి, పూరీ జగన్నాథ్, త్రివిక్రమ్ శ్రీనివాస్, శ్రీనువైట్ల, ఇంద్రగంటి ఇలా ఎంతో మంది దిగ్గజ దర్శకులనుంచి, కొత్త దర్శకులదాకా అందరూ ఆయన పాటల పరిమళాల్ని ప్రజలకు పంచారు.2019లో పద్మశ్రీ పురస్కారంతో కేంద్ర ప్రభుత్వం సత్కరించింది. ఇక ఉత్తమ గేయ రచయితగా ఆయన పొందిన పురస్కారాలకు లెక్క లేదు. మొదట్లో భరణి అనే కలం పేరుతో కథలు, కవిత్వ రచనలు చేసిన సీతారామశాస్త్రి సిరివెన్నెల సినిమా హిట్టుతో ఆ సినిమా పేరే ఇంటిపేరుగా మార్చుకున్నారు.ప్రముఖ తెలుగు, హిందీ చలనచిత్ర దర్శకుడు రామ్ గోపాల్ వర్మ దర్శకత్వంలో వచ్చిన గాయం తెలుగు సినిమాలో నిగ్గదీసి అడుగు ఈ సిగ్గు లేని జనాన్ని అని పాట పాడే ప్రభావశీలమయిన పాత్రలో తను వ్రాసి నటించారు.తను వ్రాసిన పాటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నంది పురస్కారం లభించటం విశేషం.సిరివెన్నెల సీతారామ శాస్త్రి అనారోగ్యంతో బాధపడుతూ సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ 2021 నవంబరు 30న మరణించాడు.

## రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు




వినుకొండ నియోజకవర్గం, నూజెండ్ల మండలం, తలార్లపల్లి గ్రామంలో 'రైతన్న మీకోసం' కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు శనివారం పాల్గొన్నారు. ఆయన స్వయంగా మిరప పొలంలోకి వెళ్లి, రైతన్నలతో కలిసి వారి కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మిరప సాగులో ఎదురవుతున్న సమస్యలు, ప్రస్తుత పంట పరిస్థితులు, ప్రభుత్వం నుండి ఆశిస్తున్న సహాయం తదితర అంశాలపై రైతులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై సానుకూలంగా స్పందించిన చీఫ్ విప్, వారి సమస్యలను త్వరలోనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారికి అండగా ఉంటామని ఈ సందర్భంగా జీవీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మాక్ అసెంబ్లీకి వెళ్లిన వెంకటాపురం జడ్పీ హైస్కూల్ విద్యార్థి రాజశేఖర్ కు ఘనంగా సన్మానం

ఆత్మకూరు : నవంబర్ 26న భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ ఒ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో మాక్ అసెంబ్లీ నిర్వహించారు. నంద్యాల జిల్లా, శ్రీశైలం నియోజకవర్గం, ఆత్మకూరు మండల పరిధిలోని, వెంకటాపురం జిల్లా ఉన్నత పాఠశాల విద్యార్థి భాషపోగుల.రాజశేఖర్, మాక్ అసెంబ్లీ ఎన్నికై, డిప్యూటీ స్పీకర్ గా రాణించారు.

ఈ కార్యక్రమం గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు జవహర్ నాయక్ ఆధ్వర్యంలో ఆత్మకూరు టౌన్ సిఐ- డి.రాము విద్యార్థి భాషపోగుల.రాజశేఖర్ కు ప్రజాసంఘాల నాయకులతో కలిసి శాలువాలు కప్పి, పూలమాలలు మెడలో వేసి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జ్ఞాపికను చేతికి అందించి, ఘనంగా సన్మానం చేయడం జరిగింది.

ఈ సందర్భంగా ఆత్మకూరు అర్బన్ సిఐ-డి. రాము మాట్లాడుతూ ఉన్నతమైన చదువులు చదువుకొని భవిష్యత్తులో ఉన్నతమైన శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. చదువు పేదరికం నిర్మూలన చేస్తుందని అన్నారు. చదువు సమాజంలో మంచి గౌరవాన్ని హోదాను ఇస్తుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామ్ బాలాజీ నాయక్, మురళి నాయక్, హనుమంతు నాయక్, కృష్ణయ్య, ఈశ్వర్ నాయక్, వి.పుల్లయ్య, బి.వి.రమణ, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అభ్యుదయ కవితా పితామహుడు గురజాడ అప్పారావు

## -నేడు ఆయన వర్ధంతి



'ప్రాచీనత', 'ఆధునికత' సంధియుగంలో జన్మించాడు గురజాడ అప్పారావు.తన రచనల ద్వారా సాంఘిక పరివర్తనకు ప్రయత్నించిన మహాకవి గురజాడ. నేడు కవి శేఖరడి వర్ధంతి . విశాఖపట్నం జిల్లా ఎలమంచిలి తాలూకా రాయవరం గ్రామంలో 1862 సెప్టెంబర్ 21 అప్పారావు జన్మించాడు. తండ్రి వెంకట రామదాసు, తల్లి కౌసల్యమ్మ. 20 వ శతాబ్ది మొదటి దశకంలోనూ ఆయన చేసిన రచనలు ఈనాటికీ ప్రజల మన్ననలను పొందుతున్నాయి. ప్రజలందరికీ అర్ధమయ్యే జీవ భాషలో రచనలు చేసారు. వీరి కన్యాశుల్కము నాటకానికి సాహితీ లోకంలో ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. ఈ నాటకంలో ఆయన సృష్టించిన గిరీశం, మధురవాణి, రామప్ప పంతులు మొదలైన పాత్రలు ప్రఖ్యాతి పొందాయి. ఉపాధ్యాయుడిగానూ, డిప్యూటీ కలెక్టర్ ఆఫీసులో హెడ్‌క్లర్కుగానూ, విజయనగరం రాజు ఆస్థానంలోనూ, అధ్యాపకుడిగానూ పనిచేసిన గురజాడ- తొలుత ఆంగ్లంలో రాసినప్పటికీ, తర్వాత తెలుగులోకి మరలాడు. స్నేహితుడు గిడుగు రామ్మూర్తితో కలిసి వ్యావహారిక భాషోద్యమానికి నడుం బిగించాడు. విజయనగర కేంద్రంగా జరిగే 'కన్యాశుల్కము' నాటకంలో అక్కడి యాస భాషను ప్రవేశపెట్టాడు. పెద్ద కుటుంబాలనుంచి వచ్చినవారే నాయికానాయకులుగా సాహిత్యాన్ని ఆక్రమించుకుంటున్న కాలంలో వేశ్య మధురవాణిని నాయికను చేశాడు. వేశ్యావృత్తిని నిర్మూలించాలంటే, ముందుగా వేశ్యలను కూడా మనుషులుగా చూడటం అవసరమన్నాడు. గురజాడ. 20వ శతాబ్ది తొలినాళ్ళలో జరిగిన వ్యవహారిక భాషోద్యమంలో గురజాడ అప్పారావు తన సహాధ్యాయి గిడుగు రామమూర్తి పంతులుతో కలిసి పోరాటం జరిపారు. వారిద్దరూ కలిసి పత్రికల్లో, సభల్లో, మద్రాసు విశ్వవిద్యాలయంలో గ్రాంథిక భాషావాదులతో పోరాడారు. 1913లో అప్పారావు పదవీ విరమణ చేసారు. 53 సంవత్సరాల వయసులో 1915 నవంబర్ 30 న గురజాడ అప్పారావు మరణించారు.

## నేడు భారతదేశ 12వ ప్రధానమంత్రి ఇందర్ కుమార్ గుజ్రాల్ వర్ధంతి



ఇందర్ కుమార్ గుజ్రాల్ ఏప్రిల్ 1997 నుండి మార్చి 1998 వరకు భారతదేశానికి 12వ ప్రధానమంత్రిగా పనిచేశారు. అవిభాజిత పంజాబ్ లోని జీలం (ప్రస్తుతం పాకిస్తాన్లో ఉన్నది) లో ఒక గౌరవనీయమైన పంజాబీ ఖత్రీ కుటుంబములో 4 డిసెంబర్ 1919లో పుట్టిన గుజ్రాల్ స్వాతంత్ర్య పోరాటంలో చురుకుగా పాల్గొని, 1942లో క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో జైలుకు వెళ్ళాడు.భారత రాజకీయాలలో సంచలనాత్మక సమయమైన జూన్ 1975లో గుజ్రాల్ ఇందిరా గాంధీ మంత్రివర్గములో సమాచార మరియు ప్రసరణ శాఖా మంత్రిగా పనిచేశాడు. ఆ తరువాత, గుజ్రాల్ రష్యాలో భారతీయ రాయబారిగా నియమితుడయ్యాడు. 1980లో ఇందిరా గాంధీ తిరిగి అధికారము చేపట్టేసరికి, మాస్కోలో భారతీయ దౌత్యవేత్తగా గుజ్రాల్, 1979లో సోవియట్ సమాఖ్య యొక్క ఆఫ్ఘనిస్తాన్ దురాక్రమణను ఖండించేందుకు ఆమెను ఒప్పించాడు. అప్పటివరకు హంగేరీ మరియు చెకోస్లవేకియాలలో సోవియట్ యొక్క సైనికచర్యలను సమర్థించిన భారతదేశానికి ఇది మునుపటి దౌత్య వైఖరి కంటే భిన్నమైనది. దీని పర్యవసానముగానే ఇందిరాగాంధీ ఏకాంత సమావేశములో సోవియట్ నాయకుడైన లియొనిడ్ బ్రెజ్నేవ్‌కు ఆఫ్ఘానిస్తాన్ విషయంలో మాస్కో పొరపాటు చేసిందని తెలియజేసింది. దేశానికి 12వ ప్రధానిగా 1997 ఏప్రిల్ నుంచి 1998 మార్చి వరకు గుజ్రాల్ పనిచేశారు. ఎమర్జెన్సీ సమయంలో ఇందిరాగాంధీ ప్రభుత్వంలో సమాచార శాఖ మంత్రిగా పనిచేశారు. 1919 డిసెంబర్ 4న జన్మించిన ఇందర్ కుమార్ గుజ్రాల్ స్వాతంత్ర్య పోరాటంలో పాలుపంచుకున్నారు. 1942లో క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో జైలుకు వెళ్లారు. 1980లో కాంగ్రెస్ పార్టీని వీడారు. 1989లో జలంధర్ నుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు. వీపీ సింగ్ ప్రభుత్వంలో విదేశాంగ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. దేవెగౌడ తర్వాత యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వానికి నేతృత్వం వహించి ప్రధానిగా బాధ్యతలు నిర్వహించారు. గుజ్రాల్ సతీమణి షీలా గుజ్రాల్ పంజాబీ, హిందీ, ఆంగ్ల... తదితరభాషలో అనేక రచనలు చేశారు. 1975లో అత్యవసర పరిస్థితి విధించినప్పుడు గుజ్రాల్‌కేంద్ర సమాచార ప్రసారశాఖమంత్రిగా ఉన్నారు. అనంతరం కొంతకాలం సోవియట్‌యూనియన్‌లో భారత రాయబారిగా పదవీబాధ్యతలు నిర్వహించారు. అనంతరం కొంతకాలం సోవియట్‌యూనియన్‌లో భారత రాయబారిగా పదవీబాధ్యతలు నిర్వహించారు.వీపీసింగ్ నేతృత్వంలోని జనతాదళ్‌లో చేరిన పార్టీలో చురుకైన పాత్ర పోషించాడు. 1989లో వీపీ సింగ్ నేతృత్వంలో ఏర్పడిన నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వంలో విదేశాంగమంత్రిగా వ్యవహరించారు. 1996లో దేవెగౌడ సారథ్యంలో ఏర్పడిన యునైటెడ్ ఫ్రంట్ సర్కారులోనూ విదేశాంగమంత్రిగా పదవీబాధ్యతలు చేపట్టడం విశేషం. విదేశాంగమంత్రిగా ఉన్నప్పుడు గుజ్రాల్ సిద్దాంతం అనే నూతన సిద్దాంతాన్ని విదేశీవిధానంలో ప్రవేశపెట్టారు.భారత మాజీ ప్రధాని ఐకే గుజ్రాల్ 93 ఎండ్ల వయసులో వూపిరితిత్తుల సంబంధిత వ్యాధితో గుర్గావ్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ30 నవంబర్ 2012 న అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు.

## సీఎం ఆలోచనలకు అనుగుణంగానే హైదరాబాద్ లో ఆటోమేటెడ్ స్మార్ట్ మల్టీ లెవెల్ కార్ పార్కింగ్ ఫెసిలిటీ

### గ్రేటర్ హైదరాబాద్ లో ఇలాంటివి మరిన్ని నిర్మిస్తాం

### ప్రారంభోత్సవ కార్యక్రమంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



హైదరాబాద్, నవంబర్ 29,2025:సీఎం ఆలోచనలకు అనుగుణంగానే గ్రోయింగ్, హ్యాపెనింగ్ సిటీ హైదరాబాద్ లోనీ అత్యంత రద్దీగల కేబిఆర్ పార్క్ వద్ద ఆటోమేటెడ్ స్మార్ట్ కార్ పార్కింగ్ సౌకర్యం ను ఏర్పాటు చేశామని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు.

శనివారం సాయంత్రం

కేబిఆర్ పార్క్ వద్ద జీహెచ్ఎంసీ,నవ నిర్మాణ్ అసోసియేట్స్ సంయుక్త అధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆటోమేటెడ్ స్మార్ట్ కారు పార్కింగ్ ను మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి , అదనపు కమిషనర్ అనురాగ్ జయంతి, స్థానిక కార్పొరేటర్ వెంకటేష్ లతో కలిసి ప్రారంభించారు.

మేయర్ వాహనంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి,ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి లు కూర్చుని ఆటోమేటెడ్ స్మార్ట్ రోటరీ కార్ పార్కింగ్ లో పార్క్ చేసే విధానం , పనితీరును స్వయంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ....

ప్రపంచంలోనే అత్యధిక వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా హైదరాబాద్ కు పేరుందన్నారు.

ఈ మహానగరం సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి అనేకకార్యక్రమాలను చేపడుతున్నారని మేయర్ కొనియాడారు.

వారి ఆలోచనలకు అనుగుణంగానే జీహెచ్ఎంసీ అధునాతన మల్టీ లెవెల్ స్మార్ట్ కారు పార్కింగ్ వ్యవస్థకు అనుమతి ఇచ్చామన్నారు.

జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ అమోదం తెలిపిన 6 నెలల స్వల్ప కాలంలోనే నవ నిర్మాణ్ అసోసియేట్స్ అధునాతన మల్టీలెవెల్ పార్కింగ్ వ్యవస్థను అందుబాటులోకి తేవడం సంతోషంగా ఉందన్నారు.

రానున్న రోజుల్లో హైదరాబాద్ లోని పర్యాటక ప్రదేశాలు, షాపింగ్ కాంప్లెక్స్ లు తదితర రద్దీ గల ప్రదేశాలలో ఇలాంటివి మరిన్ని ఆటోమేటెడ్ స్మార్ట్ రోటరీ కార్ పార్కింగ్ లు %ల్రూ% మోడల్ లో నిర్మిస్తామని చెప్పారు.

తక్కువ స్థలంలో ఎక్కువ కారులు నిలిపేలా నిర్మించే మల్టీ లెవెల్ స్మార్ట్ కార్ పార్కింగ్ తో నగరంలో వాహన దారులకు , పాదచారులకు ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. పార్కింగ్ కష్టాలు, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయన్నారు.

ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ....

నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు, పార్కింగ్ కష్టాలు దూరం చేసేందుకు సీఎం ఆలోచనల మేరకు

జీహెచ్ఎంసీ సౌజన్యంతో నిర్మించిన ఆటోమేటెడ్ స్మార్ట్ కార్ పార్కింగ్ లు మరిన్ని రావల్సి ఉందన్నారు.

డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ...జీహెచ్ఎంసీ సౌజన్యంతో నిర్మించిన

ఆటోమేటెడ్ స్మార్ట్ కార్ పార్కింగ్ లతో వాహనదారుల పార్కింగ్ కష్టాలు తీరతాయని చెప్పారు.

# దశ దిశ మార్చిన దీక్షా దివస్..

**తెలంగాణ ఉద్యమం నాటి జ్ఞాపకాలు..**
**ఘనంగా దీక్ష దివాస్ కార్యక్రమం**
**పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు వ్యాల్ల హరిష్ రెడ్డి.**



గోదావరిఖని: ఈరోజు ప్రధాన చౌరస్తాలో నవంబర్ 29 దీక్ష దివాస్ కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ నాయకులు వ్యాల్ల హరిష్ రెడ్డి వారి చేతుల మీదుగా తెలంగాణ అమరవీరుల స్థూపానికి పూలతో ఘన నివాళి అర్పించడం జరిగింది. అనంతరం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. అనంతరం వ్యాల్ల హరిష్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ ఉద్యమచరిత వేల పుటల బృహత్ గ్రంథం. ఉద్యమ పథంలో కీలక పరిణామాలు, మరుపురాని సందర్భాలు కోకొల్లలు. కానీ రాష్ట్రసాధన ఉద్యమాన్ని మలుపుతిప్పి, గెలుపు వైపు నడిపించిన అరుదైన ఘట్టం.. దీక్షా దివస్! అది కేసీఆర్ సంకల్ప బలానికి, దీక్షాదక్షతకు సాక్ష్యం! అది అరవై ఏండ్ల పోరాటానికి క్లైమాక్స్ ఎపిసోడ్ ఆ 11 రోజులు.. తెలంగాణ నలుదిశలను ఏకం చేసింది. 'ప్రత్యేక రాష్ట్రం వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో!' 'కేసీఆర్ శవయాత్రో.. తెలంగాణ జైత్రయాత్రో!' అని గర్జించేంత ధైర్యం, తన ఉద్యమంపై నమ్మకం ఏ నాయకుడికి ఉంటుంది? ఒక్క కేసీఆర్‌కు తప్ప. అందుకే రాష్ట్ర సాధన కోసం రణగర్జన చేసి కేసీఆర్ చేపట్టిన ఆమరణ దీక్ష. గల్లీ గల్లీనీ కదలించింది. ఢిల్లీని వణికించింది! 2009 నవంబర్ 29... వలస పాలనపై అంతిమ సమరానికి సన్నద్ధమైన తెలంగాణం..పోరు గడ్డపై నిలబడి తెలంగాణ తరఫున కేసీఆర్ చేసిన ఆమ 'రణం'..ఒక్క పిలుపుతో కేసీఆర్ వెంట నడిచిన తెలంగాణ జన సైన్యం..ముక్కోటి తెలంగాణ బిడ్డల ఆకాంక్షలే ఆయన కవచం... పోరు భూమిలో మరణానికి ఎదురు వెళ్లిన కేసీఆర్ మొండి ధైర్యం....అకుంఠిత దీక్షను చూసి ఆసేతుహిమాచలం ఆశ్చర్య పోయిన వైనం....తెలంగాణ ప్రకటన రూపంలో కేసీఆర్ సాధించిన అద్భుత విజయం....తెలంగాణ స్వ రాష్ట్ర పోరాటానికి సగర్వంగా జై కొడుతూ..కేసీఆర్ అద్భుత పోరాటాన్ని స్మరించుకుంటూ....దీక్షా దివస్‌ను జరుపుకుందాం..అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ కార్పొరేటర్ ఐత శివ కుమార్,రమణ రెడ్డి,రవి నాయక్, బక్కి కిషన్, మెరుగు చంద్రమొగిలి,జాహిద్ పాషా,కృష్ణ స్వామి, అనుముల కళావతి, పరుశ స్వాతి,రామస్వామి, అల్లి గణేష్, బోట్ల పోషం,బూరుగు వంశీక్రిష్ణ,అత్తరుదిన్, బోట్ల పోషం,ఉదయ్, శ్రీనివాస్ రావు,సిగిరి రాము,నడిపల్లి సాయి,షరీఫ్,తిరుమల్,గొర్రె శంకర్, గొర్రె నర్సింగ్,కొండ సురేష్,అనిల్,పోయిల రవి,శ్యామ్, ప్రవీణ్, యుగేందర్, తదితరులు పాల్గొన్నారు.

# దీక్షా దివస్ చారిత్రాత్మక రోజు

**-తెలంగాణ అంకురార్పణకు బీజం**
**-కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ సాధించుకున్నం**
**-మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



మంథని ఆనాడు ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మొదలుపెట్టిన దీక్షాదివస్ చారిత్రాత్మకంగా నిలిచిపోతుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శనివారం దీక్షాదివస్ సందర్భంగా మంథని పట్టణంలోని ప్రభుత్వ సామాజిక వైద్యశాలలోని రోగులకు బీఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో పాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ అంకురార్పణ, ఆవిర్భావానికి, అభివృద్ధికి దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా నిలువడానికి దీక్షాదివస్ కారణమని, ఆనాడే బీజం పడిందన్నారు. దీక్షాదివస్‌తోనే రాష్ట్రంలోని ఉద్యమకారులు, సబ్బండవర్గాలు ఒక్కటై ముందుకు సాగామని, కేసీఆర్ దీక్షతోనే తెలంగాణ సాధించుకున్నామని ఆయన తెలిపారు. ఆనాడు తెలంగాణాను వ్యతిరేకించినోళ్లు ఈనాడు తెలంగాణ రాష్ట్రంలో గొప్ప పదవులు అనుభవిస్తున్నారని, అందుకు కారణం తెలంగాణ సృష్టికర్త, తెలంగాణ గాంధీగా ఉన్న కేసీఆర్ కారణమని చెప్పచ్చున్నారు. తెలంగాణ లేకపోతే ఈనాడు రాష్ట్రంలో కాంగ్రెస్ అనేది ఉండేది కాదనే విషయాన్ని గుర్తించాలన్నారు. ప్రతి ఏటా దీక్షా దివస్‌ను ఘనంగా జరుపుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఏగోళపు శంకర్ గౌడ్, ఆరెపల్లి కుమార్, తగరం శంకర్ లాల్, కాయితి సమ్మయ్య, పుప్పాల తిరుపతి, గొబ్బూరి వంశీ, పిల్లి సత్యం, ఆసిఫ్ ఖాన్, ఇర్ఫాన్, జావేద్, మబ్బు నాగరాజు, బండారి శ్రీకాంత్, నరేంద్ర చారి లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన వనపర్తి జిల్లా బి ఆర్ ఎస్ యు నాయకులు విద్యార్థులు.




వనపర్తి. దీక్షా దివాస్ నవంబర్ 29 సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలో మాజీ వ్యవసాయ శాఖ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నివాసంలో ఃఖీూఎ వనపర్తి జిల్లా అధ్యక్షులు హేమంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో విద్యార్థులు, విద్యార్థి నాయకులచే కేసీఆర్ గారి చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఃఖీూఎ జిల్లా అధ్యక్షుడు హేమంత్ ముదిరాజ్ మాట్లాడుతూ 16 ఏళ్ల క్రితం కేసీఆర్ మలిదశ ఉద్యమాన్ని ఉధృతం చేసి దీక్ష పూనిన రోజుకు గుర్తుగా ఈ దీక్షా దివాస్ ను ప్రతి ఏటా నవంబర్ 29 తారీకు రోజున నిర్వహించడం జరుగుతుంది అని, అలాగే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కేసీఆర్ నాయకత్వంలో పని చేస్తామని తెలిపారుఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఃఖీూఎ రాష్ట్ర కార్యదర్శి అవిశెట్టి భాగ్యరాజ్ మాట్లాడుతూ కేసీఆర్ పదహారేళ్ల కిందట ఇదే రోజు దీక్ష పూని, యావత్ తెలంగాణ లోకాన్ని జాగృతం చేసి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి తెలంగాణ ప్రత్యేక రాష్టం ను సాధించారనీ తెలిపారు.వనపర్తి బిఆర్ఎస్ సోషల్ మీడియా సోషల్ మీడియా అధ్యక్షులు మాధవరావుపల్లె సునీల్ వాల్మీకి మాట్లాడుతూ.నవంబర్ 29 దీక్ష దివస్ సందర్భంగా 2009 లో అప్పటి సమైక్య పాలనలో కుట్రలను కుతంత్రాలను తలపెట్టిన వాటిని డీకొట్టి కెసిఆర్ 11రోజుల దీక్ష ఫలితం తెలంగాణ రాష్ట్రం.కావున ఎంతోమంది ఉద్యమకారులు అమరవీరులకు స్ఫూర్తిదయాకం కెసిఆర్ తలపెట్టిన దీక్ష, అలాగే కెసిఆర్ పది ఏండ్ల పాలనలో జరిగిన అభివృద్ధి పనులే మన అందరికి ఆదర్శం అని చెప్పడం జరిగింది.ఈ సందర్భంగా కార్యక్రమంలో విద్యార్థులతో పాటు మంద రాము, చిట్యాల రాము, ప్రేమ్ కుమార్.వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, ప్రేమ్ నాథ్ రెడ్డి, కంచె రవి, నాగన్న యాదవ్, చంద్రశేఖర్, రామకృష్ణ, తోట శ్రీను సిరివాటి శంకర్, అలీం ఎండీ, ఎండీ నావాజ్, శివ గౌడ్, కోమరి రాజు, అఖిల్ గౌడ్ మరియు ముఖ్యులు పాల్గొన్నారు

# తెలంగాణ ఉద్యమాన్ని మలుపు తిప్పిన దీక్షా దివస్: డాక్టర్ మెతుకు ఆనంద్



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 29(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:**వికారాబాద్ పట్టణం ఎన్నెపల్లిలోని బి ఆర్ ఎస్ భవన్ (జిల్లా బి ఆర్ ఎస్,పార్టీ కార్యాలయం)లో జరిగిన దీక్షా దివస్‌కార్యక్రమంలో పాల్గొన్న వికారాబాద్ జిల్లా బి ఆర్ఎస్,పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డిఈ సందర్భంగా డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ



తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో.

కేసీఆర్ శవయాత్రోతెలంగాణ జైత్రయాత్రో అని ప్రకటించిన కెసిఆర్,తరాల తెలంగాణ గోస తీర్చేందుకు గాను ఆమరణ నిరాహారదీక్షకు పూనుకుని తెలంగాణ రాష్ట్ర సాధన దశ, దిశను మార్చిన అపురూప ఘట్టమే దీక్షా దివస్ అని తెలిపారు.

స్వరాష్ట్ర పోరాటాన్ని మలుపు తిప్పి, తెలంగాణ నుదుటిరాతను మార్చిన దీక్షా దివస్ రాష్ట్ర ప్రజలకు ఎప్పటికి గుర్తుండిపోయే పండుగ రోజన్నారు.కేసీఅర్ చేసిన దీక్ష వల్లే తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది, ఆయన పాలనలో దేశంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారుదీక్షా దివస్ సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. తెలంగాణ తల్లిలిచిత్రపటానికి పూలతో వందనం చేసి, తెలంగాణ అమర వీరుల స్థూపం(చిత్రపటానికి) పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాటి ప్రత్యేక పోరాట జ్ఞాపకాలను 'దీక్షా దివస్' వేదికగా మరోసారి నెమరేసుకుని తెలంగాణ ఉద్యమ కారులను సన్మానించారు.ఈ సమావేశంలో బిసి కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్, రైతుబంధు జిల్లా మాజీ అధ్యక్షులు రామ్ రెడ్డి జెడ్పిమాజీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్ మరియు బిఆర్ ఎస్,పార్టీ పట్టణ మరియు మండల అధ్యక్షులు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## సిద్దిపేట లో బీఆర్ఎస్ ర్యాలీ
## పాల్గోన్న హరీష్ రావు

సిద్దిపేటలో దీక్షా దివస్ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రూరల్ పోలీస్ స్టేషన్ నుంచి జిల్లా పార్టీ కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీలో హరీష్ రావు, పార్టీ శ్రేణులు పాల్గోన్నారు. ర్యాలీ మార్గమధ్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి, ఆచార్య జయశంకర్ సార్ విగ్రహానికి ఘన నివాళులర్పించారు. తరువాత ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద దీక్షా దివస్ స్మారక పైలాన్ ను ఆవిష్కరించారు. రంగధంపల్లి చౌరస్తాలోని అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి.. జిల్లా పార్టీ కార్యాలయానికి హరీష్ రావు చేరుకున్నారు.

# ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా కేసీఆర్ దీక్ష దివాస్ వేడుకలు









**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 29 (ప్రజాబలం)** ఖమ్మం ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన దీక్ష దివాస్ వేడుకలో పాల్గొన్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, కందాల ఉపేందర్ రెడ్డి బానోతు చంద్రావతి లింగాల కమల్ రాజు తెలంగాణ ఉద్యమ చరిత్రలో నవంబర్ 29వ తేదీ కెసిఆర్ పూనుకున్న దీక్ష దివాస్ కార్యక్రమంతో కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో నినాదంతో కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి తెలంగాణను సాధించుకున్న మహత్తరమైన రోజుగా వర్ణించిన నేతలు కెసిఆర్ దీక్షను నీరుగార్చేందుకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కుట్రలను గుర్తుచేసిన తెలంగాణ ఉద్యమకారులు కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో నినాదంతో చావు నోట్ల వరకు వెళ్లి పోరాడిన కేసీఆర్ నవంబర్ 29 దీక్ష దివాస్ సంబంధించిన చిత్రాలను పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ చిత్ర ప్రదర్శనను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మధుసూదన్ ప్రారంభించారు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు ఇచ్చిన పిలుపుమేరకు నేడు ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ లో ఘనంగా దీక్ష దివాస్ వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా మొదట తెలంగాణ ఉద్యమకారుల స్తూపం వద్ద జిల్లా నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలభిషేకం నిర్వహించి, పార్టీ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన కేసీఆర్ భారీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు పార్టీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభ కార్యక్రమంలో ముఖ్య నేతలు మాట్లాడుతూ నాటి కెసిఆర్ ఉద్యమ చరిత్రను నవంబర్ 29 దీక్షా దివస్ చేపట్టిన విధానాలను నాడు కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ గారిపై బిఆర్ఎస్ పార్టీపై చేసిన కుట్రలను పార్టీ నేతలు తెలంగాణ ఉద్యమకారులు గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు, పార్టీ ముఖ్య నేతలు, పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# దీక్షా దివాస్ సందర్భంగా కాంగ్రెస్ పార్టీపై, కాంగ్రెస్ నాయకులపై కేటీఆర్ విమర్శలు



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** పీసీసీ కాంగ్రెస్ అధ్యక్షులు ఉద్యమ కాలంలో ఎక్కడున్నారో ఎవరికి తెలియదు. ఆయన కూడా ఈరోజు తెలంగాణ ఉద్యమం గురించి, కేసీఆర్ గారి దీక్ష గురించి అడ్డగోలుగా మాట్లాడుతున్నాడు. కేంద్రంలో, రాష్ట్రంలో అప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీనే స్వయంగా తెలంగాణ ఏర్పాటు ప్రకటన చేస్తూ కేసీఆర్ గారి ప్రాణం ముఖ్యమైందని దీక్ష విరమించాలని వేడుకున్న విషయాన్ని కాంగ్రెస్ నేతలకు గుర్తు చేస్తున్నానని కేటీఆర్ అన్నారు. తెలంగాణ బిడ్డల నెత్తురుతో కాంగ్రెస్ నేతల చేతులు తడిచాయన్నారు. తెలంగాణ కథలో ముమ్మాటికి కాంగ్రెస్ విలన్ అని, శాశ్వత శత్రువు తెలంగాణకు కాంగ్రెస్ పార్టీయే అని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ అనే మూడు అక్షరాలు లేకుంటే తెలంగాణ లేదు అన్నది సత్యం. తెలంగాణ ఏర్పాటు కోసం కేసీఆర్ చేసిన దీక్షను తక్కువ చేసి, అవమానకరంగా మాట్లాడుతున్న కాంగ్రెస్ నేతలు ఈ అంశాన్ని గుర్తుంచుకోవాలి.

హీరోలు మౌనంగా ఉంటే విలన్లు కూడా మేమే హీరోలని ఫోజులు కొడతారు. అందుకే ఉద్యమంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరూ ఆనాటి ఉద్యమ ఘట్టాలను, దీక్షా దివాస్ ప్రాధాన్యతను మరోసారి ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం ఉన్నది. తెలంగాణ ఏర్పాటు తర్వాత సోనియా గాంధీకి ధన్యవాదాలు చెప్పిన సంస్కారం మాది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిరి ఏనాడు తెలంగాణ బలిదేవత సోనియా గాంధీ అని మేము అనలేదు. మమ్మల్ని అవమానపరిస్తే ఊరుకుంటాం కానీ తెలంగాణను, తెలంగాణ ఉద్యమాన్ని అవమానపరిస్తే ఊరుకునేది లేదు. 60 సంవత్సరాల సుదీర్ఘ కాలంలో ప్రతిసారి తెలంగాణను ముంచింది కాంగ్రెస్ పార్టీనే. 1950 నుంచి 2025 వరకు తెలంగాణ తొలి శత్రువు, విలన్ కాంగ్రెస్ పార్టీనే. ఆనాటి నుంచి ఈనాటి దాకా తెలంగాణ ప్రజా ప్రతినిధులను పార్టీలో కలుపుకొని మోసం చేస్తున్నది కాంగ్రెస్ పార్టీనే. దమ్ముంటే చేర్చుకున్న పది మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి ఎన్నికలకు రావాలని కేటీఆర్ సవాల్ విసిరారు.

తెలంగాణ ప్రజలు ఉద్యమాల కోసం, ప్రజల కోసం నిలబడిన వీరులు. 60 ఏళ్ల పాటు బానిసలుగా ఉన్నది కాంగ్రెస్ పార్టీ నాయకులే. తల్లి తెలంగాణను తీసివేసి కాంగ్రెస్ బొమ్మను పెట్టుకున్నది కాంగ్రెస్ బానిసలే. సచివాలయం ముందున్న రాజీవ్ గాంధీ విగ్రహాన్ని తీసి తల్లి తెలంగాణ విగ్రహం బరాబర్ పెడతాము అని కేటీఆర్ ప్రకటించారు.

దీక్షా దివాస్ ప్రాధాన్యత పునరంకితం అవుదామని పిలుపు

ఈ దీక్షా దివాస్ సందర్భంగా తెలంగాణ ఉద్యమాన్ని, అమరవీరుల త్యాగాలను, ప్రజల పోరాటపటిమను గుర్తుచేసుకొని మరోసారి పునరంకితం కావాల్సిన అవసరం ఉన్నది. దీంతోపాటు కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు చేసిన ద్రోహాన్ని, అమరుల ప్రాణాలు తీసుకున్న తీరుని, తెలంగాణకు నిరంతరం చేస్తున్న ద్రోహాన్ని గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉన్నది.

ఈ సందర్భంగా కేటీఆర్ గారు సుదీర్ఘంగా తెలంగాణ ఉద్యమానికి సంబంధించిన కీలక ఘట్టం కేసీఆర్ దీక్షతో పాటు, తెలంగాణ ఉద్యమ చరిత్రను, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి ప్రస్థానానికి సంబంధించిన అనేక అంశాలను వివరించారు.

సాధారణంగా ప్రతి 30 సంవత్సరాలకు ఒకసారి తరం మారుతుందని, వారి ఆలోచన విధానం మారుతుందని అయితే ప్రతి తరం తన ఏడు తరాల కథను తెలుసుకోవాలన్న మాట కేటీఆర్ చెప్పారు. ఎన్నో యుగాలు దాటిన తర్వాత కూడా రామాయణ, మహాభారతంలోని హీరోలు ఎవరు, విలన్లు ఎవరు, పాండవులు ఎవరు, కౌరవులు ఎవరు, రాముడెవరు, రావణుడెవరో అన్ని రకాల అంశాలు ఇప్పటి తరానికి గుర్తున్నాయి అంటే కేవలం గత చరిత్రను పదే పదే మననం చేసుకోవడం వల్లనే అని కేటీఆర్ అన్నారు. అదేవిధంగా తెలంగాణ ఉద్యమానికి సంబంధించిన దశాబ్దాల చరిత్రను, అందులోని విలన్లను, హీరోలను, పోరాట వీరులను, వారి త్యాగాలను, వారి దీక్షలను గుర్తుంచుకోవాలని, దీక్షా దివాస్ కి సంబంధించిన ప్రాధాన్యతను వివరించారు.

ఒకవేళ మన చరిత్రను మనమే తెలుసుకోకుంటే, మననం చేసుకోకుంటే, హీరోల స్థానంలో విలన్లే హీరోలమంటూ చరిత్రను వక్రీకరిస్తారన్నారు. ఒకప్పుడు దోపిడీ, వివక్ష, కన్నీళ్లలో మగ్గిపోయిన తెలంగాణ ఆ బానిస సంకెళ్ళను తెంచుకున్న పోరాట కథను, దాని కథానాయకుడు కేసీఆర్ గారి గురించి తెలుసుకోవాల్సిన అవసరం, గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

కేసీఆర్ దీక్ష ఒక చారిత్రక ఘట్టం

స్వతంత్ర సంగ్రామ పోరాటంలో సిపాయిల తిరుగుబాటు, జలియన్వాలా బాగ్, ఉప్పు సత్యాగ్రహం, సహాయ నిరాకరణ, క్విట్ ఇండియా వంటి అనేక ముఖ్య ఘట్టాలు ఉన్నాయి.... అదే తీరుగా తెలంగాణ ఆత్మగౌరవ పోరాటంలోనూ అపూర్వమైన ఘట్టాలు ఉన్నాయని కేటీఆర్ అన్నారు. చరిత్రను మలుపు తిప్పిన సమున్నత సందర్భాలలో కేసీఆర్ ఆమరణ దీక్ష ఒకటి అని నవంబర్ 29, 2009వ సంవత్సరం ఉద్యమ చరిత్రలో ఒక ఉజ్వల దృశ్యంగా నిలిచిపోతుందన్నారు. "కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో", "కేసీఆర్ శవయాత్రనా.. తెలంగాణ జైత్రయాత్రనా" అంటూ ఆనాడు కేసీఆర్ ఇచ్చిన నినాదం సమరనాదంగా పనిచేసి మొత్తం తెలంగాణ జాతిని ఏకం చేసిందని, 11 రోజుల పోరాటంతో తెలంగాణలో పోరాటం పోటెత్తిందన్నారు. కేసీఆర్ దీక్ష వల్లనే తెలంగాణలోని సబ్బండ వర్గాలు (రైతు, కార్మికుడు, ఉద్యోగి, లాయర్, డాక్టర్, జర్నలిస్ట్, ఎన్నారైలు) అందరూ కలిసి వచ్చి తెలంగాణ కావాలని కొట్లాడారన్నారు. కేసీఆర్ దీక్షకు దిగివచ్చి డిసెంబర్ 9 తేదీన తెలంగాణ ఏర్పాటుకు సంబంధించిన ప్రకటన వచ్చిందన్నారు.

కేసీఆర్ దీక్ష కన్నా ముందు దాదాపు పది సంవత్సరాలపాటు మొండి ధైర్యంతో, గుండె ధైర్యంతో గులాబీ జెండా ఎగరేసిన కేసీఆర్ మార్టిన్ లూథర్ కింగ్ మాదిరి 'ఐ హావ్ ఏ డ్రీమ్' అని ముందుకు సాగారన్నారు. తెలంగాణ కోసం కలకంటూ, తెలంగాణ జాతి కోసం తన పోరాటాన్ని ఇచ్చి సాధించిన మహా నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ తెలిపారు. 1952 నుంచి కేసీఆర్ తెలంగాణ కోసం గులాబీ జెండా ఎత్తే వరకు అన్ని సందర్భాల్లోనూ కాంగ్రెస్ పార్టీతో పాటు సమైక్యవాద శక్తులు ఎక్కడికక్కడ తెలంగాణ ఉద్యమానికి చేసిన ద్రోహాలను, మోసాలను గుర్తుంచుకొని మలిదశ పోరాటంలో ఆ సవాళ్లు అన్నింటిని దాటుకుంటూ ముందుకు సాగిన మహా నాయకుడు కేసీఆర్ అన్నారు.

ఉద్యమంలో పట్టువిడుపులతో ముందుకు సాగిన కేసీఆర్ చాణక్యం వల్లనే తెలంగాణ ఏర్పాటు సాధ్యమైందని, ఇందులో భాగంగా ఎన్నో పదవి త్యాగాలు, ఎన్నో రాజీనామాలు చేసిన పార్టీ భారత రాష్ట్ర సమితి అన్నారు. మా పార్టీ ప్రజా ప్రతినిధులు పదవులకు రాజీనామా చేస్తుంటే, కాంగ్రెస్ పార్టీ నేతలు పదవుల కోసం బానిస లెక్క పెదవులు మూసుకుని తెలంగాణకు విద్రోహం చేశారని తెలిపారు.

బాలనాగమ్మ బంధనాలు తెంపిన కొడుకు బాలవర్ధి రాజు లెక్క తల్లికి జన్మనిచ్చిన తనయుడు కేసీఆర్ అని కీర్తించారు. తెలంగాణ ఉద్యమ కాలంలో తెలంగాణ తల్లిని ఏర్పాటు చేసుకొని ముందుకు పోతే, ఇప్పుడు తెలంగాణ ప్రజల అమ్మను తీసి కాంగ్రెస్ బొమ్మను ఆ పార్టీ నేతలు ప్రతిష్ఠించారని, తెలంగాణ తల్లి చేతిలో ఉన్న బతుకమ్మను తీసివేశారని తెలిపిన కేటీఆర్, దీక్షా దివాస్ సందర్భంగా మరోసారి తెలంగాణ తల్లిని తిరిగి సచివాలయంలో పునః ప్రతిష్ఠ చేసేందుకు ప్రతిజ్ఞ పూనాలని అన్నారు.



దీక్షా దివాస్ %-% ఒక పండుగ, ఒక ప్రతిజ్ఞ

దీక్షా దివాస్ అంటే కేవలం కేసీఆర్ దీక్ష చేసిన రోజు మాత్రమే కాదని, దీక్షా దివాస్‌ని ఎప్పటికప్పుడు ఒక దసరా, దీపావళి మాదిరి జరుపుకోవాల్సిన అవసరం ఉన్నదని, ఆ పండుగలో ఉన్న స్ఫూర్తిని గుర్తు చేసుకోవాలన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా ఆ పండగలు చేసుకున్నట్లుగానే, దీక్షా దివాస్ సందర్భంగా తెలంగాణ సోయికి సాన పెట్టుకోవాలని, తెలంగాణ ఆత్మగౌరవాన్ని రగిలించుకోవాలని, తెలంగాణ అస్తిత్వాన్ని కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేయాలని కేటీఆర్ అన్నారు. దీక్షా దివాస్ అంటే ఒక సందర్భం, ఒక సంఘటన కాదు అని, 60 సంవత్సరాల తెలంగాణ చరిత్రను తలుచుకొని, తెలంగాణ కోసం మరోసారి పునరంకితం కావాల్సిన రోజు అన్నారు.

ఆగస్టు 15 రోజు జాతీయ జెండా ఎగరవేసి తెల్లదొరల దోపిడీని, బ్రిటిష్ వాళ్ల దుర్మార్గాలను గుర్తుచేసుకున్నట్లుగానే, నవంబర్ 29 దీక్షా దివాస్ నాడు, డిసెంబర్ 9 విజయ్ దివాస్ నాడు, జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇచ్చిన మాట తప్పి 1,000 మందికి పైగా బిడ్డల చావుకు కారణమైన కాంగ్రెస్ పార్టీని, లేలేత పిల్లల ఉసురు పోసుకున్న కాంగ్రెస్ ద్రోహాన్ని గుర్తుంచుకోవాల్సిన రోజు అన్నారు.

మరోసారి రాణి రుద్రమ, సమ్మక్క సారక్క, కొమురం భీమ్, సర్వాయి పాపన్న, చాకలి ఐలమ్మ వంటి వీరులందరి స్ఫూర్తితో ఈ తెలంగాణకు దక్కిన స్వాతంత్రాన్ని కాపాడుకుంటూ, ఢిల్లీ సామంత రాజుల నుంచి విముక్తి కల్పించాల్సిన అవసరం మరోసారి ఉన్నదని కేటీఆర్ తెలిపారు. 16 మంది ఎంపీలను జాతీయ పార్టీలకు కట్టబెడితే తెలంగాణ గొంతుక పార్లమెంటులో మూగబోయింది అని ఉద్యమ పార్టీగా, తెలంగాణ కడుపున పుట్టిన పార్టీ, తెలంగాణను కడుపులో పెట్టుకునే పార్టీ భారత రాష్ట్ర సమితి అన్నారు. అలాంటి పార్టీ వల్లనే తెలంగాణకు బలం వస్తుందని, కేసీఆర్ గళంతోనే తెలంగాణ మరోసారి నిలబడుతుంది అన్నారు. కేసీఆర్ మాట, మౌనం రెండు సంచలనమే అని, రెండు సంవత్సరాలుగా తెలంగాణలో కేసీఆర్ మాట లేకుండా రాజకీయం నడవడం లేదని, అంతటి బలమైన ముద్ర కేసీఆర్‌దని అన్నారు. మాయ మాటలతో మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అరాచకాలను, అవినీతిని ఎప్పటికప్పుడు ఎత్తి చూపుతూ తెలంగాణను కాపాడుకుందాం అన్నారు.

తెలంగాణ భవన్‌లో దీక్షా దివాస్ కార్యక్రమం సాగిన తీరు వివరాలు

దీక్షా దివాస్ కార్యక్రమానికి హాజరైన వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.

తెలంగాణ తల్లి విగ్రహం, జయ శంకర్ సార్ కు నివాళులు అర్పించిన కేటీఆర్, నేతలు.

తెలంగాణ ఉద్యమం, కేసీఆర్ దీక్ష, 2009 నుంచి 2023 పాలన వరకు చేసిన ఉద్యమం, స్వరాష్ట్ర సాధన, గెలుపు, పదేళ్ల సంక్షేమంపై చిత్ర ప్రదర్శన (ఫోటో ఎగ్జిబిషన్) ఏర్పాటు.

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఉద్యమంపై డాక్యుమెంటరీ ప్రదర్శన.

దీక్షా దివాస్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి నివాళి అర్పించిన కేటీఆర్, నేతలు.

అనంతరం దీక్షా దివాస్ డాక్యుమెంటరీని ఆవిష్కరించి, వీక్షించిన కేటీఆర్.

కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ, బండ ప్రకాష్, నగర ప్రజా ప్రతినిధులు, ముఖ్యనేతలు.

తెలంగాణ అమరవీరులకు మౌనం పాటించి నివాళులు అర్పించిన కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, మహమూద్ అలీ, బండ ప్రకాష్, నగర ప్రజా ప్రతినిధులు.

## తెలంగాణ భవన్ లో దీక్షా దివస్.

### తలసాని శ్రీనివాస యాదవ్



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** అహింసా మార్గంలో గాంధీ దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చారు

ప్రత్యేక రాష్ట్రం తీసుకు రావడం ఒక చరిత్ర

1969 లోనే తెలంగాణ ఉద్యమం పురుడుపోసుకుంది

2001 లో కేసీఆర్ నాయకత్వం లో ఏర్పాటైన టి ఆర్ ఎస్ పార్టీ తోనే తెలంగాణ ఏర్పడింది

తెలంగాణ సాధించాలనే సంకల్పం, చిత్తశుద్ధితో కేసీఆర్ పోరాడారు

కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి మన రాష్ట్రం తెలంగాణ సాధించుకోవాలనే తపన కేసీఆర్ పోరాడారు

అన్ని పార్టీలతో జై తెలంగాణ అనిపించారు కేసీఆర్

కేసీఆర్ పుణ్యంతోనే అనేకమందికి పదవులు... అవి కేసీఆర్ భిక్ష

కేసీఆర్ నిర్మించిన సెక్రెటరీ, కమాండ్ కంట్రోల్, ప్రగతి భవన్ లో ఎలా ఉంటున్నారు

భారత రాజ్యాంగ నిర్మాత బి ఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్ ది

పేదల ఆకలి తీర్చాలని అన్నపూర్ణ కేంద్రాలను ప్రారంభిస్తే ఇందిరా క్యాంటీన్ లుగా మార్చారు

కెసిఆర్ ప్రభుత్వం బతుకమ్మ చీరలు ఇస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ చీరలు పేరుతో పంచుతుంది

మీరు ఇప్పుడు ఎక్కిన గద్దెలు, పదవులు కేసీఆర్ భిక్ష అని మర్చిపోకండి

కేసీఆర్ ప్రాణత్యాగానికి పాల్పడితే తెలంగాణ వచ్చింది

మా నీళ్లు, నిధులు, నియామకాలు మాకే కావాలి అంటూ పోరాడి సాధించుకున్న తెలంగాణ లో అనేక అభివృద్ధి పనులు చేసుకున్నాం

కేసీఆర్ మళ్ళీ రావాలి.. అని ప్రతి ఒక్కరూ కోరుకుంటున్నారు

కేసీఆర్ ఒక చరిత్ర

మాయ మాటలు, మోసం హామీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అధికార దుర్వినియోగం కు పాల్పడుతూ, కాంగ్రెస్ అన్నింటా విఫలమైంది

### తెలంగాణ భవన్ లో దీక్షా దివస్.

### ఎమ్మెల్యే ముఠా గోపాల్

చావు నోట్లో తల పెట్టి బయటకు వచ్చిన వ్యక్తి కేసీఆర్.

కెసిఆర్ చేసిన ఉద్యమం ఎవరు మర్చిపోలేనిది.

ఆయన ఆమరణ దీక్షతోనే కేంద్రం దిగొచ్చి తెలంగాణ ఇచ్చింది.

మొన్న జరిగిన ఎలక్షన్ లో ఓడిపోవొచ్చు ఏమో కానీ.

రానున్న రోజుల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయం, ప్రతిపక్షాలు డిపాజిట్లు కోల్పోవడం

## వేములవాడ పట్టణంలో ఘనంగా దీక్ష దివాస్.

### చరిత్రలో నిలిచిపోయే రోజు చారిత్రాత్మక ఘట్టం ఈ దీక్ష దివాస్.

### కెసిఆర్ పోరాటం, అమరుల త్యాగఫలమే నేటి తెలంగాణ.





**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** తెలంగాణ చరిత్రలో గొప్ప ఘట్టానికి గుర్తుగా దీక్ష దివాసును ఘనంగా నిర్వహించి నేటి యువతరం, విద్యార్థులు తెలుసుకునేలా కేసీఆర్ ఉద్యమ పోరాట స్ఫూర్తిని చాటుతూ తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి తెలంగాణ అమరవీరులను ఘనంగా స్మరించుకోవడం జరిగింది.

తెలంగాణ రాష్ట్రం సిద్ధించడానికి ప్రధాన కారణమైన కేసీఆర్ అమరణ దీక్ష, కెసిఆర్ నాడు నా శవ యాత్ర నో, లేదా తెలంగాణ జైత్రయాత్ర నో జరగాలని దీక్షకు దిగడం వల్ల ప్రజలంతా రోడ్లపైకి వచ్చి స్వరాష్ట్రం కోసం సబ్బండ వర్గాల ప్రజలు నినాదించిన తర్వాత డిసెంబర్ 9వ తేదీ నాడు నాటి కేంద్ర మంత్రి చిదంబరం ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రకటించారు. తర్వాత సీమాంధ్ర నాయకుల లాబీయింగ్ తో మళ్లీ డిసెంబర్ 23న కేంద్రం ప్రత్యేక తెలంగాణ ప్రకటనను వెనక్కి తీసుకోవడం వల్ల రాష్ట్ర విభజనను కేంద్రం వెనక్కి తీసుకోవడం వల్ల 1200 మంది విద్యార్థులు బలిదానం చేసుకున్నారని దానికి కాంగ్రెస్ పార్టీ కారణమని తెలిపారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాడు సోనియాగాంధీని బలి దేవతగా అభివర్ణించారని, ఉద్యమంతో సంబంధం లేని వ్యక్తులు నేడు పాలకులుగా ఉండడం దురదృష్టకరమన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన దీక్ష దివాస్ కార్యక్రమాన్ని కెసిఆర్ అమరణ నిరాహార దీక్ష చేపట్టి రాష్ట్రాన్ని తీసుకువచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ రాష్ట్రం రావడానికి తమ ప్రాణ త్యాగాలను అర్పించిన తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించి జై తెలంగాణ, జోహార్ తెలంగాణ అమరవీరులకు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవిబిరాజు, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు నిమ్మిశెట్టి విజయ్, మారం కుమార్, సిరిగిరి చందు, జోగిని శంకర్, నీలం శేఖర్, ముద్ర కోల వెంకన్న, నీరటి మల్లేశం, వార్డు నాయకులు, మైనార్టీ నాయకులు, యూత్ వింగ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారికి దీక్షా దివస్ రోజున సన్మానం.






**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 29 నవంబర్ 2025.** 1969 లో మొదలైన ప్రత్యేక తెలంగాణ నినాదం అప్పటి రాజకీయ కోన్వాలతో చచ్చుబడి ఉన్న ప్రజల ఆత్మాభిమానాన్నికి గౌరవ భంగం కలుగకుండా తనదైన దృఢ సంకల్పముతో 2001 లో పార్టీ స్థాపించి, ఒకే ఒక్కడుగా ప్రయాణం కొనసాగించి ఒకరికి ఒకరు జతకుడి ముందుకు సాగుతూన్న తరుణములో ఇద్దరే అని భావించిన వారికి 11 గా నిరూపించి, ఇంతింతై వటుదింతై అన్న చందాన ప్రత్యేక తెలంగాణ సాధన కోసం తెలంగాణా వచ్చుడో తాను సచ్చుడో అనే స్ఫూర్తితో తెలంగాణ నలుదిక్కుల ప్రజలను ఉత్తేజపరుస్తూ 2009 నవంబర్ 29 నుంచి డిసెంబర్ 09 వరకు తన ప్రాణాలే ఫణంగా పెట్టి ఒక దృఢ సంకల్పంతో కే.సీ.ఆర్ దీక్ష చేసిన రోజును మననం చేసుకుంటూ, మన బంగారు తెలంగాణలో దీక్షా దివస్ గా జరుపు కుంటున్న ఈ శుభ తరుణములో తెలంగాణ ఉద్యమం నాటి జ్ఞాపకాలు, అనుభూతులు, పోరాట సన్నివేశాలను గుర్తు చేసుకుంటున్నాము. ఈ సందర్భముగా శనివారం రోజున ఉద్యమ స్ఫూర్తి ప్రదాత కే.సీ.ఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం కావించడం జరిగినది. అప్పటి తెలంగాణ ఉద్యమంలో కష్ట నష్టాలను ఓర్చుకొని, మొక్కవోని ధైర్యముతో ముందుకు సాగుతూ మనో ధైర్యంతో చురుకుగా పాల్గొన్న ఉద్యమ కారులైన బట్ట బీరప్ప, ముత్తంగి లక్ష్మయ్య, అందె లక్ష్మణ్ రావు, సింగదాసరి ప్రకాశ్, సింగదాసరి గణేష్, సింగదాసరి శ్రీబాబు, రావకోలు శ్రీశైలం, చిన్న బీరప్ప, గుట్టమీదీ రమేష్, ఈదులకంటి మహేష్, జైరామ్ తది తరులను ఈ వేదిక సాక్షిగా సాదరముగా, సగౌరవముగా ఆహ్వానిస్తూ గౌరవ ప్రదముగా దుశ్శాలువాలతో సన్మానించడంతో పాటు పుప్పాలగూడ ఎల్.ఐ.సి కూడలి వద్ద పార్టీ జండా ఆవిష్కరణ గావించడం జరిగినదనీ స్థానిక పార్టీ నాయకులు కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్ తెలియ జేసినారు. తదనంతరం స్థానిక నాయకులు కలసి కట్టుగా రంగారెడ్డి జిల్లా పార్టీ కార్యాలయనికి వెళ్లి దీక్షా దివస్ కార్యక్రమములో కుంబగళ్ళ ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్ రావు, బొడ్డు శ్రీధర్, సుమనళిని, బిందు, రేఖ, దేవి, సింధు, జైరామ్, శశాంత్, యువరాజ్, దస్తగిరి, మందా నరేశ్, మోహిసిన్ తది తరులు పాల్గొన్నారు.

# దళితుల భూముల కబ్జాపై కఠిన చర్యలు

## మూసాపేట్ దాయరగూడ భూవివాదంపై కమిషన్ దర్యాప్తు దళితులకు న్యాయం చేస్తాం




**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం నవంబర్ 29:** ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడడమే కాకుండా వారికి న్యాయం జరిగే వరకూ పోరాడుతామని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు.
కూకట్పల్లి మండలంలోని మూసాపేట్ దాయరగూడలో సర్వేనెంబర్ 155 లో గల కబ్జా అయిన దళితుల స్థలాన్ని చైర్మన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులకు న్యాయం జరిగే వరకూ అండగా ఉంటామని అన్ని విధాల సహకరిస్తామని అన్నారు. కోర్టు కేసులో ఉన్న భూ వివాద స్థలాన్ని హైడ్రా అధికారులు దౌర్జన్యంగా కబ్జా చేసి ఫెన్సింగ్ వేశారని ఎస్సీ, ఎస్టీ బాధితులు కమిషన్ చైర్మన్ కు విన్నవించుకున్నారు. చైర్మన్ స్పందిస్తూ 50/60 సంవత్సరాల నుండి ఉంటున్న వారి పూర్వీకులు స్థలాన్ని కోర్టులో కేసు నడుస్తున్నప్పటికీ హైడ్రా అధికారులు దౌర్జన్యంగా స్థలాన్ని కబ్జా చేయడం అన్యాయం అన్నారు. దళితులకు అన్యాయం చేసే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని
హైడ్రా హెచ్ఎండిఏ అధికారులకు నోటీసులు పంపుతామన్నారు. వైలెన్స్ ఆఫ్ ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేస్తామని అన్నారు. బాధితులకు ఎలాంటి నోటీసులు, నష్ట పరిహారం ఇవ్వకుండా స్థలాలను కబ్జా చేసి ఫెన్సింగ్ వేసినందుకు సంబంధిత అధికారులకు నోటీసులు పంపుతామన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ అండగా ఉంటామని వారి భూమిని వారికి ఇప్పిస్తామని చైర్మన్ భరోసా ఇచ్చారు.
ఈ పర్యటనలో మల్కాజ్గిరి ఆర్డీవో శ్యాంప్రకాష్, జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్, జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి పద్మజ, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# కొంశట్పల్లి చౌరస్తాలోపోలీస్ అధికారులు చెక్పోస్ట్,




**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి నవంబర్ 29(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి/కొ0శెట్టిపల్లి చౌరస్తాలోఎన్నికల కోడ్ దృష్ట్యా వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని మర్పల్లి సబ్ ఇన్స్పెక్టర్ రావుఫ్ విధి నిర్వహణలో పకడ్బందీగా విధులు నిర్వహించాలని ఎటువంటి ప్రలోభాలకు పాల్పడిన అనుమాన స్థితిలో కనిపించిన వెంటనే వాహనాన్ని ఆపి తనిఖీలు చేయాలని మర్పల్లి సబ్ ఇన్స్పెక్టర్ తెలిపారు కొన్ని గ్రామాల్లో పోలింగ్ బూతులను మర్పల్లి సబ్ ఇన్స్పెక్టర్ తనిఖీ చేయడం జరిగింది అక్కడ పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందని తెలిపారువాహన తనిఖీలు సబ్ ఇన్స్పెక్టర్ ఏఎస్ఐ సిబ్బంది పాల్గొన్నట్టు తెలిపారు

# రామలింగేశ్వర స్వామి ఆలయం అభివృద్ధిపై దామోదర్ రాజనర్సింహను కలిసిన..బండి రమేష్



**కూకట్పల్లి (ప్రజాబలం) నవంబర్ 29:** కూకట్పల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్, తెలంగాణ మంత్రుల నివాసంలో ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ సైన్స్ %డ% టెక్నాలజీ శాఖల మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహను శనివారం కలిసి మాట్లాడారు. ప్రకాశ్నగర్, బేగంపేట్లోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ పునర్ అభివృద్ధి ప్రణాళికపై ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బండి రమేష్ , విశాల్ సూదం తో కలిసి ఆలయ అభివృద్ధి ప్రతిపాదన పత్రాన్ని మంత్రికి సమర్పించారు. ప్రణాళికను సమీక్షించిన మంత్రి కొన్ని మార్పు చేర్పులను సూచించారు.
అభివృద్ధికి అవసరమైన నిధుల కేటాయింపునకు సంబంధించి ఎండోమెంట్స్ శాఖ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి, ఎండోమెంట్స్ మంత్రి కొండ సురేఖతో ఈ విషయంలో మాట్లాడతానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఆలయ అర్చకులు సదాశివం, శేఖర్ గురుస్వామి, వి. చిరంజీవీ, కృష్ణరావు (బాల) తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల మహాధర్నాను విజయవంతం చేయాలి

## జర్నలిస్టులపై ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి సరైనది కాదు అందోల్ తాలూకా ఉపాధ్యక్షులు డాకూరి రాజేష్,



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 29 (ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:** జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి,( టి యు డబ్ల్యూ జే ) ఆధ్వర్యంలో వచ్చే నెల డిసెంబర్ 3, న, హైదరాబాదులో తలపెట్టిన మహా ధర్నాను, విజయవంతం చేయాలని, వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్,( టీ యూ డబ్ల్యూజే ) అందోల్ తాలూకా కోశాధికారి, గొర్ల కాడి కుమార్, ఉపాధ్యక్షులు డాకురి రాజేష్ ,లు తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు, రెగ్యులర్గా ఇవ్వాల్సిన,అక్రిడిటేషన్లు,ఇవ్వకుండా, కాలయాపన చేస్తుందని, హెల్త్ కార్డులను మర్చిపోయిందని, జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని, మన యూనియన్ ప్రతినిధి బృందం, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని, ఎన్నోసార్లు కలిసి చర్చించడంతోపాటు, వినతి పత్రాలు, అందించడం జరిగింది, ఇప్పటికే గత 20,నెలలుగా, అక్రిడిటేషన్స్ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని, విమర్శించారు, ఇప్పటికే పాత అక్రిడిటేషన్ కార్డులను పాలుదపాలుగా, రెన్యువల్ చేస్తున్నారే తప్ప, కొత్త కార్డులు ఇవ్వడం లేదు, ఇదేమని అడిగితే, ఇదిగో అదిగో అంటూ కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు, ఈ విషయమై ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి నిరసనగా, డిసెంబర్ 3,న ఉదయం 10, గంటలకు, మాసబ్ ట్యాంకు,హైదరాబాదులోని, రాష్ట్ర సమాచార శాఖ కమిషనర్, కార్యాలయం వద్ద, మహా ధర్నా చేపడుతున్నామని, ఈ కార్యక్రమానికి ఆందోల్ తాలూకా నుంచి, పెద్ద ఎత్తున జర్నలిస్టులు తరలివచ్చి, విజయవంతం చేయాలని వారు కోరారు.....

# వట్టిపల్లి మండలంలో బీజేపీ స్థానిక ఎన్నికల సమావేశం




**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 29 ( ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** స్థానిక ఎన్నికల నేపథ్యం లో బీజేపీ ఆధ్వర్యంలో వట్పల్లి, మండల పరిధిలో పోతులబోగూడ, గ్రామంలో సమావేశం నిర్వహించారు. మండల అధ్యక్షులు కార్చల్ల అశోక్ అధ్యక్షతన, చంటిప్రభూగారి నేతృత్వంలో వారి ఫామ్హౌస్లో ఈ సమావేశం జరిగింది.
కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మాజీ ఎంపీ బి. బి. పాటిల్, మాట్లాడుతూ, ప్రతి గ్రామం నుంచి సర్పంచి పదవికి ఒక నాయకుడు, ప్రతి వార్డు నుంచి వార్డు సభ్యుల పదవికి ఒక బీజేపీ కార్యకర్త బరిలో దిగాలి. గ్రామ స్థాయిలో పార్టీ జెండా ఎగిరేలా కష్టపడాలి అని సూచించారు. జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి, అందోల్ అసెంబ్లీ ఇంఛార్జ్ ఆడికె జగదీశ్వర్, నాయకులు గంగ జోగినాథ్, బస్వరాజ్ పాటిల్, కళ్లపల్లి శ్రీశైలం అలాగే వివిధ మండలాల అధ్యక్షులు, పోటీదారులు, పార్టీ కార్యకర్తలు సమావేశంలో పాల్గొన్నారు.

# బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం

## బిజెపి గ్రామపంచాయతీ ఎన్నికల కార్యచరణ



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 29, (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** అందోల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని, వట్టిపల్లి మండల పరిధిలో గల, పోతుల బొగుడ గ్రామ శివారులో గల ఫామ్ హౌస్ లో, గ్రామపంచాయతీ ఎన్నికల, కార్య నిర్వహణ గురించి, ముఖ్య కార్యకర్తల బిజెపి సమావేశం, శుక్రవారం జరిగింది, మాజీ పార్లమెంట్ సభ్యులు బిబి పాటిల్, సంగారెడ్డి బిజెపి జిల్లా అధ్యక్షురాలు, గోదావరి అంజిరెడ్డి, ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ, స్థానిక సంస్థ, గత ఎన్నికల దిశ నిర్దేశం చేస్తూ, గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా, ఆయా మండలాల అధ్యక్షులు, ఎన్నికల్లో విజయం దిశగా, ముందుకు పోవాల్సిన అవసరం ఉందని సూచించారు, గ్రామపంచాయతీ ఎన్నికల్లో, కార్యకర్తలు బిజెపి ప్రోత్సాహ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జగదీశ్వర్, రాష్ట్ర నాయకులు, మండల బిజెపి నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్లు,బిజెపి ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు......



# యాదవులకు జనాభాపరంగా హక్కులు కల్పించాలి

## నవీన్ యాదవ్ సన్మాన సభలో పాల్గొన్నమల్లిబాబు యాదవ్.చిత్తారు సింహాద్రి యాదవ్








**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 29 (ప్రజాబలం)** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో 18 శాతం ఉన్న యాదవులకు జనాభా నిష్పత్తిలో హక్కులు కల్పించాలని ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్ జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రంలో తొలి ఏకైక ఎమ్మెల్యే నవీన్ యాదవ్ ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా శనివారం నాడు హైదరాబాదులో రాష్ట్ర అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో నవీన్ యాదవ్ కు సన్మాన కార్యక్రమం శుభం కన్వెన్షన్ హాల్ లో ఘనంగా జరిగింది రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీందర్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ యాదవ్, రాష్ట్ర యువజన అధ్యక్షులు గొర్ల యశ్వంత్ యాదవ్, రాష్ట్రగొర్రెల పెంపకం దారుల ఫెడరేషన్ మాజీ చైర్మన్ కన్నెబోయిన రాజయ్య తదితర యాదవ సంఘాల నాయకులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నుండి మల్లి బాబు యాదవ్ ఆధ్వర్యంలో దాదాపు 50 మందికి పైగా ప్రతినిధులు పాల్గొన్నారు. సన్మానం కార్యక్రమంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఇప్పటికైనా చట్టసభలో మన యాదవుల సమస్యల్ని ప్రస్తావించడానికి శాసనసభ్యునిగా అడుగుపెడుతున్న నవీన్ యాదవ్ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు యాదవులకు జనాభాపరంగా చట్టసభలలో ప్రాతినిధ్యం లేకుండా పోయిందని, తక్కువ జనాభా కలిగిన వారు ఐకమత్యంతో పదవులు సాధిస్తున్నారని తరతరాలుగా యాదవులపై భౌతికంగా మానసికంగా దాడులు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. యాదవులంతా ఏకత్రాటిపైకి వచ్చి సమస్యల్ని పరిష్కరించుకోవాల్సిందిగా పిలుపునిచ్చారు. యాదవులు పశువులు గొర్రెలు వృత్తిని ఆధారంగా చేసుకుని అడవులలో జీవాలు మేపుకుంటూ కొండలు గుట్టలు ఎక్కి దిగుతూ, విష సర్పాలు వన్యప్రాణులు దాడులతో ఎంతోమంది చనిపోతున్నారని 50 సంవత్సరాలకే మోకాళ్ళ నొప్పులతో కదలలేని పరిస్థితిలో అనారోగ్యంతో ఉంటున్నారని, ఇలాంటి దుర్భర జీవితం గడుపుతున్న యాదవులకు రాజ్యాంగంలో స్థానం లేకుండా గతంలో మనకు ఉన్న ఎస్ ఎన్ టి సర్టిఫికెట్ ను రద్దుచేసి బిసి డి లో చేర్చడం చాలా అన్యాయమని, బీసీ ఏ లో చేర్చాలని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 559 1016 జీవోలను ప్రభుత్వం అమలు చేయాలని, ప్రమాదవశాత్తు మరణించిన ప్రతి గొర్రెల కాపరికి బీసీ సోదరులు గీత కార్మికులు చేనేత కార్మికులు, మత్స్య కార్మికుల్లాగా నష్టపరిహారం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సన్మాన గ్రహీత నవీన్ యాదవ్ యాదవుల సమస్యల్ని చట్టసభల్లో ప్రస్తావించి పరిష్కరిస్తానని, రాజకీయాలు వర్గాలకతీతంగా యాదవులు ఐక్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నుండి కోదాడ శ్రీనివాస్ యాదవ్, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, రేఖ మురళి మారుతి ఎట్టయ్య పుట్టా ఉపేందర్, పల్లెబోయిన శ్రీనివాస్ వర్ధబోయి న నరసింహారావు.మొరి మేకల నాగేశ్వరరావు, తోడేటి లింగరాజు బరిగల రామ్మూర్తి అంగడాల అనిల్ సంగం బిక్షపతి యాదవ్ వాకదాని కోటేశ్వరరావు, మేకల సురేష్ మరియుతదితరులు పాల్గొన్నారు

# గోకులం నుంచి ద్వారక వరకు..

## పశుపోషణ నుంచి పాలన వరకు దేశంలో యాదవులది ఘననీయమైన చరిత్ర..



**జూబ్లీహిల్స్ ( ప్రజాబలం ప్రతినిధి ) నవంబర్ 29** హైదరాబాద్ నాగోల్ లోని శుభం ఫంక్షన్ హాల్ లో నేడు అఖిల భారత యాదవ మహా సభ యాదవుల ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ శాసనసభ్యులు వల్లాల నవీన్ యాదవ్ కి ఆత్మీయ సన్మాన సభ లో యాదవులు ఎమ్మెల్యే ని ఘనంగా సన్మాంచారు.ఈ కార్యక్రమం లో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ .బీసీ జేఏసీ చైర్మన్ చిన్న శ్రీశైలం యాదవ్ రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీంద్ర నాథ్ యాదవ్ .రాష్ట్ర యువజన యాదవ సంఘం అధ్యక్షులు యస్వంత్ యాదవ్..



పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్..వనం సంగీత శ్రీనివాస్ యాదవ్ యాదవ సంఘం సభ్యులు.. మహిళలు.. తదితరులు పాల్గొన్నారు..ఈ సందర్భంగా నవీన్ యాదవ్ మాట్లాడుతూ.. అఖిల భారత యాదవ మహా సభ వేదిక మీద ఉన్న పెద్దలందరికి ధన్యవాదములు తెలిపారు.. వివిధ జిల్లాల నుంచి హైదరాబాద్ లోని వివిధ ప్రాంతాలనుంచి వచ్చి జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారనికి వచ్చి నా గెలుపు లో కీలక పాత్ర పోషించిన యాదవ సోదరులందరికి ధన్యవాదములు తెలిపారు.న్యాయం..దర్మం..కోసం నిలబడే జాతి యాదవ జాతి అని అన్నారు..దాదాపు 45 సంవత్సరాల నుండి మా తండ్రి చిన్న శ్రీశైలం యాదవ్ నుంచి ఎన్నో సేవలు చేయడం జరిగింది.. యాదవ సోదరులకు ఏ సమస్య వచ్చిన అండగా ఉంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు.

# చిమ్మపూడి గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా కొటేరు నర్సిరెడ్డి నామినేషన్

## చిమ్మపూడి సర్పంచ్ గా కోటేరు నర్సిరెడ్డి గెలుపు ఖాయమే




**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 29 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లా ఖమ్మం నియోజకవర్గంలో రఘునాధపాలెం మండలం చిమ్మపూడి గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా కోటేరు నర్సిరెడ్డి నామినేషన్ నర్సిరెడ్డి చిమ్మపూడి ప్రజలతో మమేకమైతు నిత్య ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు చిమ్మపూడి గ్రామ పంచాయతీ జనరల్ కావడంలో కాంగ్రెస్ పార్టీ ఆశవహుల సంఖ్య ఎక్కువగా ఉంది కాంగ్రెస్ పార్టీ నుంచి మరో ఇద్దరు నామినేషన్ దాఖలు చేశారు కానీ నర్సిరెడ్డి రాజకీయ జీవితంలో ఆధ్యాత్మిక ఉత్సవాలలో ప్రజా సేవలో ముందున్నారు ప్రజలకు ఏ సమస్య వచ్చినా ఆపద వచ్చిన ఆదుకునే మనస్తత్వం కలవారు దీంతో చిమ్మపూడి గ్రామంలో నర్సిరెడ్డి అంటే ఒక బ్రాండ్ గా పేరు ఉన్నది గత రాజకీయ జీవితంలో ఎలాంటి మచ్చలేని నేత గా పేరు తెచ్చుకున్నారు గతంలో అధికార పార్టీ ఏలాంటి ప్రలోభాలు పెట్టిన తను నమ్ముకున్న పార్టీ కోసం తనపై నమ్మకం ఉంచిన ప్రజల కోసం పనిచేశారు నర్సిరెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయితే గెలుపు ఏకపక్షం గా ఉంటుందన్న టాక్ సైతం వచ్చేసింది. చిమ్మపూడి గ్రామంలో సర్పంచ్ గా కోటేరు నర్సిరెడ్డి గెలుపు నల్లేరు పై నడకేనని రాజకీయ నాయకులు రాజకీయ విశ్లేషకులు సైతం అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు కానీ అధిష్టానం ఎవరి వైపు మొగ్గ చూపుతుందో వేసి చూడాల్సిన పరిస్థితి చెమపూడి గ్రామంలో ఉంది అని విశ్లేషణలు భావిస్తున్నారు



# భవిష్యత్తు నైపుణ్యాలకు అడుగు ఇండస్ట్రీ విజిట్



**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 29 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లా స్థానిక పొన్నేకల్‌లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజీ ఎం.బి.ఎ విద్యార్థులు సూర్యాపేటలో ఉన్న సుధాకర్ పి వి సి పైప్స్ ఇండస్ట్రీని మరియు నకిరేకల్ లోని వి న్ ర్ డైరీ ని సందర్శించారు ఈ ఇండస్ట్రియల్ విజిట్‌లో భాగంగా విద్యార్థులు సంస్థలో అనుసరిస్తున్న మెనేజ్‌మెంట్ సిస్టమ్, సేల్స్ %с% మార్కెటింగ్ వ్యూహాలు ఫైనాన్స్ మరియు అకౌంటింగ్ ప్రక్రియలు అలాగే ఉత్పత్తి విభాగానికి సంబంధించిన పలు కీలక అంశాలు అయిన పరిశ్రమ ఆధారిత జ్ఞానం, ప్రాక్టికల్ ఎక్స్‌పోజర్ వంటి అంశాల పై కంపెనీ ప్రతినిధులు రవి శంకర్,టి స్ న్ మూర్తి, అవగాహన కల్పించారు



ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జె లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సుధాకర్ పైప్స్ ఇండస్ట్రీ వంటి ప్రముఖ తయారీ సంస్థను సందర్శించడం ద్వారా మా ఎం.బి.ఎ విద్యార్థులకు వాస్తవ సమయ పరిశ్రమ కార్యకలాపాలపై స్పష్టమైన అవగాహన లభించింది అని ఈ ఇండస్ట్రియల్ విజిట్ వారి మేనేజ్‌మెంట్ జ్ఞానాన్ని మరింత విస్తరించడమే కాకుండా భవిష్యత్ కెరీర్‌కి అవసరమైన ప్రాక్టికల్ ఎక్స్‌పోజర్ ను కూడా లభించింది అని అన్నారుకళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ ఎం.బి.ఎ కోర్సుల్లో సబ్జెక్ట్‌లతో పాటు ఇండస్ట్రియల్ విజిట్స్, వర్క్‌షాప్‌లు, ఫీల్డ్ స్టడీ వంటి కార్యక్రమాలను నిర్వహించడం చాలా ముఖ్యం అని ఇవి విద్యార్థుల ప్రాక్టికల్ నాలెడ్జ్‌ను పెంపొందిస్తూ, వారి కమ్యూనికేషన్, లీడర్‌షిప్, ప్రాబ్లమ్-సాల్వింగ్ మరియు ఇండస్ట్రీ రెడీనెస్ నైపుణ్యాలను అభివృద్ధి చేస్తాయి అని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంబీఏ విభాగ్యపతి డాక్టర్ ప్రణతి, నటరాజ్, నరేష్, శ్రీనివాసరావు పాల్గొన్నారు ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య, డీన్ డాక్టర్ వి సుదర్శన్, టి పి ఓ డాక్టర్ రాజేష్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, డిప్లమా ఇన్చార్జి కృష్ణ ప్రసాద్, డాక్టర్ జ్యోతి డాక్టర్ చార్యులు సురేష్ అభినందనలు తెలిపారు




# ఎయిడ్స్ రహిత భారత్

## HIV/AIDS అవగాహనతో ఆరోగ్యవంతమైన జిల్లా మేడ్చల్ మల్కాజిగిరి డి ఎం ఎచ్ ఓ డా. ఉమా గౌరి




**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం నవంబర్ 29:** 1వ డిసెంబర్, వరల్డ్ ఎయిడ్స్ డే సందర్భంగా, వైద్య ఆరోగ్యశాఖ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, డాక్టర్ ఉమా గౌరి అధ్యక్షతన, నీలిమ వైద్య కళాశాల, అనురాగ్ విశ్వవిద్యాలయం సహకారంతో ర్యాలీ మరియు అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఎయిడ్స్ పరిస్థితి, జిల్లా లో చేపడుతున్న ఆరోగ్య కార్యక్రమాలు వివరించారు. విద్యార్థులకు ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిధి Dr. ఉమా గౌరీ, DM&HO మాట్లాడుతూ అందరు స్టూడెంట్స్, మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా హెచ్ ఐ వి/ ఎయిడ్స్ అవగాహన పెంచుకోవాలని, ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని,కమ్యూనిటీ స్థాయి లో అందరికి విస్తృతంగా ఎచ్ ఐ వి పట్ల అవగాహన కల్పించాలని, అపుడే జిల్లాలో ఎయిడ్స్ బారిన పడేవారి సంఖ్య తగ్గించగలమని చెప్పారు.ఈ అవగాహనా విషయం లో ఫీల్డ్ సిబ్బంది, ఐసీటీసీ, ఎన్ జి ఓ ల సేవలు అభినదనీయం అని తెలియజేసారు.

ఈ సందర్భంగా హెచ్ ఐ వి/ ఎయిడ్స్ పైన పోస్టర్ మేకింగ్, వ్యాసరచన పోటీల్లో గెలిచిన విద్యార్థులకు, మరియు హెచ్ ఐ వి/ ఎయిడ్స్ కార్యక్రమంలో ప్రతిభ కనపరచిన ఐ సి టి సి, ఎన్ జి ఓ సిబ్బందిని మొమెంటోస్ మరియు సర్టిఫికెట్స్ తో సత్కరించారు. అనంతరం ఆరోగ్య సిబ్బంది మరియు విద్యార్థులు, "ఎయిడ్స్ రహిత భారత్" ప్రతిజ్ఞ చేసారు.



# గ్రామపంచాయతీనామినేషన్ స్వీకరణ గురించి ప్రత్యేక సమావేశంలో ఎంపీడీవో





**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 29(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మరుపల్లి/మండల పరిషత్ కార్యాలయం నందు నేటినుంచి జరిగే గ్రామపంచాయతీల సర్పంచు మరియు వార్డ్ మెంబర్ల నామినేషన్ సేకరణ నామినేషన్ స్వీకరణ గురించి స్వీకరణ ప్రత్యేక సమావేశము ఏర్పాటుచేసి రిటర్నింగ్ అధికారులకు మరియు అసిస్టెంట్ రిటైనింగ్ అధికారులకు నామినేషన్స్ స్వీకరణ గురించి ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది మరియు నామినేషన్ స్వీకరణకు కావలసిన పత్రాలు సామాగ్రి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తాసిల్దారు , ఎంపీఓ , మండల విద్యాధికారి వివిధ గ్రామాల కార్యదర్శులు ప్రత్యేక సమావేశంలో పాల్గొన్నట్టు మర్పల్లి ఎంపీడీవోతెలిపారు

# సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్ఓసి పత్రాలను లబ్ధిదారులకు అందజేసిన తుమ్మల యుగేందర్



**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 29 (ప్రజాబలం)** ఖమ్మం వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు గౌరవ శ్రీ తుమ్మల నాగేశ్వరరావు సిఫార్సు మేరకు మంజూరైన దాదాపు 4.25 లక్షల రూపాయల సీఎం ఆర్ ఎఫ్ ఎల్ ఓ సి పత్రాలను స్థానిక మంత్రి కార్యాలయం నందు లబ్ధిదారుల కు అందజేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మల యుగంధర్ ఈ సందర్భంగా లబ్ధిదారులు మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సాధు రమేష్ రెడ్డి ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి నాళం సతీష్ ఆలే సాయికిరణ్ వల్లపు ఉపేందర్(లక్కీ) నాగేశ్వరరావు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు

## ప్లాస్టిక్ భూతాన్ని తరిమేద్దాం సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు



**ఖమ్మం నవంబర్ 29 (ప్రజాబలం బ్యూరో)** ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్న ప్లాస్టిక్ భూతాన్ని తరిమేందుకు ప్రతి ఒక్కరూ ప్రతిన బూనాలని సర్వజ్ఞ పాఠశాల విద్యార్థులు పేర్కొన్నారు. ఖమ్మం లోని అక్షరాల తోవ సాహితీ సంస్థ ఆధ్వర్యంలో సర్వజ్ఞ పాఠశాల లో శనివారం ' ప్లాస్టిక్ వల్ల కలిగే అనర్థాలు- నివారణ చర్యలు అనే అంశంపై వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలను వివరించారు. అనంతరం విజేతలకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ పోటీలో 8వ తరగతి విద్యార్థులు శ్రీనాథ్, భగవత్, జాస్మిత శ్రీ, 9వ తరగతి విద్యార్థులు ధన్య శ్రేణిత, ఆదిత్య విజేతలుగా నిలిచారు. విజేతలను పాఠశాల డైరెక్టర్ ఆర్ వి నాగేందర్ కుమార్ అభినందించారు. విజేతలకు జనవరిలో జరిగే వార్షికోత్సవ సభలో ఘనంగా సన్మానించనున్నట్లు అక్షరాలతోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమళ్ల ఉపేందర్ తెలిపారు.
ఈ కార్యక్రమంలో. పాఠశాల ప్రిన్సిపాల్ జనార్ధన్, పవిత్ర, తెలుగు ఉపాధ్యాయులు ఉమారాణి తదితరులు పాల్గొన్నారు

# భీమేశ్వరాలయంలో భక్తుల సౌకర్యాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఈవో.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో భక్తుల రద్దీ దృష్ట్యా సౌకర్యాలపై రాజన్న ఆలయ ఈవో రమాదేవి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.
ఈ సందర్భంగా ఆలయంలో ప్రారంభించిన సేవా టికెట్లు, క్యూలైన్లు, భక్తుల కోసం ఏర్పాటు చేసిన పలు సౌకర్యాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని ఆలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు.
ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్స్పెక్టర్ ఎడ్ల శివ సాయి, ఎస్పీఎఫ్ సిబ్బంది, భీమన్న ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# కొండపల్లి లో తెలుగు తమ్ముళ్ళ బాహాబాహీ

ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి మున్సిపాలిటీ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష పదవి కోసం కుమ్ములాటలు బయటపడ్డాయి. కులాల వారీ వర్గాలుగా మారి తమకంటే తమకు అవకాశమివ్వాలంటూ కుస్తీ కి తమ్ముళ్ళు దిగారు. పార్టీ పెద్దలు నచ్చజెప్పేందుకు చూసినా బే ఖాతరు చేసారు. సమావేశం గందరగోళంగా మారింది. కొండపల్లి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మున్సిపాలిటీ అధ్యక్ష పదవి కోసం తెలుగుదేశం పార్టీ శ్రేణుల సమావేశం ఏర్పాటు చేసారు. అబ్జర్వర్ లగా కొండపల్లి మున్సిపాలిటీ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు జంపాల సీతారామయ్య హాజరయ్యారు. మరో సారి తనకే అవకాశం ఇవ్వాలంటూ ప్రస్తుత అధ్యక్షుడు చుట్టుకుదురు శ్రీనివాస్ పట్టుబట్టారు. ఎమ్మెల్యే కి మనసులో ఉన్నా తన పదవికి మనసులో ఏదో పెట్టుకుని అడ్డుపడుతున్నారంటూ అబ్జర్వర్ల పై అయన నర్మగర్భ వ్యాఖ్యలు చేసారు. తమ వర్గానికి కావాలంటూ ఎస్సీ,ఎస్టీ, కాపు కమ్యూనిటీ నాయకులు పట్టుబట్టారు. దాంతో సమావేశం రసాభాసగా మారింది. ఏమీ తేలకుండానే వాయిదా పడింది.

# సీబీసీ రాజ్యాంగ దినోత్సవ ఫోటో ఎగ్జిబిషన్‌ను సందర్శించిన పాట్నా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎల్. నరసింహా రెడ్డి విద్యార్థులతో మాటామంతీ



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** కేశవ్ మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ సహకారంతో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న రాజ్యాంగ దినోత్సవ ఫోటో ఎగ్జిబిషన్‌ను కేశవ్ మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ (కేఎంఈఎస్) అధ్యక్షులు, హైదరాబాద్ విశ్వవిద్యాలయం ఛాన్సలర్, పాట్నా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎల్. నరసింహా రెడ్డి ఈ రోజు సందర్శించారు. జస్టిస్ రెడ్డితో పాటు సీబీసీ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రీమతి శ్రుతి పాటిల్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాజ్యాంగ దినోత్సవం, వందేమాతరం ఏ150 సమాచార ప్యానెల్‌లను ఆయన ఆసక్తిగా పరిశీలించారు. విద్యార్థులకు రాజ్యాంగ ఇతివృత్తాలను ఆకర్షణీయంగా, సమాచారం అందించే విధంగా ప్రదర్శించడానికి చేసిన ప్రయత్నాలను ఆయన అభినందించారు.
కేశవ్ మెమోరియల్ కాలేజ్ ఆఫ్ లా (కేఎంసీఎల్) విద్యార్థులనుద్దేశించి ప్రసంగించిన జస్టిస్ నరసింహా రెడ్డి... భారత రాజ్యాంగ ప్రాముఖ్యతను ప్రధానంగా ప్రస్తావించారు. డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ నేతృత్వంలోని ముసాయిదా కమిటీ చేసిన అద్భుత కృషికి ఫలితంగా రాజ్యాంగాన్ని ఆయన అభివర్ణించారు. రాజ్యాంగం అనుకూలతే దాని గొప్ప బలం అన్న జస్టిస్ నరసింహా రెడ్డి... సాంకేతికత, న్యాయం అందించడం, పరిపాలన, సంక్షేమం సహా అభివృద్ధి చెందుతున్న సామాజిక అవసరాలకు అనుగుణంగా దానిని మార్చుకోవచ్చని పేర్కొన్నారు.
ప్రాథమిక హక్కులను భారత ప్రజాస్వామ్యానికి కేంద్ర బిందువుగా అభివర్ణించిన జస్టిస్ నరసింహా రెడ్డి... పౌరులు తమ ప్రాథమిక విధులను సక్రమంగా నిర్వర్తించినప్పుడే ఈ హక్కులు అర్థవంతంగా ఉంటాయని అన్నారు. భారత్ ఇప్పుడు దాని శాస్త్రీయ, ఆర్థిక విజయాల కోసం మాత్రమే కాకుండా సహనం, బలమైన కుటుంబ వ్యవస్థలు, యోగా వంటి సామాజిక విలువల కోసం కూడా ప్రపంచ గౌరవాన్ని పొందుతోందని ఆయన వ్యాఖ్యానించారు.
ప్రతి పౌరుడినీ సమానంగా చూడాలనీ, సోదర భావంతో పనిచేయాలని జస్టిస్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో మాటామంతీలో వారు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు.
ఈ కార్యక్రమంలో కేఎంఈఎస్ కార్యదర్శి శ్రీ ఎ.వి. సుబ్రహ్మణ్యం, సంయుక్త కార్యదర్శి శ్రీ బి. శ్రీధర్ రెడ్డి, కేఎంసీఎల్ ప్రిన్సిపాల్ డాక్టర్ వాణి అక్కపెద్ది, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## ఇన్స్పైర్ మానాక్ లో సత్తా చాటిన హనుమాజీపేట విద్యార్థి.






**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** ఇన్స్పైర్ మానాక్ లో సత్తా చాటిన పీఎం శ్రీ జడ్.పి.హెచ్.ఎస్ హనుమాజీపేట పాఠశాల విద్యార్థి సిమెంటు బస్తా ఎత్తి మోసుకు వెళ్లే యంత్రం .సాధారణంగా ఇంటి నిర్మాణ పనిచేసే కూలీలు సిమెంట్ బస్తా భుజాలపై మోసుకు వెళ్తారు. అప్పుడు సిమెంటు వారి యొక్క కళ్ళలో పడుతుంది. సిమెంటు కళ్ళలో పడటం వలన కార్నియా దెబ్బతిని కనులు కనిపించకుండా పోతాయి. అదేవిధంగా సిమెంట్ చర్మం పై పడటం వలన దద్దుర్లు వస్తాయి. ఈ బాధలనుండి తప్పించడానికి సిమెంటు బస్తా ఎత్తి మోసుకు వెళ్లే యంత్రమును పీఎం శ్రీ జడ్.పి.హెచ్.ఎస్ హనుమాజీపేట జీవశాస్త్ర ఉపాధ్యాయుడు గైడ్ టీచర్ ఎం. కిషన్ సహాయంతో మల్లె వెంకటేశ్వర్లు సిమెంటు బస్తా ఎత్తి మోసుకు వెళ్లే యంత్రము తయారు చేయడం జరిగింది. ఈ యంత్రం ఇన్స్పైర్ మానాక్ లో రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగింది. విద్యార్థిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిట్నేని శ్రీకాంత్ రావు మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందించడం జరిగింది.

# వేములవాడలో గుంతల రోడ్డుకు మోక్షం. హర్షం వ్యక్తం చేస్తున్న పట్టణ ప్రజలు.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి కొలువై ఉన్న పట్టణంలో గత కొద్ది కాలంగా వేములవాడ పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం నుండి కోరుట్ల బస్టాండ్ వరకు ప్రధాన రహదారి పూర్తిగా గుంతల మయంగా మారి వర్షాకాలంలో గుంతలలో వర్షపు నీరు నిలిచి వాహనదారులు, పాదాచారులు , తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఎట్టకేలకు ప్రభుత్వ అధికారులు స్పందించి అధ్వానంగా ఉన్న రోడ్ల సమస్యకు అధికారులు మోక్షం చూపుతున్నారు. ప్రస్తుతం ఈ రోడ్డు పూర్తయితే వాహనదారులకు, పాదాచారులకు ఉపశమనం కలగనున్నది. కోరుట్ల బస్టాండ్ నుండి చెక్కపల్లి తెలంగాణ తల్లి విగ్రహం వరకు సుమారు 600 మీటర్ల మేర బీటీ రోడ్డు మరమ్మత్తు మరియు నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో వేములవాడ పట్టణానికి మహర్దశ పట్టనుందని పట్టణ వాసులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. వర్షాలు వచ్చినప్పుడు బురద, గుంతలలో నీటి నిల్వ సమస్యలు ఉండవని పట్టణ ప్రజలు, వ్యాపారస్తులు, తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇది పట్టణ సుందరీకరణకు, సౌకర్యవంతమైన రవాణాకు దోహదపడుతుందని పట్టణ ప్రజల అభిప్రాయపడుతున్నారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే పట్టణంలోని ప్రధాన రవాణా మార్గాలలో ఒక రోడ్డు మెరుగుపడి వేములవాడ ఆలయానికి వచ్చే భక్తులకు మరియు నిత్యం ప్రయాణించే స్థానికులకు సురక్షితమైన, సులభతరమైన ప్రయాణం అందుబాటులోకి వస్తుందని, వేములవాడ పట్టణంలోని మిగిలిన రహదారులలో కూడా ఇదే తరహాలో అభివృద్ధి పనులు చేపట్టాలని వేములవాడ పట్టణ ప్రజలు, రాజన్న భక్తులు కోరుచున్నారు.

# రెండు కార్లు ఢీ ఐదుగురు మృతి

కర్నూలు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఎమ్మిగనూరు మండలం కోటేకల్ దగ్గర రెండు కార్లు ఢీ కొన్నాయి. ఘటనలో ఇద్దరు చిన్నారులు సహా ఐదుగురు మృతి చెందారు. పలువురికి తీవ్రగాయాలు కావడంతో వారిని ఎమ్మిగనూరు ఆస్పత్రికి తరలించారు.
ఎమ్మిగనూరు నుంచి బెంగళూరుకు వెళుతున్న కారు, ఆదోని నుంచి కర్నూల్ వైపు వస్తున్న మరో కారును కొటేకల్ కొండ మలుపు వద్ద ఢీ కొనడంతో ప్రమాదం చోటు చేసుకుంది.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com